


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




visit us @ https://www.suryaepaper.com

శనివారం | 7 మార్చి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 137

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం బహుళ పక్షం, చవితి సా.6.44, చిత్త ఉ.10.59, వర్జ్యం సా.5.04 నుంచి 6.48 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 19.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.18 నుంచి 7.52 వరకు

## బడుగులకే
# బీహార్ పీఠం

- బీహార్‌లో తొలి బీజేపీ సర్కార్
- సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చని ఊహాగానాలు ?
- బీహార్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నీతీశ్ రాజీనామా



బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సుదీర్ఘకాలం సీఎంగా కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లనుండటంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. అయితే బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరు చేపడ్తారనే విషయమై తీవ్రచర్చ మొదలైంది.

6 లో

## భారత వ్యవసాయ ఉత్పత్తులు
# ప్రపంచంతో పోటీ పడాలి

- మనఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలి
- భారత వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు రావాలి
- ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని బలోపేతం కావాలి
- వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలి
- వ్యవసాయ రంగ నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు

వ్యవసాయ రంగాన్ని ఎగుమతుల ఆధారితంగా, ప్రపంచదేశాలతో పోటీపడే విధంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యవసాయ రంగం నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన మూడో వెబినార్‌లో 'వ్యవహాయం, గ్రామీణ పరివర్తన' అనే అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.




6 లో

## దేశానికి నక్సలిజం నుంచి
# విముక్తి

- ఈ నెలాఖరుకు అనుకున్న లక్ష్యం చేరుతున్నాం
- నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర
- రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని తుదముట్టించాం
- సీఐఎస్ఎఫ్ 57వ వార్షికోత్సవంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోడీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.



6 లో

# చనిపోయిన ఓటర్లను తీసుకొస్తా

- ఈసీ ముందు నిలబెడతా
- ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ధర్నా


ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలో ధర్నా చేపట్టారు.



6 లో

# క్యూబా సంగతి తేలుస్తాం

- ఆదేశంతో జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్ర ముప్పు
- ముందు ఇరాన్ పని ముగించి ఆపై రంగంలోకి అమెరికా సేనలు
- ఇప్పటికే ఇరాన్ నౌకా సేనలు ఛిన్నాభిన్నం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన




6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాష్ట్ర పునర్నిర్మాణమే
# మా లక్ష్యం

- 15 రోజుల శాసనసభ సమావేశాల్లో ప్రజల భవిష్యత్తుపై కీలక చర్చలు
- ఎన్డీఏ కూటమి సమన్వయంతో ప్రజలకు అవసరమైన నిర్ణయాలు
- రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్‌తో అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యం
- పోలవరం పనులు వేగం, వచ్చే ఏడాది జూన్‌కు జాతికి అంకితమే లక్ష్యం
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ముఖ్యమంత్రి చంద్రబాబు



2 లో

## జగన్ హయాంలో రాష్ట్రం
# 30 ఏళ్లు వెనక్కి


- అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ
- బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం
- వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ.1.29 లక్షల కోట్ల నష్టాలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



2 లో


## నష్టాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

- అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధ ప్రభావంతో స్టాక్ మార్కెట్ల భారీ పతనం
- ఒక్కరోజే 1097 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- బహ్రెయిన్ ఆయిల్ రిఫైనరీపై ఇరాన్ దాడితో పెరిగిన చమురు ధరలు
- భారీగా పడిపోయిన బ్యాంకింగ్, రియల్టీ రంగ షేర్లు
- డాలర్‌తో పోలిస్తే 91.84 స్థాయికి పడిపోయిన రూపాయి విలువ

## అంతా ఇంతే!



హైటెక్ ప్రజంటేషన్ ఇస్తారేమోనని తెచ్చా సార్

# ఏపీలో ఎలక్ట్రానిక్ ఎకోసిస్టమ్

- భారీగా మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు
- రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల విస్తరణకు చర్యలు
- విశాఖలో ఏఎస్ ఐపి సంస్థకు భూముల కేటాయింపు
- చిన్న సమస్యలైనా యుద్ధప్రాతిపదికన పరిష్కారం
- 'తల్లికి వందనం' కింద 67 లక్షల మంది విద్యార్థులకు రూ.8,454 కోట్లు
- అర్హులైన విద్యార్థులలో 84.27 శాతానికి సాయం అందించిన ప్రభుత్వం
- పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు కూడా పథకం వర్తింపజేస్తాం
- విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్

రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్ద ఎత్తున ప్రోత్సహించి రాష్ట్రంలో బలమైన ఎలక్ట్రానిక్ ఎకోసిస్టమ్ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం మూడు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయని తెలిపారు.



3 లో

## థీమ్ పార్కుకు ప్రభుత్వం
# గ్రీన్ సిగ్నల్

- ప్రపంచ స్థాయి వినోద ప్రాజెక్టులకు పూర్తి సహకారం
- ప్రత్తిపాడు సమీపంలో 171 ఎకరాల్లో ప్రాజెక్ట్ ప్రతిపాదన
- రూ.35 వేల కోట్ల నుంచి రూ.60 వేల కోట్ల వరకు పెట్టుబడి అవసరం
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



2 లో

రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద సౌకర్యాలు,థీమ్ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శాసనసభలో స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం కర్నూతల గ్రామంలోని 171.14 ఎకరాల విస్తీర్ణంలో డిస్నీ వరల్డ్ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసే ప్రతిపాదనపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అడిగిన ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించారు.

## వంట గ్యాస్ సరఫరాపై
# ఆంక్షలు



- మిడిల్ ఈస్ట్‌లో యుద్ధం కారణంగా కేంద్రం కీలక నిర్ణయం
- గృహ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత
- వాణిజ్య రంగ సిలెండర్లపై తాత్కాలిక పరిమితులు

వివరాలు-6లో








### విధ్వంసం నుంచి వికాసం వైపు

# రాష్ట్ర పునర్నిర్మాణమే మా లక్ష్యం

● 15 రోజుల శాసనసభ సమావేశాల్లో ప్రజల భవిష్యత్తుపై కీలక చర్చలు ● ఎన్డీఏ కూటమి సమన్వయంతో ప్రజలకు అవసరమైన నిర్ణయాలు ● రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్‌తో అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యం ● పోలవరం పనులు వేగం, వచ్చే ఏడాది జూన్‌కు జాతికి అంకితం లక్ష్యం ● అమరావతి రాజధాని పనులు ట్రాక్‌లో.. మూడేళ్లలో స్పష్టమైన రూపు ● నీటి భద్రతకు ప్రాధాన్యం...రిజర్వాయర్లలో 628 టీఎంసీల నీటి నిల్వ ● 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం దిశగా నడిపిస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం,అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత 15 రోజులుగా జరిగిన శాసనసభ సమావేశాల్లో ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలకమైన చర్చలు, నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజనతో పాటు గత పాలకుల విధ్వంసక పాలన కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ను తిరిగి గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ప్రజలకు మేలు చేసే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఎన్నికల్లో నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మంది విజయం సాధించడం ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఎన్డీఏ కూటమి పక్షాలన్నీ సమన్వయంతో పనిచేస్తున్నందువల్లే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతున్నామని పేర్కొన్నారు.ప్రతిపక్ష పార్టీ శాసనసభకు రాకుండా ప్రజా సమస్యలను వదిలేసిందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. అధికారం, ప్రతిపక్ష హోదా ప్రజలు ఇచ్చే ఓట్లతోనే వస్తాయని రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ అవి తెలియకుండానే రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర బడ్జెట్ను ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 3.32 లక్షల కోట్లతో ప్రవేశపెట్టామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ "సూపర్ సిక్స్" పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. గత 20 నెలల్లో ఎదురైన సమస్యలను అధిగమించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని వెల్లడించారు.గత పాలనలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని విమర్శించారు. ఎమ్మార్వో కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సర్క్యూట్ హౌస్ లాంటి ఆస్తులు కూడా తాకట్టు పెట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రూ. 43,298 కోట్ల అప్పులను రీషెడ్యూల్ చేయడంతో రూ. 328 కోట్లు ఆదా అవుతాయని చెప్పారు. మరో రూ. 1 లక్ష కోట్ల అప్పులను కూడా రీషెడ్యూల్ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్రానికి జీవనాడిగా భావించే పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది జూన్ నాటికి జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఒక వ్యక్తి స్వార్థం వల్ల ప్రాజెక్టుకు నష్టం జరిగినప్పటికీ దానిని తిరిగి గాడిలో పెట్టామని పేర్కొన్నారు.కేంద్ర సహకారంతో అమరావతి రాజధాని అభివృద్ధి పనులు తిరిగి ట్రాక్లోకి వచ్చాయని తెలిపారు. మరో మూడు సంవత్సరాల్లో రాజధానికి స్పష్టమైన రూపం వస్తుందని చెప్పారు. వచ్చే శాసనసభ సమావేశాలకు ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలోని క్వార్టర్లలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.నీటి భద్రత రాష్ట్రానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్న సీఎం, హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ. 3850 కోట్లు మంజూరు చేసి కుప్పం వరకు నీళ్లు తీసుకువెళ్లామని తెలిపారు. అనంతపురం వంటి జిల్లాలకు 55 టీఎంసీల నీటిని అందించామని చెప్పారు. ప్రస్తుతం వేసవి కాలం వచ్చినప్పటికీ రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లలో 628 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. రాష్ట్రంలో భూగర్భజలాలు కూడా గణనీయంగా పెరిగాయని, సుమారు 2.96 మీటర్ల మేర పెరుగుదల నమోదైందన్నారు. దీని వల్ల వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గి వ్యయభారం తగ్గిందని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కరెంటు ఛార్జీలు పెంచమని చెప్పి ఆ మాట నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు.
వ్యవసాయ రంగ అభివృద్ధికి అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలను రూ. 1 లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్గా అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం 2047 స్వర్ణాంధ్ర విజన్ను రూపొందించామని చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ కార్డు జారీ చేసి కేంద్ర, రాష్ట్ర పథకాలన్నింటినీ ఒకే ప్లాట్ఫారమ్లో అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

### ఏపీలో డిస్నీ వరల్డ్ తరహాలో

# థీమ్ పార్కుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

● ప్రపంచ స్థాయి వినోద ప్రాజెక్టుల కు పూర్తి సహకారం ●ప్రత్తిపాడు సమీపంలో 171 ఎకరాల్లో ప్రాజెక్ట్ ప్రతిపాదన ● రూ.35 వేల కోట్ల నుంచి రూ.60 వేల కోట్ల వరకు పెట్టుబడి అవసరం ● పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ● పెట్టుబడిదారులకు భారీ రాయితీలు ● పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతిరాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద సౌకర్యాలు,థీమ్ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శాసనసభలో స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం కర్నూతల గ్రామంలోని 171.14 ఎకరాల విస్తీర్ణంలో డిస్నీ వరల్డ్ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసే ప్రతిపాదనపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అడిగిన ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించారు.
ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ డిస్నీ వరల్డ్ లేదా యూనివర్సల్ స్టూడియోస్ వంటి భారీ ప్రాజెక్టులకు రూ. 35,000 కోట్ల నుండి రూ. 60,000 కోట్ల వరకు పెట్టుబడి అవసరమవుతుందని పేర్కొన్నారు.ఇటువంటి ప్రాజెక్టులను ప్రపంచవ్యాప్తంగా ప్రైవేట్ సంస్థలే నిర్వహిస్తాయని, ప్రభుత్వం కేవలం భూమి కేటాయింపు, అనుమతులు, రాయితీలు మాత్రమే కల్పిస్తుందని వివరించారు. ప్రస్తుతం భారతదేశంలో పర్యాటకుల సగటు ఖర్చు చేసే సామర్థ్యం (రూ. 20,000–21,000) అంతర్జాతీయ ప్రమాణాల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో వీటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా డిస్నీ వరల్డ్ మరియు యూనివర్సల్ స్టూడియోస్ వంటివి యూఎస్ఏలోని ఓర్లాండో, లాస్ ఏంజిల్స్, జపాన్ లోని టోక్యో, ఫ్రాన్స్ లోని పారిస్,చైనాలోని షాంఘై వంటి మెట్రో పాలిటన్ నగరాల్లో ఉన్నాయని ఈ సందర్భంగా వివరించారు.వీటి ఏర్పాటు డిమాండ్, సప్లై మీద ఆధారపడి ఉంటుందన్నారు.ఆయా దేశాల్లో రిటర్న్ ఉన్నాయి కాబట్టి వాటి ఏర్పాటుకు ఆస్కారం ఉందన్నారు. మన దేశంలో ఏర్పాటు చేయాలంటే పర్యాటకుల రాక, వారి ఖర్చు చేసే సామర్థ్యం ఎక్కువగా ఉండాలని స్పష్టం చేశారు.
రాష్ట్రంలో పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించామని, భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం రూ. 40 కోట్ల వరకు, 5–10 శాతం స్థిర మూలధన పెట్టుబడి సబ్సిడీ అందిస్తుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. 100శాతం స్టాంపు డ్యూటీ రీయింబర్స్మెంట్, 100 శాతం భూ వినియోగ మార్పిడి రుసుము మినహాయింపు, పారిశ్రామిక టారిఫ్ ప్రకారం విద్యుత్ ఖర్చు రీయింబర్స్మెంట్ 7–15 ఏళ్ల పాటు 100 శాతం ఎస్జీఎస్టీ రీయింబర్స్మెంట్, 3 ఏళ్ల పాటు ఈపీఎఫ్, ఈఎస్ఐలలో 50–100 శాతం రీయింబర్స్మెంట్, మెగా,అల్ట్రా–మెగా ప్రాజెక్టుల కోసం కేసు ప్రాతిపదికన ప్రత్యేక రాయితీలు ఇస్తుందన్నారు.
భారత దేశంలో ముంబై, బెంగళూరు, హైదరాబాద్ లలో ఈ తరహా పార్కులు నిర్వహిస్తున్న ఇమాజికా, వండర్ లా వంటి సంస్థలతో పర్యాటక శాఖ చర్చలు జరుపుతోందని.. వారు తిరుపతి మరియు విశాఖపట్నంలో ప్రాజెక్టులపై ఆసక్తి చూపారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. డిస్నీ వరల్డ్ తరహా ఏర్పాటుకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి హిక్సా, అరేబియన్ ట్రావెల్ మార్కెట్, ఐటీబీ బెర్లిన్, వరల్డ్ ట్రావెల్ మార్ట్ వంటి అంతర్జాతీయ రోడ్షోలతో పాటు ఢిల్లీలో జరిగిన సాటే( సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ టూరిజం ఎగ్జిబిషన్), హైదరాబాద్ లో జరిగిన ట్రావెల్ టూరిజం ఫెయిర్ (టీటీఎఫ్) వంటి జాతీయ, ప్రాంతీయ సదస్సులలో పాల్గొన్నామన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన విశాఖ భాగస్వామ్య సదస్సులో పర్యాటక శాఖ రూ. 18,448 కోట్ల విలువైన 102 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసిందని అందులో మూడు థీమ్ పార్కులకు సంబంధించినవని వివరించారు.
ప్రత్తిపాడుఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించిన కర్నూతల గ్రామంలోని స్థలంలో వీటి ఏర్పాటుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపితే సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. పర్యాటక శాఖ పనితీరుపై, మంత్రి కందుల దుర్గేష్ సమర్థతపై ఎమ్మెల్యే రామాంజనేయులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## బొత్సను ఆత్మీయంగా పలకరించిన నారా లోకేశ్

● ఇటీవల అనారోగ్యం పాలైన బొత్స సత్యనారాయణ ● పూర్తి ఆరోగ్యంతో బొత్స సభకు రావడం సంతోషంగా ఉందన్న లోకేశ్ ● లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపిన బొత్స



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఈరోజు ఒక ఆసక్తికరమైన, ఆరోగ్యకరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఇటీవల వైసీపీ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ స్వల్ప అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. అనారోగ్యం నుంచి కోలుకున్న ఆయన ఈరోజు సభకు హాజరయ్యారు. బొత్స సభలోకి రాగానే మంత్రి నారా లోకేశ్ ఎంతో ఆత్మీయంగా స్పందిస్తూ, 'బొత్స సత్యనారాయణ గారు నమస్కారం' అంటూ పలకరించారు. తొలుత బొత్స గమనించకపోవడంతో, మండలి చైర్మన్ మోషేను రాజు జోక్యం చేసుకుని మంత్రి మిమ్మల్ని పలకరిస్తున్నారని తెలియజేశారు. "గురువుగారు (బొత్స) చిన్న అనారోగ్య సమస్యతో బాధపడ్డారు. ఆయన మళ్ళీ పూర్తి ఆరోగ్యంతో సభకు రావడం చాలా సంతోషంగా ఉంది" అని లోకేశ్ అన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ కి బొత్స ధన్యవాదాలు తెలిపారు. రాజకీయంగా వైరిపక్షాలైనప్పటికీ, వ్యక్తిగత ఆరోగ్యం విషయంలో లోకేశ్ చూపిన ఈ గౌరవం సభలో అందరినీ ఆకట్టుకుంది.



## శాసనమండలిలో గందరగోళం

● గీతం యూనివర్సిటీ భూ వ్యవహారంపై చర్చ కోరిన వైసీపీ ● వాయిదా తీర్మానం తిరస్కరించిన చైర్మన్ మోషేన్ రాజు ● ప్ల కార్డులతో పోడియం వద్దకు చేరి నినాదాలు చేసిన సభ్యులు ● నినాదాలతో సభను హోరెత్తించిన వైసీపీ సభ్యులు ● సభా కార్యకలాపాలు అంతరాయం,సమావేశం వాయిదా



ఏపీ స్టేట్ బ్యూరో , అమరావతి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఈ ఉదయం ప్రారంభం కాగానే గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గీతం యూనివర్సిటీకి సంబంధించి సుమారు రూ. 5 వేల కోట్ల భూ దోపిడీ జరిగిందని, దీనిపై తక్షణమే చర్చించాలని కోరుతూ వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి చైర్మన్ మోషేన్ రాజు తిరస్కరించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ సభ్యులు ప్లకార్డులతో పోడియం వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభను అడ్డుకున్నారు. వైసీపీ ఎమ్మెల్సీల తీరుపై చైర్మన్ మోషేన్ రాజు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "ప్రతిరోజూ సభను అడ్డుకోవడం మీకు అలవాటుగా మారింది" అని ఆయన ఫైర్ అయ్యారు. వాయిదా తీర్మానం ఆమోదం పొందదని ముందే తెలిసినప్పటికీ, కావాలనే నిరసనలు చేస్తూ సభా సమయాన్ని వృథా చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అయినా సభ్యులు శాంతించకపోవడంతో, ఆ గందరగోళం మధ్యే చైర్మన్ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే, ప్రతిపక్ష సభ్యుల నినాదాలు హోరెత్తడంతో సభను నిర్వహించడం సాధ్యం కాక, చైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## బొత్సకు మళ్లీ అస్వస్థత !

● శాసనమండలిలో ప్రసంగిస్తుండగా బొత్సకు అస్వస్థత ● గమనించి విశ్రాంతి తీసుకోవాలన్న మంత్రి పయ్యావుల ● వెంటనే మండలికి చేరుకుని పరీక్షలు చేసిన వైద్యులు ● బీపీలో హెచ్చుతగ్గుల వల్లే ఇబ్బంది పడ్డారని వెల్లడి ● ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉందన్న డాక్టర్లు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శాసనమండలిలో జరుగుతున్న చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతుండగా అస్వస్థతకు లోనయ్యారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో బొత్స తీవ్రంగా ఇబ్బంది పడటాన్ని గమనించిన మంత్రి పయ్యావుల కేశవ్ వెంటనే స్పందించారు.బొత్స ఇబ్బందిని గుర్తించిన మంత్రి పయ్యావుల.. ప్రసంగాన్ని కాసేపు నిలిపివేసి, కూర్చుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ అధికారులు వెంటనే వైద్యులను మండలికి పిలిపించారు. అక్కడికి చేరుకున్న వైద్య బృందం అసెంబ్లీ ఆవరణలోని డిస్పెన్సరీలో బొత్సకు పలు రకాల పరీక్షలు నిర్వహించింది. రక్తపోటు (బీపీ)లో హెచ్చుతగ్గుల కారణంగానే బొత్స అస్వస్థతకు గురయ్యారని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు విశ్రాంతి చాలా అవసరమని వైద్యులు స్పష్టం చేశారు.అస్వస్థత నేపథ్యంలో అసెంబ్లీ వైద్యులు.. బొత్సకు రెగ్యులర్ గా చికిత్స అందించే స్పెషలిస్ట్ డాక్టర్లతోనూ మాట్లాడారు. ప్రస్తుతం బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే ముందస్తు జాగ్రత్తగా, మెరుగైన వైద్య చికిత్స కోసం బొత్సను హైదరాబాద్ కు తరలించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇటీవలే బొత్స అనారోగ్య సమస్యలతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

● అసెంబ్లీలో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన ● 90 రోజుల్లో అమలు చర్యలకు శ్రీకారం ● పిల్లలు మొబైల్ వ్యసనానికి గురికాకుండా ముందుజాగ్రత్త ● 13-16 ఏళ్ల పిల్లలపై నిర్ణయం తర్వాత ● సోషల్ మీడియా దుర్వినియోగంపై ప్రత్యేక చట్టం సిద్ధం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా నిషేధం విధించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో స్పష్టం చేశారు. ద్రవ్య వినిమయ బిల్లు పై చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన, 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేయడానికి 90 రోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనానికి గురికాకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సీఎం చెప్పారు. టెక్నాలజీని సద్వినియోగం చేస్తే అది శక్తివంతమైన ఆయుధంగా మారుతుందని, కానీ దానికి బానిసైతే జీవితాలు నాశనమయ్యే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా వల్ల మన పిల్లలు నష్టపోకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. 13 నుంచి 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగంపై కూడా ప్రభుత్వం చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటుందని సీఎం వెల్లడించారు. నిపుణులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలతో సంప్రదింపులు జరిపి తదుపరి చర్యలు నిర్ణయిస్తామని తెలిపారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో కూడా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. చిన్న వయస్సులోనే సోషల్ మీడియా ప్రభావం పెరగడం వల్ల పిల్లల మానసిక ఆరోగ్యం, చదువుపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా తమ రాష్ట్రంలో 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధించనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కూడా కఠిన చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతోంది.

### జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసంతో

# రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి


● అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ ● బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం ● వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ.1.29 లక్షల కోట్ల నష్టం ● ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ. 3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు.గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్ల రూ. 8,700 కోట్ల కేంద్ర నిధులు నిరుపయోగమయ్యాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని వివరించారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు.. భావితరాల కోసం" అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, బడ్జెట్లో భావితరాల బాగు కోసం సీఎం చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

## ఎన్డీయే కూటమి ఐక్యతతోనే రాష్ట్ర అభివృద్ధి

● యుద్ధాల ప్రభావంతో మార్కెట్లపై ప్రతికూల ప్రభావం ● ఎగుమతులు తగ్గడంతో అరటి ధరలు పడిపోయిన పరిస్థితి ● ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలి ● 2029లో కూడా కూటమి విజయమే లక్ష్యం ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి యుద్ధ పరిస్థితులు ఇతర దేశాల్లో జరుగుతున్నప్పటికీ వాటి ప్రభావం మన మార్కెట్ల పై పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎగుమతులు తగ్గిపోవడంతో అరటి ధరలు తగ్గాయని, అంతేకాక చమురు ధరల పెరుగుదల వల్ల కూడా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు పని చేయాలని సీఎం సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.కూటమిగా పోటీ చేసి ప్రజల మద్దతుతోనే విజయం సాధించామని, ఆ విషయాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దని అన్నారు. వ్యక్తిగత ప్రవర్తన వల్ల ప్రభుత్వం లేదా పార్టీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఎన్డీయే కూటమి కనీసం 15 సంవత్సరాలు కొనసాగితేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని పలుమార్లు చెప్పారని గుర్తుచేశారు. కూటమిగా మనకు స్పష్టమైన అజెండా ఉందని, 2029 ఎన్నికల్లో కూడా విజయాన్ని సాధించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.అదే విధంగా దేశం నిర్దేశించుకున్న 2047 లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం

● మండపేట నియోజకవర్గ రహదారుల మరమ్మతులకు రూ.20.50 కోట్లు మంజూరు ● గత ప్రభుత్వంలో రోడ్లకు సరైన మరమ్మతులు జరగలేదని విమర్శ ● ద్వారపూడి-యానం రోడ్డుపై బైపాస్ నిర్మాణానికి భూసేకరణ పూర్తి ● నిధుల లభ్యతను బట్టి మిగిలిన రోడ్ల అభివృద్ధి త్వరలోనే ● రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శాసనసభలో తెలిపారు. మండపేట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే వేగుల్ల జోగేశ్వరరావు, రెడ్డి మాధవి రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.
మండపేట నియోజకవర్గంలోని కొన్ని ప్రధాన రహదారులు భాగంగా దెబ్బతిన్న విషయం నిజమేనని మంత్రి అంగీకరించారు. గత ప్రభుత్వ హయాంలో రహదారుల మరమ్మతులకు సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండపేట నియోజకవర్గంలో రహదారుల మరమ్మతులకు రూ. 20.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.మండపేట బైపాస్ రోడ్డుకు భూసేకరణ కోసం 2017లో ప్రభుత్వం రూ. 1.85 కోట్లు మంజూరు చేసినప్పటికీ భూసేకరణ పూర్తికాలేదని తెలిపారు. దీంతో ఆ పనులను గతంలో ప్రభుత్వం రద్దు చేసినట్లు వివరించారు.టాపేశ్వరం సమీపంలోని ద్వారపూడి–యానం రోడ్డుపై బైపాస్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తయిందని, బడ్జెట్ లభ్యతను బట్టి త్వరలోనే పనులు చేపడతామని చెప్పారు.
గత వైసీపీ ప్రభుత్వం రహదారులు వేయకుండా ఆర్అండ్ బీ శాఖను ఖాళీ చేసిందని మంత్రి ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతిన్న రహదారులను మొదటి ప్రాధాన్యంగా తీసుకుని అభివృద్ధి చేస్తోందన్నారు.నిధుల లభ్యతను బట్టి మిగిలిన రహదారులను కూడా త్వరలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా మండపేట నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయిస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారని, పుష్కరాల నిధులతో స్థానిక రహదారులను కూడా అభివృద్ధి చేస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.అలాగే కడప నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి ఇప్పటికే రూ. 16.79 కోట్లు కేటాయించామని, త్వరలో ఆ పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.








ఆత్మనిర్భర్ వికసిత భారత్

# తీర్మానం సభలో ఆమోదం

● రాష్ట్ర అభివృద్ధే దేశ అభివృద్ధికి బాట
●ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి శాసనసభలో 'ఆత్మనిర్భర్ వికసిత భారత్'కు సంబంధించిన కీలక తీర్మానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రధానమంత్రినరేంద్ర మోడీ ప్రతిపాదించిన "ఆత్మనిర్భర్ వికసిత భారత్" సంకల్పానికి అనుగుణంగా రాష్ట్రాన్ని ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో మరింత బలోపేతం చేయాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకుందని సీఎం తెలిపారు. 2047 నాటికి దేశాన్ని ప్రపంచంలో అగ్ర ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే కాకుండా రాష్ట్రాన్ని రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

స్థానిక పరిశ్రమల అభివృద్ధి, తలసరి ఆదాయం పెంపు, సంవత్సరానికి 15 శాతం స్థిరమైన ఆర్థిక వృద్ధి సాధన వంటి లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు "వికసిత భారత్ – స్వర్ణాంధ్ర 2047" సంకల్పానికి శాసనసభ మద్దతు కోరుతూ ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రెండు దశల్లో కార్యాచరణ చేపడుతున్నామని సీఎం వివరించారు. మొదటి దశలో "వోకల్ ఫర్ లోకల్" కార్యక్రమం ద్వారా స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించి వాటికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండో దశలో "లోకల్ టు గ్లోబల్" ద్వారా ప్రపంచ స్థాయి నాణ్యతతో స్థానిక ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ పడేలా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ప్రతి ఇంటిలో దేశీయ ఉత్పత్తుల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం పిలుపునిచ్చారు. స్థానిక సంఘాలు, సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈఎస్), కళాకారులు, రైతులు, చేనేత కార్మికులు, యువ పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే రాష్ట్రంలోని చారిత్రక ప్రదేశాలు, పర్యాటక కేంద్రాలు, పుణ్యక్షేత్రాలను ప్రజలు సందర్శించేలా ప్రోత్సహించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక స్వావలంబనతో పాటు సాంస్కృతిక గౌరవాన్ని కూడా కాపాడాలని తీర్మానంలో పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమనే సంకల్పంతో అన్ని పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం చారిత్రక అడుగుగా సీఎం అభివర్ణించారు.

## జనసేనలో చేరండి జన సేవకులుగా మారండి


● ఉద్యమంలా ఉద్యమ సభ్యత్వం
● శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు, జనసేన రాష్ట్ర నేత దేవకి వెంకటేశ్వర్లు




రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జన సేనాని పవన్ కల్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక ఉద్యమంలా కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎక్కడ చూసినా అనూహ్య స్పందన లభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీన్ని దృష్టిలో ప్రతి ఒక్కరూ ఉద్యమి సభ్యులుగా నమోదు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం దేవకి వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతోనే పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రతి జన సైనికుడి వెన్నంటి నిలబడాలన్న ఆశయంతో తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సభ్యత్వం రూపంలో ఈ భద్రతా కవచానికి రూపకల్పన చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా దాన్ని తాము అంతే శ్రద్ధతో ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ పేర్కొన్న "ప్రజల భద్రత – మా బాధ్యత" అనే మాటలనే నినాదంగా మలచుకుని విస్తృత జనామోదాన్ని పొందుతున్నట్లు ఆయన వివరించారు. గడచిన రెండు సంవత్సరాల కాలంలో ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పనితీరు పట్ల యావత్ రాష్ట్ర ప్రజానీకం పూర్తి సంతృప్తిగా ఉన్నట్లు దేవకి అభిప్రాయపడ్డారు. పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్న తీరే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలోని కనిగిరి నియోజకవర్గంలో తాను స్వయంగా ప్రజా స్పందనను గమనించినట్లు చెప్పారు. జనసేన పార్టీ నాయకుడిగానే కాక అఖిల భారత ఆర్యవైశ్య అన్నదాన సత్ర సముదాయాల కమిటీ ఛైర్మన్ హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తన పలుకుబడిని ఉపయోగించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు జనసేన ఉద్యమి సభ్యత్వంతో పాటు ప్రజలకు చేకూరే ప్రయోజనాలను వివరించారు. ప్రమాదవశాత్తు మరణం సంభవించినా.. రెండు కాళ్లు, రెండు చేతులు కోల్పోయినా.. 5 లక్షల భీమా వర్తిస్తుందని తెలిపారు. ఒక కాలు లేదా ఒక చెయ్యి కోల్పోతే రెండున్నర లక్షల రూపాయల వరకు భీమా సౌకర్యం వర్తిస్తుందని చెప్పారు. ప్రమాదవశాత్తు పూర్ణ వైకల్యం కలిగితే 5 లక్షల భీమా అందించబడుతుందని.. వార్షిక సభ్యత్వ రుసుము 400 రూపాయలతోనే ఇవన్నీ వర్తిస్తాయని పేర్కొన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని జనసేన సభ్యులుగా చేరి జన సేవకులుగా పేరు తెచ్చుకోవాలని దేవకి వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు.

## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

● రైసినా డైలాగ్‌కు సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన
●అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర అభివృద్ధి దిశగా చర్చలు
● ప్రపంచ నాయకులు, నిపుణులతో సమావేశాలు
● పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేక దృష్టి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం న్యూఢిల్లీకి పర్యటించనున్నారు. దేశ రాజధానిలో జరిగే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సు "రైసినా డైలాగ్ – 2026 కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ సదస్సులో ప్రపంచ దేశాల నాయకులు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, పరిశోధకులు పాల్గొని అంతర్జాతీయ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, భద్రత, అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు పలు ప్రముఖులతో సమావేశమై రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, సాంకేతిక రంగంలో సహకారం వంటి అంశాలపై చర్చించే అవకాశముంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, పారిశ్రామిక రంగం అభివృద్ధి, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ పర్యటన ఉండనుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. కాగా ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ నాయకులు పాల్గొనే ఈ సదస్సు భారత్ నిర్వహించే అత్యంత వేదికగా గుర్తింపు పొందింది.


# రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు

## 23 లక్షల ఉద్యోగాలు


● 25 కొత్త విధానాలతో రాష్ట్రానికి భారీ పెట్టుబడుల ఆకర్షణ ● గ్రామాభివృద్ధి, రోడ్ల నిర్మాణానికి వేగం...
● డిప్యూటీ సీఎం చర్యలకు ప్రశంస ● సోషల్ మీడియా నియంత్రణపై చర్చ
● మహిళల భద్రతపై కఠిన హెచ్చరిక ● 'స్వర్ణాంధ్ర విజన్'తో ఆరోగ్యకరమైన, సంతోషకరమైన సమాజం లక్ష్యం
● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్రంలో 25 కొత్త విధానాలను తీసుకువచ్చి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 23 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించి పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వ్యర్థాలను సంపదగా మార్చే సర్క్యులర్ ఎకానమీ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ప్రోత్సహిస్తూ సమస్యలను పరిష్కరించిన వారికి రూ.10 వేల ప్రోత్సాహకం ఇవ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుగా నిలిచిన నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి, జన విశ్వాస్ ద్వారా పాత చట్టాల్లో మార్పులు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 884 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు మాత్రమే వేసిందని, అయితే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కేవలం 20 నెలల్లోనే 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామోత్సవం, వనమాత మార్గం వంటి పథకాలతో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. గోశాలల నిర్మాణంతో పాటు గ్రామాల్లో మ్యాజిక్ డ్రైన్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో 9 కోట్ల పనిదినాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. నరేగా పథకాన్ని వీబీజీ రామ్జీ పథకంగా మారుస్తూ సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించామని అన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి యువతకు నైపుణ్యాలు పెంపొందించే చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. సోషల్ మీడియా వినియోగంపై కూడా చర్చ జరుగుతోందని, ముఖ్యంగా 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా నిషేధంపై పరిశీలిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోకూడదని స్పష్టం చేశారు. 'స్వర్ణాంధ్ర విజన్'తో స్వల్ప, మధ్య, దీర్ఘకాల లక్ష్యాలను రూపొందించామని సీఎం తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని వికేంద్రీకరించేలా మూడు ప్రాంతాల్లో ఆర్థిక మండలాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు అనుమతితో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 5 లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉగాది నాటికి 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని ఆరోగ్యకరమైన, సంపన్నమైన,



సంతోషకరమైన సమాజంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సంజీవని ప్రాజెక్ట్ ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో నిర్వహించి గిన్నిస్ రికార్డు సాధించేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. యోగా, నేచురోపతి వంటి విధానాల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ నేరాలు, సైకో నేరస్తులను కఠినంగా ఎదుర్కొంటామని, మహిళలపై నేరం చేస్తే అది వారి జీవితంలో చివరి రోజు అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.



# ప్రజల ఆకాంక్షలే మా అజెండా

● ప్రతిపక్షం గైర్హాజరు అయినా ప్రజా సమస్యలపై చర్చలు కొనసాగించాం ●విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం
● రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్‌తో అభివృద్ధి,సంక్షేమ సమన్వయం ● కేంద్ర పథకాల నిర్వీర్యంపై గత ప్రభుత్వం పై విమర్శలు
● సూపర్ సిక్స్ అమలు చేసి సూపర్ హిట్ చేశాం ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర విభజన కష్టాలకు తోడు, గత పాలకుల విధ్వంస పాలన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ను ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి పునర్నిర్మాణం చేసుకోవాల్సి వస్తోందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ఉన్నాయని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు. గత ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మందిని ప్రజలు గెలిపించారని, ఇది తమపై జనం పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్ను ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేస్తున్నామన్నారు. ప్రతిపక్షం తీరుపై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం లేదా ప్రతిపక్ష హోదా వస్తాయని హితవు పలికారు. బాధ్యత గల పార్టీగా సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు. గడచిన 20 నెలల పాలనలో ఎన్నో కష్టాలను అధిగమించామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని సగర్వంగా ప్రకటించారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామన్నారు.


గత ప్రభుత్వం కేంద్ర నిధులను, పథకాలను నిర్వీర్యం చేసిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. 92 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 పథకాలు నిధుల మళ్లింపు వల్ల నిర్వీర్యం అయిపోయాయని గణాంకాలతో సహా వివరించారు. ముఖ్యంగా 'జల్ జీవన్ మిషన్' కింద రాష్ట్రానికి రూ.85 వేల కోట్లు రావాల్సి ఉండగా, గత పాలకులు కేవలం రూ.25 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపి, చివరకు రూ.2500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకానికి జీవం పోశామని, ఇంటింటికీ కుళాయి ద్వారా నీరందించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

# ఏపీలో ఎలక్ట్రానిక్ ఎకోసిస్టమ్

● భారీగా మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ●రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల విస్తరణకు చర్యలు ●విశాఖలో ఏఎస్ ఐపి సంస్థకు భూముల కేటాయింపు ● చిన్న సమస్యలైనా యుద్ధప్రాతిపదికన పరిష్కారం ● 'తల్లికి వందనం' కింద 67 లక్షల విద్యార్థులకు రూ.8,454 కోట్లు ● అర్హులైన విద్యార్థులలో 84.27 శాతానికి సాయం అందించిన ప్రభుత్వం
●పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు కూడా పథకం వర్తింపజేస్తాం ● విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్

ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్ద ఎత్తున ప్రోత్సహించి రాష్ట్రంలో బలమైన ఎలక్ట్రానిక్ ఎకోసిస్టమ్ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం మూడు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలకు ఇప్పటికే కేటాయించిన భూములు, ఖాళీగా ఉన్న భూ విస్తీర్ణంపై వివరాలు కూడా సభకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ ఎకోసిస్టమ్ ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నదని చెప్పారు. ఇందులో భాగంగా విశాఖలో సంస్థకు భూములు కేటాయించినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలైనా వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు.

ఇక విద్యా రంగానికి సంబంధించి 'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు భారీ సాయం అందించినట్లు మంత్రి తెలిపారు. యూడైస్ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు 79,51,903 మంది విద్యార్థులు నమోదై ఉన్నారని చెప్పారు. వీరిలో 67,01,653 మంది విద్యార్థులకు రూ.8,454 కోట్ల మేర ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో సుమారు 52 శాతం మందికి మాత్రమే సాయం అందించగా, ప్రస్తుత ప్రభుత్వం 84.27 శాతం అర్హులైన విద్యార్థులకు సాయం అందించిందని మంత్రి పేర్కొన్నారు. ఇంకా ఎవరికైనా సాయం అందకపోతే వివరాలు ఇవ్వాలని, పరిశీలించి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికులందరికీ తల్లికి వందనం వర్తించేలా చర్యలు వైసీపీ హయాంలో యూడైస్ కింద 81,72,224 మంది విద్యార్థులు నమోదై ఉంటే కేవలం 42,33,098 మందికి మాత్రమే అంటే 52శాతం మందికి మాత్రమే ఇచ్చారు



అని మంత్రి నారా లోకేశ్ సభలో వెల్లడించారు. 'మేం 85శాతం మందికి సాయం అందించాం. 2020-21 చూస్తే సుమారుగా 83 లక్షల మంది ఉంటే.. కేవలం 44 లక్షల మందికే ఇచ్చారు. 2021-22లో 82 లక్షల మంది ఉంటే.. కేవలం 43 లక్షల మందికే ఇచ్చారు. 2022-23లో 80 లక్షల మంది ఉంటే.. కేవలం 42 లక్షల మందికే ఇచ్చారు. వైసీపీ హయాంలో 52శాతం మంది విద్యార్థులకు ఇస్తే.. ప్రజా ప్రభుత్వంలో 84.27 శాతం మందికి అందజేశాం. తల్లికి వందనం పథకం కింద సాయం అందని వారి వివరాలు పంపిస్తే.. సరిచేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. అర్హులందరికీ సాయం అందించాలనేది ప్రజా ప్రభుత్వ నిర్ణయం'అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కొంతమందికి పాక్షిక సాయం అందించారనే విషయంలో.. సోషల్ వెల్ఫేర్ విభాగంలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది. మేం ముందు చెల్లించిన తర్వాత కేంద్రం నిధులు అందజేస్తోంది. రెండూ కలిసికట్టుగా మేం అందిస్తున్నాం. గ్యాప్ ఏమైనా ఉంటే వివరాలు ఇవ్వాలి. పారిశుద్ధ్య కార్మికులందరికీ తల్లికి వందనం వర్తించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

# హింసాత్మక రాజకీయాలు రాష్ట్రంలో తావు లేదు

●'రప్పా రప్పా' రాజకీయాలపై సీఎం తీవ్ర విమర్శలు ● ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే పర్యటనలు ఎందుకు?
● తిరుమల లడ్డూ వ్యవహారంపై కుట్ర జరిగిందని ఆరోపణ ● మత సామరస్యాన్ని కాపాడాలని సీఎం చంద్రబాబు పిలుపు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతిరాష్ట్రంలో హింసాత్మక రాజకీయాలు సమాజానికి మేలు చేయవని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో మావోయిస్టులను అణిచివేసి, ఫ్యాక్షనిజాన్ని తగ్గించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువచ్చామని, అయితే ఇప్పుడు కొత్తగా "రప్పా రప్పా" రాజకీయాలు మొదలయ్యాయని విమర్శించారు. ఏ నాయకుడు పర్యటనకు వెళ్లినా రప్పా రప్పా అంటూ దాడులకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. వివాహాలకు వెళ్లినా దాడులు చేయాలా? భద్రత కోసం వెళ్లిన ఎస్ఐ గాయపడే పరిస్థితులు రావాలా? అని నిలదీశారు. గంజాయి, డ్రగ్స్, బ్లేడ్లు తీసుకుని తిరిగే గుంపులను ఎవరు ప్రోత్సహిస్తున్నారని ప్రశ్నించారు. కటౌట్లకు రక్తాభిషేకాలు చేయడం వంటి చర్యలు హింసను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇలాంటి విధ్వంసకర పర్యటనల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీఎం అన్నారు. కొందరి పర్యటనల వల్ల ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లేందుకు ఆరు నుంచి ఏడు గంటలు పట్టే పరిస్థితులు వస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాలు పెట్టుబడులను అడ్డుకునేలా మాట్లాడటం సరికాదని, తాము అధికారంలోకి వస్తే పెట్టుబడులను రద్దు చేస్తామని హెచ్చరించడం దేశంలో ఎక్కడా కనిపించని విధానమని అన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై కూడా సీఎం స్పందించారు. ఇది అనుకోకుండా జరిగిన తప్పు కాదని, కుట్రపూరితంగా జరిగిందని ఆరోపించారు. ఎన్డీడీబీ నివేదికలో కూడా కల్తీ నెయ్యి ఉపయోగించినట్లు స్పష్టమైందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ సంబంధిత పార్టీ క్షమాపణ చెప్పలేదని విమర్శించారు. మత సామరస్యాన్ని గౌరవించాలని, అదే సమయంలో హిందువుల భావోద్వేగాలను దెబ్బతీసే దెబ్బతీయకూడదని ఆయన సూచించారు.

## మామిడి రైతులకు అండగా ప్రభుత్వం

● విస్సన్నపేటలో మామిడి ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ ●రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు
● ఫ్రూట్ కవర్లపై 50 శాతం సబ్సిడీకి కేంద్రం నిర్ణయం



విస్సన్నపేట, మేజర్ న్యూస్ మామిడి రైతులకు ప్రభుత్వం అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తుందని కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. విస్సన్నపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన మామిడి ఎక్స్పోర్ట్ దుకాణాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులు, వ్యాపారులతో మాట్లాడిన ఎంపీ మామిడి సాగు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు తాళ్లూరి రామారావు, టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు నెక్కలపు శ్రీను (డాబా శ్రీను), విస్సన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, ఎన్ఆర్ఐ నాయకుడు వల్లభనేని గిరి, మారెమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ తేర్ల శ్రీనివాసరావు, జిల్లా టిడిపి కోశాధికారి నాదెళ్ల నాగమణి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కొత్తపల్లి ఆనంద్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పార్టీ అధ్యక్షుడు అరిగె శ్రీనివాసరావు, గంపలగూడెం మండల అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ (ఎంఆర్కె), విస్సన్నపేట పట్టణ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు, తిరువూరు ఈ ఏడాది మామిడి ధరలు ఎలా ఉన్నాయో వ్యాపారులను విచారించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. మామిడి సాగులో ఉద్యానవనశాఖ సూచనలు పాటిస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయని పేర్కొన్నారు. కాయలకు ఫ్రూట్ కవర్లు వేయడం వల్ల చీడపీడల నుంచి రక్షణ లభించి కాయ నాణ్యత పెరుగుతుందని, దీంతో రైతులకు మంచి ధర లభిస్తుందని వివరించారు. పార్లమెంట్లో ఫ్రూట్ కవర్లపై జీఎస్టీ, సబ్సిడీ అంశాన్ని తాను ప్రస్తావించడంతో కేంద్ర ప్రభుత్వం వాటిపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ ఏడాది మామిడి రైతులు, వ్యాపారులకు మంచి జరగాలని ఆకాంక్షించారు. అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు, తిరువూరు పట్టణ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు కవులూరి రాజా, జిల్లా నాయకుడు ఆకుల రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కుక్కడపు నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు తాళ్లూరి రామారావు, టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు నెక్కలపు శ్రీను (డాబా శ్రీను), విస్సన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, ఎన్ఆర్ఐ నాయకుడు వల్లభనేని గిరి, మారెమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ తేర్ల శ్రీనివాసరావు, జిల్లా టిడిపి కోశాధికారి నాదెళ్ల నాగమణి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కొత్తపల్లి ఆనంద్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పార్టీ అధ్యక్షుడు అరిగె శ్రీనివాసరావు, గంపలగూడెం మండల అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ (ఎంఆర్కె), విస్సన్నపేట పట్టణ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు, తిరువూరు పట్టణ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు కవులూరి రాజా, జిల్లా నాయకుడు ఆకుల రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కుక్కడపు నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కంభంపాటి బద్రినాథ్, ఇతర ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## భారత్-కెనడా: సరికొత్త దౌత్య శకం

భారత్ – కెనడాల మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో సరికొత్త మలుపు తిరిగాయి. ముఖ్యంగా కెనడా ప్రత్యేక ప్రతినిధి మార్క్ కార్నీ పర్యటనతో ఇరు దేశాల మధ్య దౌత్య , ఆర్థిక బంధం మరింత పటిష్టమైంది. మార్క్ కార్నీ తన పర్యటనలో భారత్‌ను ప్రపంచ దేశాలకు ఒక బలమైన మూడవ ప్రత్యామ్నాయం గా అభివర్ణించడం చర్చనీయాంశమైంది. ప్రపంచం ప్రస్తుతం చైనా , అమెరికా వైపు చూస్తుంటే, స్థిరమైన ఆర్థిక వృద్ధి , ప్రజాస్వామ్య విలువలు కలిగిన భారత్ ఒక గొప్ప శక్తిగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఖలిస్థాన్ అంశంపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేస్తూ, కెనడా ఎల్లప్పుడూ భారత్ ప్రాదేశిక సమగ్రతను గౌరవిస్తుందని , ఉగ్రవాదానికి లేదా వేర్పాటువాదానికి తమ దేశం వేదిక కాకూడదన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ ప్రకటన ఇరు దేశాల మధ్య ఉన్న భద్రతా పరమైన ఉద్రిక్తతలను తగ్గించడానికి ఎంతో తోడ్పడింది. భారతదేశ అణుశక్తి అవసరాల కోసం కెనడా నుండి యురేనియం దిగుమతి చేసుకునే విషయంలో ఒక దీర్ఘకాలిక ఒప్పందం కుదిరింది. భారత్ తన స్వచ్ఛ ఇంధన లక్ష్యాలను చేరుకోవడానికి అణు విద్యుత్ అత్యంత కీలకం, దీనికి అవసరమైన ముడి పదార్థాన్ని సరఫరా చేసేందుకు కెనడా అంగీకరించింది. ఈ ఒప్పందం ద్వారా భారత దేశంలోని అణు రియాక్టర్లకు నిరంతరాయంగా ఇంధనం అందుతుంది , ఇది విద్యుత్ కొరతను తీర్చడమే కాకుండా బొగ్గుపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఇంధన రంగంలో కేవలం యురేనియం మాత్రమే కాకుండా, ద్రవీకృత ప్రకృతి వాయువు సరఫరాపై కూడా ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కెనడాలో ఉన్న భారీ వాయు నిల్వలను భారత్‌కు తరలించడం ద్వారా మన దేశ ఇంధన భద్రత పెరుగుతుంది. పర్యావరణ హితమైన ఇంధన వనరుల కోసం భారత్ పడుతున్న తపనను కెనడా అభినందిస్తూ, ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చింది.సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం దిశగా ఇరు దేశాలు వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారత్ నుండి కెనడాకు వెళ్లే వస్త్రాలు, గృహోపకరణాలు , వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గుతాయి. అదేవిధంగా కెనడా నుండి భారత్‌కు వచ్చే పప్పు ధాన్యాలు , ఇతర యంత్రాలపై రాయితీలు లభిస్తాయి. ఇది రెండు దేశాల మధ్య వర్తక వాణిజ్యాలను వందల బిలియన్ డాలర్లకు చేర్చే అవకాశం ఉంది. సెమీకండక్టర్ల తయారీ మరియు విద్యుత్ వాహన బ్యాటరీల తయారీకి అవసరమైన కీలక ఖనిజాల విషయంలో కెనడా భారత్‌కు అండగా నిలిచింది. కెనడాలో పుష్కలంగా ఉన్న లిథియం, కోబాల్ట్ , నికెల్ వంటి ఖనిజాలను వెలికితీయడంలో భారతీయ కంపెనీలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఇది చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి, భారత్‌ను హై–టెక్ తయారీ కేంద్రంగా మార్చడానికి దోహదపడుతుంది.కృత్రిమ మేధ రంగంలో పరిశోధనలు చేయడానికి ఇరు దేశాల మధ్య ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేశారు. కెనడాలోని ఆధునిక సాంకేతిక నైపుణ్యం , భారత్‌లోని ప్రతిభావంతులైన యువత కలిసి కొత్త ఆవిష్కరణలు చేసేలా ఈ ఒప్పందం రూపొందించబడింది. సైబర్ భద్రత మరియు డాటా ప్రైవసీ వంటి అంశాలలో పరస్పరం సహకరించుకోవాలని ఇరు దేశాల ప్రతినిధులు నిర్ణయించారు. క్వాంటం కంప్యూటింగ్ మరియు క్లౌడ్ టెక్నాలజీ రంగాలలో స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి ప్రత్యేక మార్గదర్శకాలు విడుదల చేశారు. భారతీయ ఇంజనీర్లు కెనడాలోని సాంకేతిక సంస్థలతో కలిసి పనిచేయడానికి అవసరమైన వీసా ప్రక్రియను సులభతరం చేసేలా చర్చలు జరిగాయి. దీనివల్ల భారతీయ ఐటి రంగం మరింత బలోపేతం అవుతుంది.కెనడాలో చదువుకుంటున్న లక్షలాది మంది భారతీయ విద్యార్థుల భద్రత , వారి విద్యావకాశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. భారతీయ విద్యా సంస్థలు , కెనడా విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్య ఒప్పందాలు కుదిరాయి. దీనివల్ల ఇరు దేశాల విద్యార్థులు పరస్పరం మార్పిడి పద్ధతిలో విద్యను అభ్యసించవచ్చు. నైపుణ్యం కలిగిన కార్మికులకు కెనడాలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలుగా వలస నిబంధనలను సరళీకరించాలని భారత్ కోరింది. సాంస్కృతిక సంబంధాలను మెరుగుపరచడంలో భాగంగా ఇరు దేశాల మధ్య పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. వీసా జారీ ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని తగ్గించి, వ్యాపారవేత్తలు , పర్యాటకులు సులభంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నారు. కెనడాలోని భారతీయ సంతతి ప్రజలు ఇరు దేశాల మధ్య వారధిగా ఉంటూ ఆర్థిక పురోభివృద్ధికి సహకరించాలని కార్నీ తన ప్రసంగంలో ఆకాంక్షించారు. భారత్ మరియు కెనడాల మధ్య సంబంధాల్లో భవిష్యత్తు కార్యాచరణ మరింత వ్యూహాత్మకంగా ఉండబోతోంది. మార్క్ కార్నీ తన చర్చల్లో భాగంగా ఇరు దేశాల మధ్య ఉన్న సరుకు రవాణా మరియు లాజిస్టిక్స్ రంగాలను ఆధునీకరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. హిందూ మహాసముద్రం నుండి ఆర్కిటిక్ ప్రాంతం వరకు విస్తరించి ఉన్న వాణిజ్య మార్గాల్లో భద్రత , సహకారంపై ఇరు దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఇది కేవలం ద్వైపాక్షిక సంబంధాలకే పరిమితం కాకుండా, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వాన్ని పెంపొందించడానికి కూడా కీలకం అవుతుంది. ముఖ్యంగా రవాణా ఖర్చులను తగ్గించడానికి మరియు ఎగుమతి వేగాన్ని పెంచడానికి ఆధునిక ఓడరేవుల అనుసంధానంపై భారత్ కెనడా నుండి సాంకేతిక సహాయాన్ని ఆశిస్తోంది.పర్యావరణ పరిరక్షణ మరియు గ్రీన్ హైడ్రోజన్ తయారీలో భాగస్వామ్యంపై మరో కీలక చర్చ జరిగింది. కెనడాలోని గ్రీన్ టెక్నాలజీ నైపుణ్యాన్ని భారత్ లోని తయారీ సామర్థ్యంతో జోడించడం ద్వారా ప్రపంచ మార్కెట్లకు చౌకైన , స్వచ్ఛమైన ఇంధన పరికరాలను సరఫరా చేయవచ్చని కార్నీ ఆశాభావం వ్యక్తం చేశారు. వాతావరణ మార్పులను అరికట్టడానికి అంతర్జాతీయ వేదికలపై రెండు దేశాలు ఏకతాటిపై నిలవాలని నిర్ణయించుకున్నాయి.ఇది పారిశ్రామిక వృద్ధిని దెబ్బతీయకుండా పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడానికి ఒక సమతుల్య మార్గాన్ని ఏర్పరుస్తుంది. గ్రీన్ బాండ్ల ద్వారా భారత్ లోని పర్యావరణ హిత ప్రాజెక్టులకు కెనడా నుండి పెట్టుబడులు వచ్చేలా ఆర్థిక నిబంధనలను రూపొందించనున్నారు. రక్షణ రంగంలో సహకారం కేవలం ఆయుధాల కొనుగోలుకే పరిమితం కాకుండా, ఉమ్మడి పరిశోధన మరియు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. సముద్ర గర్భ నిఘా వ్యవస్థలు , డ్రోన్ సాంకేతికతలో కెనడా కంపెనీలు భారతీయ రక్షణ సంస్థలతో కలిసి పనిచేయడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇది రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధించాలనే భారత్ లక్ష్యానికి ఊతం ఇస్తుంది. క్లిష్టమైన సమయాల్లో ఒకరికొకరు వ్యూహాత్మక సమాచారాన్ని పంచుకోవడం ద్వారా సరిహద్దు భద్రతను మరియు అంతర్జాతీయ ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని బలోపేతం చేయాలని ఇరు దేశాలు నిశ్చయించుకున్నాయి. ఈ రక్షణ భాగస్వామ్యం భారత్‌ను ఆసియా ఖండంలో ఒక తిరుగులేని శక్తిగా నిలబెట్టడానికి సహాయపడుతుంది. మౌలిక సదుపాయాల కల్పనలో కెనడాలోని పెన్షన్ ఫండ్‌ల నుండి భారత్‌కు భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది. భారత దేశంలోని రహదారులు, వంతెనలు , పట్టణాభివృద్ధి ప్రాజెక్టులలో సురక్షితమైన పెట్టుబడులకు కెనడా ప్రాధాన్యత ఇస్తోంది. దీనివల్ల భారత్‌లో ఆధునిక నగరాల నిర్మాణం వేగవంతం అవుతుంది. అదే సమయంలో కెనడాలో ఉన్న భారతీయ నిపుణులు ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారని, వారి హక్కులను , భద్రతను కాపాడటంలో కెనడా ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తుందని కార్నీ భరోసా ఇచ్చారు. ఈ విధంగా ఆర్థిక, సామాజిక , భద్రతా పరమైన అన్ని కోణాల్లో భారత్ – కెనడా బంధం ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



## ఇంధనం.. ధనం .సంపద !

- మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న యుద్ధ మేఘాలు
- యుద్ధంతో కుదేలవుతున్న అంతర్జాతీయ ఇంధన సరఫరా వ్యవస్థ
- ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న చమురు ధరల పెరుగుదల
- ఆర్థిక స్థిరత్వం కోసం ఇతరులపై ఆధారపడటం తగ్గించుకోవాల్సిన స్థితి
- చమురు నిల్వలలో పెరుగుతున్న ప్రైవేట్ భాగస్వామ్యం ఫలించేదెంత వరకు?

తేజస్విని
హైదరాబాద్

ప్రస్తుతం ప్రపంచం ఒక అగ్నిపర్వతం మీద ఉన్నట్లుగా ఉంది. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో ఇరాన్ ,ఇజ్రాయిల్ మధ్య పెరుగుతున్న యుద్ధ మేఘాలు అంతర్జాతీయ ఇంధన సరఫరా వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఇటువంటి ఉద్రిక్తతలు కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల పెరుగుదలకు , సరఫరా గొలుసు విచ్ఛిన్నానికి దారితీస్తున్నాయి. భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు ఇది ఒక గంభీరమైన హెచ్చరిక. అంతర్జాతీయ వేదికపై ఎప్పుడు ఏ దేశం ఏ నిర్ణయం తీసుకుంటుందో తెలియని ఈ తరుణంలో, మన దేశం తన శక్తి వనరుల కోసం , ఆర్థిక స్థిరత్వం కోసం ఇతరులపై ఆధారపడటం తగ్గించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అనిశ్చితిని ఎదుర్కోవాలంటే మన అంతర్గత సంపదను , వనరులను వెలికితీయడంలో విప్లవాత్మక మార్పులు రావలసి ఉంది.

1991లో పి.వి. నరసింహారావు , మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత్ ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశాన్ని దివాలా తీయకుండా కాపాడారు. అయితే, అంతకు ముందే 1971లో చైనాలో డెంగ్ జియావోపింగ్ పిల్లి నలుపా తెలుపా అన్నది ముఖ్యం కాదు, అది ఎలుకను పడుతుందా లేదా అన్నదే ముఖ్యం అనే వినూత్న సూత్రంతో ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి ఆ దేశ గమనాన్ని మార్చారు. పెట్టుబడి ఎక్కడి నుండి వస్తోంది అన్నదాని కంటే, అది దేశాభివృద్ధికి , ఉద్యోగ కల్పనకు ఎంతవరకు తోడ్పడుతోంది అన్నదే ముఖ్యమని ఆయన భావించారు. ప్రస్తుతం భారత్ కూడా అదే తెగువతో , వాస్తవిక దృక్పథంతో చైనా , అమెరికా వంటి అగ్రరాజ్యాలతో పోటీ పడాలి. హెన్రీ కిసింజర్ వంటి దౌత్యవేత్తలు సూచించిన విధంగా దేశ ప్రయోజనాలే పరమావధిగా పెట్టుకుని, ప్రభుత్వ , ప్రైవేట్ భాగస్వామ్యంతో సరికొత్త ఆర్థిక సంస్కరణలకు నాంది పలకాలి.

**చమురు నిల్వలు – ప్రైవేట్ భాగస్వామ్యం:**

భారతదేశం తన చమురు అవసరాల కోసం విదేశాలపై ఆధారపడటం తగ్గించాలంటే అండమాన్ నికోబార్ దీవులు మరియు ఇతర తీర ప్రాంతాల్లో ఉన్న చమురు నిల్వలను వెలికితీయడం అత్యవసరం. ఇందుకు కేవలం ప్రభుత్వ రంగ సంస్థలనే కాకుండా, అంతర్జాతీయ నైపుణ్యం కలిగిన ప్రైవేట్ సంస్థలను భాగస్వాములను చేయాలి. చమురు తవ్వకం మరియు శుద్ధి ప్రక్రియలో ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తుంది.వ్యాపార నిర్వహణలో సరళత మరియు విధానపరమైన వశ్యత కల్పించడం ద్వారా పెట్టుబడిదారులను ఆకర్షించవచ్చు. చైనా అనుసరించిన పారిశ్రామిక నమూనాను ఇక్కడ అమలు చేస్తూ, భూమి కేటాయింపులు మరియు పర్యావరణ అనుమతుల్లో జాప్యం లేకుండా చూడాలి. ఇంధన రంగంలో స్వయంసమృద్ధి సాధిస్తేనే రూపాయి విలువ స్థిరంగా ఉంటుంది మరియు దేశ సంపద విదేశీ మార్కెట్లకు తరలిపోకుండా ఉంటుంది.ప్రభుత్వ నియంత్రణలను తగ్గించి, గ్లోబల్ టెండర్ల ద్వారా పారదర్శకమైన వేలం నిర్వహించాలి. లోతైన సముద్ర గర్భంలో డ్రిల్లింగ్ చేసే సామర్థ్యం ఉన్న కంపెనీలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలి.దీనివల్ల దేశీయంగా చమురు ఉత్పత్తి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు గణనీయంగా తగ్గుతుంది, ఇది దేశ ఆర్థిక భద్రతకు పునాది వేస్తుంది.

**టైటానియం నిల్వలు –పారిశ్రామిక వినియోగం**

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక టైటానియం ఖనిజ నిల్వలు కలిగిన దేశాలలో ఒకటి, ముఖ్యంగా మన తీర ప్రాంతాల్లోని ఇసుకలో ఇల్మేనైట్ రూపంలో ఇవి పుష్కలంగా ఉన్నాయి. టైటానియం అనేది ఉక్కు కంటే బలంగా ఉండి, బరువులో చాలా తేలికగా ఉండే లోహం, దీనికి తుప్పు పట్టే గుణం ఉండదు. రక్షణ రంగంలో క్షిపణుల తయారీకి, యుద్ధ విమానాల ఇంజిన్లకు మరియు అంతరిక్ష పరిశోధనల్లో రాకెట్ల నిర్మాణానికి ఇది అత్యంత కీలకమైన వనరు. ప్రస్తుతం మనం ఈ ఖనిజాన్ని కేవలం ముడి పదార్థంగా తక్కువ ధరకు ఎగుమతి చేస్తున్నాము, ఇది దేశానికి పెద్ద నష్టం. మనం దేశీయంగానే టైటానియం స్పాంజ్ తయారీ ప్లాంట్లను భారీ ఎత్తున స్థాపించి, ముడి ఖనిజాన్ని విలువైన లోహంగా మార్చాలి. దీనివల్ల విమానయాన రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడమే కాకుండా, అంతర్జాతీయ విమాన విడిభాగాల తయారీ మార్కెట్లో మనం అగ్రగామిగా ఎదగవచ్చు. టైటానియం వెలికితీత మరియు శుద్ధి ప్రక్రియలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి పర్యావరణానికి హాని కలగకుండా తీర ప్రాంత ఖనిజాలను వినియోగించుకోవాలి. మెడికల్ ఇంప్లాంట్లు మరియు కృత్రిమ అవయవాల తయారీలో కూడా టైటానియం వాడకం ఎక్కువగా ఉన్నందున, ఈ రంగంపై దృష్టి పెడితే లక్షలాది మందికి ఉపాధి లభించడమే కాకుండా దేశ సంపద అసాధారణంగా పెరుగుతుంది.

**విద్యుత్ వాహనాలు –సౌర శక్తి:**

శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడానికి విద్యుత్ వాహనాల వైపు మొగ్గు చూపడం అనివార్యం. కేవలం వాహనాల తయారీ మాత్రమే కాకుండా, వాటికి అవసరమైన విద్యుత్తును సౌర శక్తి ద్వారా ఉత్పత్తి చేసేలా మౌలిక సదు–పాయాలు కల్పించాలి. ఇంటి పైకప్పులపై సౌర ఫలకాలు మరియు భారీ సౌర పార్కుల ఏర్పాటు ద్వారా చౌకైన ఇంధనాన్ని వాహనదారులకు అందించవచ్చు. ప్రభుత్వం ఛార్జింగ్ కేంద్రాల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా విస్తరించాలి. ప్రతి పెట్రోల్ బంకులో తప్పనిసరిగా విద్యుత్ ఛార్జింగ్ సదుపాయం ఉండేలా చట్టాలు చేయాలి. సౌర శక్తి వినియోగం పెరగడం వల్ల కాలుష్యం తగ్గడమే కాకుండా, సామాన్యుడిపై ఇంధన భారం గణనీయంగా తగ్గుతుంది. బ్యాటరీ తయారీలో స్వయంసమృద్ధి సాధించడానికి ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయాలి. లిథియం వంటి ఖనిజాల కోసం ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకోవాలి. విద్యుత్ వాహనాల కొనుగోలుపై ఇచ్చే రాయితీలను పెంచడం ద్వారా సామాన్య ప్రజలను ఈ విప్లవంలో భాగస్వాములను చేయవచ్చు.

**ఇథనాల్ ఇంధనంపై పరిశోధనలు:**

చెరకు పిప్పి మరియు ఇతర వ్యవసాయ వ్యర్థాల నుండి ఇథనాల్ ఉత్పత్తిని పెంచడం ద్వారా పెట్రోల్‌పై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా దేశీయంగా ఇంధన లభ్యతను పెంచుతుంది. ఇథనాల్ మిశ్రమ ఇంధనాన్ని వాడేలా ఇంజిన్ల రూపకల్పనలో మరిన్ని పరిశోధనలు జరగాలి. పరిశోధన సంస్థలకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఇథనాల్ ఉత్పత్తి చేసే పద్ధతులను కనిపెట్టాలి. బ్రెజిల్ వంటి దేశాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే కీలక అడుగు అవుతుంది.ఇథనాల్ ఉత్పత్తి చేసే కర్మాగారాలకు తక్కువ వడ్డీకే రుణాలు అందించాలి. ధాన్యాల నుండి కూడా ఇథనాల్ తీయగలిగే సాంకేతికతను అభివృద్ధి చేయాలి. దీనివల్ల ఆహార వృధా తగ్గుతుంది మరియు దేశానికి అవసరమైన ఇంధనం దేశీయంగానే తయారవుతుంది.

**అరుదైన ఖనిజాల అన్వేషణ:**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి వెన్నెముక వంటి అరుదైన ఖనిజాల విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించాలి. ప్రస్తుతం వీటి సరఫరాలో చైనా గుత్తాధిపత్యం కొనసాగుతోంది, దీన్ని తిప్పికొట్టడానికి భారత్ తన సొంత గనులను వెలికితీయాలి. రక్షణ రంగం మరియు ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ ఖనిజాల అవశ్యకత ఎంతో ఉంది.సముద్ర గర్భంలో ఉన్న ఖనిజాలను వెలికితీయడానికి డీప్ సీ మైనింగ్ వంటి పద్ధతులను అవలంబించాలి. గనుల తవ్వకంలో ప్రైవేట్ పెట్టుబడులను అనుమతించి, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలి. ఈ ఖనిజాలు అందుబాటులో ఉంటేనే స్మార్ట్‌ఫోన్లు, క్షిపణులు మరియు వైద్య పరికరాల తయారీలో భారత్ ముందంజలో ఉంటుంది.ఈ ఖనిజాల వెలికితీత కోసం ప్రత్యేకమైన జాతీయ సంస్థను ఏర్పాటు చేయాలి. హిందూ మహాసముద్రంలో మనకు ఉన్న హక్కులను వినియోగించుకుని పరిశోధనలు ముమ్మరం చేయాలి. ఖనిజ నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన తవ్వకాలు ప్రారంభించడం దేశ భవిష్యత్తుకు ముఖ్యం.

**సెమీకండక్టర్ల తయారీ:**

ప్రపంచవ్యాప్తంగా చిప్ కొరత వేధిస్తున్న తరుణంలో, భారత్ సెమీకండక్టర్ తయారీకి కేంద్రంగా మారాలి. తైవాన్ మరియు దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీ పడేలా భారీ రాయితీలను మరియు మౌలిక సదుపాయాలను కల్పించాలి. దేశీయంగా చిప్‌ల తయారీ జరిగితే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గడమే కాకుండా రక్షణ రంగ భద్రత మెరుగుపడుతుంది.

సెమీకండక్టర్ల తయారీకి అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను విద్యాసంస్థల ద్వారా తయారు చేయాలి. భారీ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు పన్ను మినహాయింపులు ఇవ్వాలి. ఇది భారత్‌ను అంతర్జాతీయ సరఫరా గొలుసులో కీలక భాగస్వామిగా నిలబెడుతుంది.

నీటి వనరులు మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉన్న ప్రాంతాలను చిప్ తయారీ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో జాయింట్ వెంచర్లు ఏర్పాటు చేయాలి. ఒకసారి చిప్ తయారీలో పట్టు సాధిస్తే, ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుంది.

**కృత్రిమ మేధ –పరిశోధన నిధులు:**

కృత్రిమ మేధ భవిష్యత్తును శాసించబోతోంది, అందుకే ఈ రంగంలో మన పరిశోధన నిధులు అమెరికా మరియు చైనాతో సమానంగా ఉండాలి. కేవలం ఐటి సేవలకే పరిమితం కాకుండా, సొంతంగా కృత్రిమ మేధ నమూనాలను భారత్ అభివృద్ధి చేయాలి. వ్యవసాయం, వైద్యం మరియు రక్షణ రంగాల్లో దీని వినియోగాన్ని పెంచాలి.పరిశోధన మరియు అభివృద్ధి కోసం జీడీపీలో కేటాయింపులను భారీగా పెంచాలి. ఐఐటిలు మరియు ఇతర పరిశోధనా సంస్థలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించి మేధో వలసలను అరికట్టాలి. మనం సొంతంగాసాంకేతికతను సృష్టించినప్పుడే ప్రపంచ అగ్రరాజ్యాల సరసన నిలబడగలం.డాటా సెంటర్ల ఏర్పాటుకు మరియు సూపర్ కంప్యూటర్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి పరిశోధన స్కాలర్‌షిప్‌లను పెంచాలి. సాంకేతిక రంగంలో మనం ఇచ్చే ప్రతి రూపాయి పెట్టుబడి, భవిష్యత్తులో వేల కోట్ల లాభాలను తెచ్చిపెడుతుంది.

**మౌలిక సదుపాయాలు:**

షాంఘై తరహాలో భారత్‌లో కనీసం 100 అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు మరియు భారీ ఓడరేవులు నిర్మించాలి. లోతైన ఓడరేవుల నిర్మాణం ద్వారా అతిపెద్ద సరుకు రవాణా నౌకలు మన తీరాలకు వచ్చేలా చూడాలి. ఇది అంతర్జాతీయ వాణిజ్యాన్ని వేగవంతం చేస్తుంది.రైల్వే స్టేషన్లను కేవలం ప్రయాణ కేంద్రాలుగా కాకుండా ఆర్థిక కార్యకలాపాల కేంద్రాలుగా మార్చాలి. బుల్లెట్ రైళ్లు మరియు హై–స్పీడ్ కార్గో కారిడార్ల ద్వారా రవాణా ఖర్చులను తగ్గించాలి. మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచితేనే పారిశ్రామిక రంగం ఊపందుకుంటుంది.నౌకాశ్రయాల దగ్గర ప్రత్యేక పారిశ్రామిక జోన్లను ఏర్పాటు చేసి, వస్తువుల తయారీ మరియు ఎగుమతి ఒకే చోట జరిగేలా చూడాలి. విమానాశ్రయాలను అత్యాధునిక రవాణా హబ్‌లుగా మార్చాలి. దీని వల్ల విదేశీ కంపెనీలు భారత్‌లో కర్మాగారాలుపెట్టడానికి ఉత్సాహం చూపుతాయి.

**క్రిప్టో సంస్కరణలు:**

థాయిలాండ్ మరియు సింగపూర్ దేశాల మాదిరిగా క్రిప్టో కరెన్సీ రంగంలో స్పష్టమైన చట్టాలు తీసుకురావాలి. క్రిప్టోను కేవలం నిషేధించకుండా, నియంత్రణల ద్వారా దానిని ఆర్థిక వ్యవస్థలో భాగం చేయాలి. బ్లాక్ చైన్ సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత పెరుగుతుంది.డిజిటల్ ఆస్తులపై పన్ను విధానాన్ని సరళీకరించి, విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలి. యువత ఈ నూతన ఆర్థిక రంగంలో ఉపాధి పొందేలా ప్రోత్సహించాలి. సాంకేతిక మార్పులను అందిపుచ్చుకోవడంలో భారత్ వెనుకబడి ఉండకూడదు.రిజర్వ్ బ్యాంక్ ద్వారా సొంత డిజిటల్ కరెన్సీని బలోపేతం చేస్తూనే, ప్రైవేట్ క్రిప్టో ఆస్తులపై స్పష్టత ఇవ్వాలి. ఇది వినూత్న స్టార్టప్‌ల ఏర్పాటుకు మరియు విదేశీ పెట్టుబడుల ప్రవాహానికి దారితీస్తుంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భారత్ అగ్రగామిగా నిలవాలి.

**ఎగుమతుల పెంపు –ఎన్నారై నిబంధనల సరళీకరణ:**

భారతదేశం కేవలం దిగుమతిదారుగానే కాకుండా భారీ ఎగుమతిదారుగా ఎదగాలి. మేక్ ఇన్ ఇండియా పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసి, ప్రపంచ దేశాలకు భారత్ ఒక కర్మాగారంగా మారాలి. ఎగుమతి చేసే వస్తువులపై నాణ్యత పెంచి, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలి.ఎన్నారైల పెట్టుబడులను ఆకర్షించడానికి వారి నివాస నిబంధనలను సవరించాలి. వారి క్వోటా కాలపరిమితిని 180 రోజుల నుండి 90 రోజులకు తగ్గించడం ద్వారా వారు భారత్‌లో ఎక్కువ పెట్టుబడులు పెట్టేలా మరియు ఇక్కడ వ్యాపారాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలి. వారి సంపద మరియు నైపుణ్యం దేశాభివృద్ధికి ఇంధనంలా మారాలి. విదేశాల్లో ఉన్న భారతీయులకు దేశీయ స్టాక్ మార్కెట్లో మరియు స్థిరాస్తి రంగంలో పెట్టుబడులు పెట్టడం సులభతరం చేయాలి. ఎగుమతి చేసే చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలి. మన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లను శాసించే స్థాయికి చేరాలి. ప్రస్తుతం అమెరికా సుమారు 27 నుండి 28 ట్రిలియన్ డాలర్ల జిడిపితో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. చైనా దాదాపు 18 నుండి 19 ట్రిలియన్ డాలర్లతో రెండవ స్థానం లో ఉంది. భారత్ ప్రస్తుతం సుమారు 4 ట్రిలియన్ డాలర్ల వద్ద ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా బడ్జెట్ మరియు వారి ఖర్చు చేసే విధానాన్ని గమనిస్తే, వారు కేవలం వనరుల మీద మాత్రమే కాకుండా, మేధో సంపత్తి మరియు సరికొత్త ఆవిష్కరణలపై భారీగా పెట్టుబడి పెడతారు. మనం వారి స్థాయికి చేరాలంటే, మన ఆలోచనా ధోరణిలో మరియు విధానాల్లో విప్లవాత్మక మార్పులు రావాలి.

భారతదేశం 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే, మనం కేవలం సేవా రంగంపైనే కాకుండా పారిశ్రామిక మరియు ఇంధన ఉత్పత్తి రంగాలపై పట్టు సాధించాలి. పైన పేర్కొన్న 10 అంశాలు – అంటే చమురు వెలికితీత, సెమీకండక్టర్ల తయారీ, టైటానియం నిల్వల వినియోగం మరియు కృత్రిమ మేధలో పురోగతి – ఇవన్నీ కలిస్తేనే మన జిడిపి వేగంగా పెరుగుతుంది. ఇంధన దిగుమతుల కోసం మనం ఏటా ఖర్చు చేసే లక్షల కోట్ల రూపాయలను దేశీయంగానే ఆదా చేయగలిగితే, ఆ సంపద మౌలిక సదుపాయాల కల్పనకు ,పేదరిక నిర్మూలనకు ఉపయోగపడుతుంది.

## ఆర్థిక మాంద్యం భయం గుప్పిట ప్రపంచం

- అభివృద్ధి చెందుతున్న దేశాలకు పెరుగుతున్న సవాళ్లు
- విశ్వ వ్యాప్తంగాపలు దేశాల నడుమ చోటుచేసుకుంటున్న యుద్ధాలు
- ఇప్పటికే కోవిడ్ మహమ్మారి దెబ్బకు కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ లు
- దాని నుంచి పూర్తిగా కోలుకోకముందే యుద్ధాలతో సరి కొత్త ఆందోళనలు
- ప్రపంచ ఇంధన మార్కెట్లు, ఆహార సరఫరాపై పెను ప్రభావం



పులి అమృత్
9948967077

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనిశ్చితి పరిస్థితులను ఎదుర్కొంటోంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న యుద్ధాలు, ఇంధన ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల పెంపు వంటి పరిణామాలు ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని కుదిపేస్తున్నాయి. ఈ పరిణామాల కారణంగా ప్రపంచ ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఈ పరిస్థితుల ప్రభావం మరింత తీవ్రంగా పడే అవకాశముంది.

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అనిశ్చితి:** కోవిడ్ మహమ్మారి తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకోకముందే కొత్త సవాళ్లు ఎదురయ్యాయి. సరఫరా గొలుసుల్లో అంతరాయాలు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, ఇంధన ధరల పెరుగుదల వంటి అంశాలు ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేశాయి. ఈ పరిస్థితులకు తోడు అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు కూడా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ప్రపంచంలోని అనేక దేశాలు ప్రస్తుతం అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్నాయి. వస్తువుల ధరలు పెరగడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతోంది. ఇది వినియోగాన్ని తగ్గించి ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**ఇంధన ధరల పెరుగుదల ప్రభావం :** ఇంధన ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అత్యంత ప్రభావం చూపుతున్న అంశాలలో ఒకటి. ముఖ్యంగా చమురు, సహజ వాయువు ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయాలు పెరుగుతున్నాయి. దీని ప్రభావం రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం వంటి అనేక రంగాలపై పడుతోంది. ఇంధన దిగుమతులపై ఆధారపడే దేశాలు ఈ పరిస్థితిలో మరింత కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఇంధన ధరల పెరుగుదల వల్ల ప్రభుత్వాలపై ఆర్థిక భారం పెరుగుతోంది. ఇది బడ్జెట్ లోటును పెంచి ఆర్థిక అస్థిరతకు దారి తీసే ప్రమాదం ఉంది.

**యుద్ధాలు – భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు :** ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు కూడా ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా రష్యాఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ ఇంధన మార్కెట్లు, ఆహార సరఫరాపై పెద్ద ప్రభావం చూపింది. ఉక్రెయిన్, రష్యా ప్రపంచ గోధుమ సరఫరాలో కీలక పాత్ర పోషించే దేశాలు కావడంతో, ఈ యుద్ధం కారణంగా ఆహార ధరలు కూడా పెరిగాయి.మధ్యప్రాచ్యంలో జరుగుతున్న ఘర్షణలు కూడా ప్రపంచ చమురు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగినప్పుడల్లా చమురు ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. దీని ప్రభావం ప్రపంచంలోని అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలపై పడుతుంది.

**వడ్డీ రేట్ల పెంపు మరో సవాలు :** ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రపంచంలోని అనేక దేశాల కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచుతున్నాయి. వడ్డీ రేట్లు పెరగడం వల్ల రుణాలు తీసుకోవడం ఖరీదవుతుంది. దీని వల్ల పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టుబడులు తగ్గించే అవకాశం ఉంది.అమెరికా వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు వడ్డీ రేట్లు పెంచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుంది. పెట్టుబడులు అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్లే ప్రమాదం ఉంటుంది. దీనివల్ల అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలు బలహీనపడే అవకాశం ఉంది.

**అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రభావం :** ప్రపంచ ఆర్థిక మాంద్యం భయం అభివృద్ధి చెందుతున్న దేశాలపై మరింత తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. ఈ దేశాలు సాధారణంగా దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతుంటాయి. ఇంధన ధరలు, ఆహార ధరలు పెరగడం వల్ల ఈ దేశాల ఆర్థిక పరిస్థితి మరిం త క్లిష్టంగా మారుతోంది.అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రభుత్వాలు సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుంది. అయితే ఆదాయం తగ్గడం వల్ల ఆర్థిక లోటు పెరిగే ప్రమాదం ఉంది. దీంతో అప్పులు పెరగడం, ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి వస్తుంది. కొన్ని దేశాలు ఇప్పటికే తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయి. విదేశీ మారక నిల్వలు తగ్గిపోవడం, కరెన్సీ విలువ పడిపోవడం వంటి సమస్యలు ఈ దేశాలను మరింత కష్టాల్లోకి నెట్టాయి.

**సాధారణ ప్రజలపై ప్రభావం :** ఆర్థిక మాంద్యం ప్రభావం సాధారణ ప్రజలపై కూడా తీవ్రంగా పడుతుంది ధరలు పెరగడం వల్ల జీవన వ్యయం పెరుగుతుంది. ఉద్యోగ అవకాశాలు తగ్గే ప్రమాదం ఉంటుంది. చిన్న వ్యాపారాలు కూడా ఈ పరిస్థితిలో నిలదొక్కుకోవడం కష్టమవుతుంది. ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ పరిస్థితిలో ఎక్కువగా ఇబ్బందులు పడతాయి. విద్య, ఆరోగ్యం వంటి అవసరాలపై ఖర్చు చేయడం కూడా కష్టంగా మారుతుంది.

**ముందున్న మార్గం :** ఈ పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు పరస్పర సహకారంతో ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ సంస్థలు మరియు ఆర్థిక సంస్థలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు మద్దతు ఇవ్వాలి. దేశాలు తమ ఆర్థిక విధానాలను సమతుల్యంగా అమలు చేయాలి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడమే కాకుండా ఆర్థిక వృద్ధిని కూడా ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇంధన రంగంలో ప్రత్యామ్నాయ వనరులను అభివృద్ధి చేయడం కూడా ముఖ్యమైనది.

**ముగింపు :** ప్రపంచ ఆర్థిక మాంద్యం భయం ప్రస్తుతం ప్రపంచ దేశాల ముందు ఉన్న ఒక పెద్ద సవాలు. ఇంధన ధరల పెరుగుదల, యుద్ధాలు, వడ్డీ రేట్ల పెంపు వంటి అంశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరంగా మారు–స్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలు మరింత జాగ్రత్తగా ఆర్థిక విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉంది.సమయానికి సరైన నిర్ణయాలు తీసుకుంటేనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మాంద్యం నుంచి కాపాడుకోవచ్చు. అంతర్జాతీయ సహకారం, సమర్థవంతమైన ఆర్థిక విధానాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు కలిసి పనిచేస్తేనే ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని సాధించవచ్చు.

## సూపర్ ఫుడ్’గా మారిన తృణధాన్యాల ఆహారం

ప్రపంచంలో అతి పెద్ద పంటలుగా, ప్రధాన ఆహార పదార్థాలుగా తృణ ధాన్యాలు గుర్తించబడ్డాయి. తృణధాన్యాల చరిత్ర, సంస్కృతి, పోషక విలువలను గౌరవిస్తూ, వాటి వినియోగాన్ని పెంచవలసిన అవసరాన్ని చర్చించడానికి ప్రతి ఏట 07 మార్చి రోజున “జాతీయ తణధాన్యాల దినోత్సవం (నేషనల్ సిరీల్స్ డే)” పాటించడం అనాదిగా కొనసాగుతూ వస్తున్నది. నిర్వహించడం జరుగుతుంది. అల్పాహారం, భోజనం, స్నాక్స్, కిచిడీ, సంగటీ, రొట్టెలు, ఊతప్పం, రూపంలో రుచికరమైన తృణధాన్య వంటకాలను 19వ శతాబ్దం నుంచి మానవాళి తమ ఆహారంగా తీసుకుంటున్నది. ఫైబర్, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్న గడ్డిజాతి చిన్న గింజల పంటను తృణధాన్యం అని పిలుస్తున్నాం. ఇవి శక్తిని ఇవ్వడంతో పాటు బరువును తగ్గించడం, మధుమేహాన్ని నియంత్రించడం లాంటి ప్రయోజనాలతో ఆరోగ్యకరమైన ‘సూపర్ ఫుడ్స్’గా గుర్తించబడింది.

**తృణధాన్యాల పోషక విలువలు:** రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రల, సానలు, ఓట్స్, మిల్లెట్స్, క్వినోవా, బుక్వీట్ లాంటి చిరుధాన్యాలతో పాటు సాధారణ ఆహార పదార్థాలైన బియ్యం, గోధుమలు, మొక్కజొన్నలు కూడా తృణధాన్యాల వర్గంలోకి వస్తాయి. పోషక విలువలు అధికంగా తృణధాన్యాల్లో పిండి పదార్థాలు, పీచు పదార్థాలు, ఐరన్/ఫోలిక్ ఆసిడ్/విటమిన్ బి/కాల్షియం/జింక్/మెగ్నీషియం/ఫాస్పరస్/మాంగనీస్/కాపర్ లాంటి అత్యవసర పోషకాలు ఉంటాయి. తృణధాన్యాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్స్ తగ్గడం, జీర్ణక్రియ మెరుగుపడడం, గుండె ఆరోగ్యం కలగడం, ఆరోగ్యకర కొవ్వులు పెరగడం కూడా అనుభవంలోకి వస్తుంది. చెడు కొవ్వులను కరిగించడం, రక్తహీనతను నియంత్రించడం, మలబద్ధకం తగ్గడం, ఎముకల దృఢత్వం, జీర్ణక్రియ మెరుగుపడడం, ఆకలి అదుపు కావ డం, . ప్రతి రోజు ఉదయం రుచికరమైన అల్పాహారంగా తృణధాన్య ఆహార పదార్థాలు ఉపయోగపడుతున్నాయి. తృణధాన్యాల ద్వారా పిండి ఆధారిత ఆహార పదార్థాలతో పాటు మద్యం తయారీలో, పశుగ్రాసం రూపంలో కూడా వాడుకోవడం కొనసాగుతున్నది.

తృణధాన్యాలతో నూతన వంటకాల పోటీలను నిర్వహించడం, వాటి పోషక విలువలను విద్యార్థులకు తెలియజేయడం, తృణధాన్యాలతో విందులు, వాటి చరిత్రను వివరించడం, మానవాళితో వాటి విడదీయరాని సంస్కృతులను చర్చించడం, సామాజిక మాధ్యమాల్లో వాటి ప్రాధాన్యతలను వివరించడం లాంటి కార్యక్రమాలకు జాతీయ తృణధాన్యాల దినోత్సవం వేదిక కావాలి. తృణధాన్యాలను రోజువారీగా అన్నం, రొట్టెలు, ఇడ్లీ, దోశ లాంటి ఆహార పదార్థాల రూపంలో తీసుకోవడం జరుగుతోంది. దాదాపు 8,000 ఏండ్ల నాటి నుంచి తృణధాన్యాల సాగు జరుగుతోంది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

# బిజినెస్

## దేశీయ మార్కెట్లు మళ్లీ నష్టాల్లో

### ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తత భయాల కారణం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి భారీ నష్టాలతో ముగిశాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో గణనీయ లాభాలు కనిపించినప్పటికీ, ఒక్కరోజు తర్వాత మళ్లీ సూచీలు బేర్ మార్కెట్ ఒత్తిడి కిందకి వెళ్ళాయి. సెన్సెక్స్ 30 సూచీ వెయ్యి పాయింట్ల వరకు పతనం చెందగా, నిఫ్టీ 24,500 మార్కు దిగువన ముగిసింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం మరింత తీవ్రత చెందవచ్చని భయాలు మదుపర్ల సెంటిమెంట్‌పై నెగటివ్ ప్రభావం చూపాయి. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ "అసలు కథ ఇప్పుడే మొదలైందని" చేసిన వ్యాఖ్యలు ఈ ద్రౌహిక పరిస్థితికి మరింత తేవడాన్ని సూచించాయి.

సెన్సెక్స్ ఉదయం 79,658.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,015.90) ప్రారంభమై, రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఆరంభంలో మోస్తరు నష్టాల్లో ఉన్న సూచీ, చివరికి 78,812.18 వద్ద కనిష్ఠం తాకింది. చివరగా 1097 పాయింట్ల నష్టంతో 78,918.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 24,450.45 వద్ద 315.45 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఈ రోజు డాలరుతో రూపాయి మారకం 91.74 వద్ద కొనసాగింది.

సెన్సెక్స్ సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రధానంగా నష్టపోయాయి. అయితే బీఎల్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టాక్‌లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితిలో బ్రెంట్ క్రూడ్ 86.98 డాలర్ల వద్ద, బంగారం 5082 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ఈ నష్టాల ప్రధాన కారణాలు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధ భయం, చమురు ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం మరియు వృద్ధిపై భయాలు, అలాగే దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు. నిన్నటి ట్రేడింగ్‌లో ఎఫ్ఐఐలు రూ.3762 కోట్ల షేర్లను విక్రయించగా, మార్చి నెలలో ఇప్పటివరకు మొత్తం రూ.21,436 కోట్ల విలువైన షేర్ల అమ్మకం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపింది.

## మారియట్ అంతర్జాతీయ మహిళల కళాకారిణి పురస్కారం ప్రారంభం



ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనాను మినహాయించి పనిచేస్తున్న మారియట్ అంతర్జాతీయ సంస్థ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆహార-పానీయాలు మరియు వంటక రంగాలలో ప్రతిభ చూపుతున్న మహిళలను గౌరవించడానికి "ఆర్టిసన్ అవార్డు" అనే కొత్త పురస్కారాన్ని ప్రారంభించింది. ఈ ప్రత్యేక సంచికలో సృజనాత్మకత, నాయకత్వం మరియు వ్యాపార ఫలితాలలో ప్రభావం చూపిన ఐదు మహిళలను బ్యాంకాక్‌లో జరిగిన మహిళా నాయకత్వ కార్యక్రమంలో సత్కరించారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని హోటళ్లలో పనిచేస్తున్న మహిళల ప్రతిభను గుర్తించి వారి కథలను విస్తృత స్థాయిలో ప్రోత్సహించడం ఈ పురస్కార లక్ష్యంగా సంస్థ తెలిపింది.

## టాటా ఏఐజీ నివేదిక: మహిళలకు తక్కువ బీమా రక్షణ

టాటా ఎఐజి జనరల్ ఇన్సూరెన్స్ నిర్వహించిన తాజా సర్వే ప్రకారం భారతదేశంలో కేవలం 20 శాతం మహిళలకే తగినంత ఆరోగ్య బీమా రక్షణ ఉంది. దేశంలో మొత్తం బీమా పొందినవారిలో మహిళలు సుమారు 47 శాతం ఉన్నప్పటికీ, వారిలో చాలా మందికి తీవ్ర వ్యాధుల చికిత్సకు అవసరమైన అధిక బీమా కవరేజ్ లేదు. దాదాపు 80 శాతం మహిళలకు 20 లక్షల రూపాయలకు పైగా ఆరోగ్య బీమా లేకపోవడం వల్ల క్యాన్సర్ లేదా గుండె సంబంధిత సమస్యల వంటి ఖరీదైన చికిత్సలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని నివేదిక తెలిపింది. మహిళలు ఆరోగ్య సేవలను ఎక్కువగా వినియోగిస్తున్నప్పటికీ, వైద్య ఖర్చులకు ముందస్తు ఆర్థిక సిద్ధత మాత్రం తక్కువగా ఉందని అధ్యయనం సూచిస్తోంది. అదనంగా, గుండె సంబంధిత సమస్యల విషయంలో మహిళల లక్షణాలు చాలాసార్లు గుర్తించబడకపోవడం లేదా ఆలస్యంగా గుర్తించడం కూడా చికిత్సలో ఆలస్యానికి కారణమవుతోందని నిపుణులు చెబుతున్నారు.

## రియల్‌మీ సంస్థ సి83 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదల




రియల్‌మీ భారత మార్కెట్లో కొత్తగా రియల్‌మీ సి83 5జీ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. ఈ ఫోన్‌లో విభాగంలోనే పెద్దదైన 7000 ఎంఏహెచ్ టిటాన్ బ్యాటరీ, 6.7 అంగుళాల 144 హెర్ట్జ్ అల్ట్రా బ్రైట్ తెర, అలాగే మీడియాటెక్ తయారు చేసిన డైమెన్సిటీ 6300 చిప్‌సెట్‌తో శక్తివంతమైన పనితీరు అందిస్తుందని సంస్థ తెలిపింది. 4 జీబీ, 6 జీబీ జ్ఞాపక సామర్థ్యాలు మరియు 64 జీబీ, 128 జీబీ నిల్వ ఎంపికలతో ఈ ఫోన్ అందుబాటులో ఉంటుంది. 13 మెగాపిక్సెల్ వెనుక కెమెరా, 5 మెగాపిక్సెల్ ముందు కెమెరా, నీరు-దుమ్ము నిరోధకత వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి. ఈ ఫోన్ ధర ₹13,499 నుంచి ప్రారంభమవుతుంది. మార్చి 7 మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్, అధికారిక వెబ్‌సైట్ మరియు ఇతర దుకాణాల్లో విక్రయాలు ప్రారంభమవుతాయి.

## థోలోస్ ఫౌండేషన్ అధ్యయనం సురక్షిత నికోటిన్‌తో పొగతాగుడు తగ్గింపు



థోలోస్ ఫౌండేషన్ విడుదల చేసిన అంతర్జాతీయ అధ్యయనం ప్రకారం తక్కువ హానికరమైన నికోటిన్ ప్రత్యామ్నాయాలను అనుమతించిన దేశాల్లో పొగతాగడం గణనీయంగా తగ్గి ప్రజారోగ్యం మెరుగుపడుతున్నట్లు వెల్లడైంది. జపాన్‌లో తాపన పొగాకు పరికరాలు ప్రవేశించిన తర్వాత పురుషుల పొగతాగుడు శాతం 30కు దిగివచ్చిందని, స్వీడన్‌లో స్నస్ మరియు నికోటిన్ పౌచ్‌ల వినియోగం పెరగడంతో అది 5.6 శాతానికి తగ్గిందని నివేదిక తెలిపింది. అయితే భారతదేశంలో నికోటిన్ సరఫరా పరికరాలపై 2019లో విధించిన నిషేధం కారణంగా పెద్దలకు తక్కువ హానికరమైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో లేవని, దీనిపై స్వతంత్ర శాస్త్రీయ పరిశీలన కూడా జరగలేదని అధ్యయనం పేర్కొంది. శాస్త్రీయ ఆధారాలతో కూడిన విధానాన్ని రూపొందించి యువతను రక్షిస్తూ పెద్దలకు తక్కువ ప్రమాదం ఉన్న ఎంపికలు అందిస్తే పొగతాగుడుతో కలిగే ఆరోగ్య భారం తగ్గించే అవకాశం ఉందని నివేదిక సూచిస్తోంది.

## ఎంఎఫ్ఐఎన్ సూక్ష్మ రుణ రంగంలో మార్పులు

మైక్రో ఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం సూక్ష్మ రుణ సంస్థల రంగం ప్రస్తుతం నిధుల లభ్యత సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ, రుణ నాణ్యత క్రమంగా మెరుగుపడుతోంది. 2025 డిసెంబర్ చివరికి సుమారు 3.4 కోట్ల ఖాతాదారులకు రుణ బకాయిలు ఉండగా, గత ఏడాదితో పోలిస్తే ఖాతాదారుల సంఖ్య తగ్గింది. మొత్తం నిర్వహణలో ఉన్న ఆస్తులు సుమారు 1.33 లక్షల కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో కొత్తగా రుణాల పంపిణీ గణనీయంగా పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరుగుతున్నట్లు సూచిస్తోంది. మంచి వర్షాల ప్రభావంతో గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతుండగా, తగిన నిధులు అందితే సూక్ష్మ రుణ రంగం మళ్లీ వృద్ధి దశలోకి ప్రవేశించే అవకాశం ఉందని నివేదిక తెలిపింది.

## జెనరాలి సెంట్రల్ 'హ్యాపీ ఉమెన్స్ పే' ప్రచారం ప్రారంభం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్లోబల్ ఇన్సూరెన్స్ సంస్థ జనరాలి మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త భాగస్వామ్య సంస్థ జనరాలి సెంట్రల్ ఇన్సూరెన్స్ "హ్యాపీ ఉమెన్స్ పే" అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. కోవిడ్ అనంతరం ఈ వ్యత్యాసం మరింత పెరిగిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రతీకాత్మక కార్యక్రమాలకే పరిమితం కాకుండా నిర్మాణాత్మక మార్పులు అవసరమని సంస్థ స్పష్టం చేసింది. భారతదేశంలో ప్రస్తుతం మహిళలు పురుషుల వేతనంలో సుమారు 65 శాతం మాత్రమే సంపాదిస్తున్నారని, దేశంలో జెండర్ పే గ్యాప్ సుమారు 35 శాతంగా ఉందని సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా జనరాలి సెంట్రల్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ అనుప్ రావు మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం లక్ష్యం కాకుండా సాధారణ ప్రమాణంగా ఉండాలని అన్నారు. సంస్థలు దీనిని అమలు చేస్తే ఉద్యోగుల మధ్య విశ్వాసం పెరిగి, బలమైన బృందాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. "హ్యాపీ ఉమెన్స్ పే" ప్రచారంలో భాగంగా 15 మంది మహిళల స్వరాలతో రూపొందించిన స్లామ్ పోయెట్రీ వీడియోను విడుదల చేశారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు 'స్ఫూర్తి' గృహ-ఆస్తి రుణం

మహిళా దినోత్సవం సందర్భంగా, ప్రముఖ ఎన్బిఎఫ్సి ఎల్ అండ్ టి ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్‌టిఎఫ్) 'స్ఫూర్తి' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం గృహ రుణాలు మరియు ఆస్తిపై రుణం (లాప్) ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సాధికారత కల్పించడమే లక్ష్యం. ఇది మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించడానికి, వ్యాపార విస్తరణ, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీరుస్తుంది.

'స్ఫూర్తి' కింద గృహ రుణాలకు గరిష్ట 25 సంవత్సరాల రుణకాల పరిమితి, పారిశ్రామిక లాప్‌కు గరిష్ట 12 సంవత్సరాల రుణకాల పరిమితి అందజేస్తోంది. అధిక లోన్-టు-ఇన్‌కమ్ నిష్పత్తులు మరియు సడలించిన అర్హత ప్రమాణాల ద్వారా మరింత ఆర్థిక సౌలభ్యం కల్పిస్తుంది.

ఈ కార్యక్రమం మహిళల ఆర్థిక పాత్రను గుర్తించి, స్వతంత్రంగా లేదా సంయుక్తంగా వ్యాపారం నిర్వహిస్తున్నవారిని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ దశలో ముంబై, ఢిల్లీ ఎన్‌సిఆర్, బెంగళూరు, చెన్నై, పూణే, అహ్మదాబాద్, కోల్‌కతా మరియు హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో అమలు అవుతోంది.

అర్హత కోసం మహిళా రుణగ్రహీత కనీసం 50% వాటా కలిగి వ్యాపారాన్ని నిర్వహించాలి, ఆదాయం మొత్తం అంచనా ఆదాయంలో కనీసం 50% ఉండాలి. అలాగే, వ్యాపారం కనీస రూ.5 లక్షల వార్షిక నగదు లాభం చూపించాలి.

ఎల్‌టిఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జినేష్ షా తెలిపారు, తక్కువ వడ్డీ రేట్లు, రెండు సంవత్సరాల కంపెనీ వయసు, రూ.75 లక్షల వరకు రుణం వంటి అవకాశాలతో అభివృద్ధి చెందుతున్న మహిళల వ్యాపారాలను వేగవంతం చేయడం లక్ష్యం. డిసెంబర్ 31, 2025లో గృహ-ఆస్తి రుణ విభాగం రూ.2,879 కోట్లు, మొత్తం రుణ పుస్తకం రూ.28,682 కోట్లతో వృద్ధిని నమోదు చేసింది.

## ఐజిబిసి సమ్మిట్ 2026: స్మార్ట్, గ్రీన్, నికర-సున్నా తెలంగాణ




సిఐఐ ఐజిబిసి 2వ ఎడిషన్ ఐజిబిసి గ్రీన్ తెలంగాణ సమ్మిట్ 2026 మార్చి 6, 2026న హైదరాబాద్‌లో విజయవంతంగా జరిగింది. "స్మార్ట్, గ్రీన్ & నెట్ జీరో: ట్రాన్స్‌ఫార్మింగ్ తెలంగాణస్ బిల్ట్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్" థీమ్ కింద విధాన నిర్ణేతలు, పరిశ్రమ నాయకులు, ఆర్కిటెక్ట్‌లు, అర్బన్ ప్లానర్‌లు, స్థిరత్వ నిపుణులు ఈ సమ్మిట్ స్మార్ట్ టెక్నాలజీల ఏకీకరణ, తక్కువ-కార్బన్ భవనాలు మరియు స్థిరమైన పట్టణ ప్రణాళికపై దృష్టి పెట్టింది.

ప్రారంభోత్సవంలో అమెరికా డెలావేర్ గవర్నర్ మాట్ మేయర్, ఆశ్రే అధ్యక్షుడు బిల్ మెక్క్వేడ్, ఐజిబిసి జాతీయ ఛైర్మన్ సి శేఖర్ రెడ్డి, నరేడ్కో అధ్యక్షుడు విజయ్ సాయి మేకా, ఐజిబిసి హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్ ఆర్ శ్రీనివాస్ మూర్తి మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం ఆనంద్ పాల్గొన్నారు.

వారు గ్రీన్ బిల్డింగ్‌ల, నికర-సున్నా ప్రాజెక్టుల ద్వారా భారతదేశంలో స్థిర నిర్మాణ వాతావరణాన్ని అభివృద్ధి చేసే తెలంగాణ ప్రాధాన్యతను ప్రశంసించారు.

తెలంగాణలో నేడు 1,245o ఐజిబిసి-రిజిస్టర్డ్ ప్రాజెక్టులు, 1.67 బిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంతో గ్రీన్ పాదముద్రను కలిగివున్నాయి. వీటిలో 715o వాణిజ్య, 335 నివాస, 110 మెట్రో ట్రాన్సిట్, 40o లాజిస్టిక్స్ సౌకర్యాలు, 15 బిల్ట్ ఎన్విరాన్మెంట్, 20o నికర జీరో ప్రాజెక్టులు ఉన్నాయి. హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్న గ్రీన్, నికర-సున్నా అభివృద్ధి కేంద్రంగా మారింది.

సమ్మిట్‌లో ఉన్నత స్థాయి ప్యానెల్‌లు, సాంకేతిక సెషన్‌లు, గ్లోబల్ ఉత్తమ పద్ధతుల చర్చలు మరియు తెలంగాణ కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ జరిగింది. ఐజిబిసి గ్రీన్ క్రూసేడర్స్ & వాలెడిక్టరీ సెషన్‌లో 46.3 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో 47 ప్రాజెక్టులు గుర్తింపు పొందాయి. ప్రభుత్వం, పరిశ్రమ మరియు నిపుణుల భాగస్వామ్యంతో తెలంగాణ తక్కువ-కార్బన్, స్థిరమైన భవిష్యత్తు వైపు భారతదేశానికి దారితీస్తుంది.

దేవలపర్లు, పరిశ్రమ మరియు ప్రభుత్వ భాగస్వామ్యంతో తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్, భారతదేశంలో గ్రీన్ బిల్డింగ్ ఉద్యమానికి ప్రధాన కేంద్రంగా అవతరించింది. వాణిజ్య, నివాస, మెట్రో రవాణా, నికర జీరో మరియు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల్లో ఐజిబిసి-రిజిస్టర్డ్ ప్రాజెక్టులు వేగవంతంగా పెరుగుతున్నాయి.

ప్రభుత్వం విధాన మద్దతు మరియు ప్రోత్సాహకాల ద్వారా స్థిరమైన నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోంది.

## ఎఎస్ఎంఎస్, హువెల్ కలసి మాలిక్యులర్ డయాగ్నస్టిక్ ప్రారంభం



ఖగతంలో బార్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్‌గా పిలువబడిన ఏవియో స్మార్ట్ మార్కెట్ స్టాక్ లిమిటెడ్ (ఎఎస్ఎంఎస్) హువెల్ లైఫ్‌సైన్సెస్‌తో విస్తరించిన సహకారాన్ని ప్రారంభించింది. ఈ భాగస్వామ్యం భారతదేశంలోని బహుళ ఆరోగ్య విభాగాలలో పేటెంట్ పొందిన మాలిక్యులర్ డయాగ్నస్టిక్ ఉత్పత్తులను పరిచయం చేయడానికి లక్ష్యంగా ఉంది. ఈ రెండు కంపెనీలు అధునాతన డయాగ్నస్టిక్ టెక్నాలజీలను సంయుక్తంగా స్కేల్ చేయడం, సంస్థాగత మరియు ఆరోగ్య సంరక్షణ మార్కెట్‌లకు తీసుకురావడం కోసం పనిచేస్తాయి.

హువెల్ లైఫ్‌సైన్సెస్ ఆర్టీ-పిసిఆర్ డయాగ్నస్టిక్ కిట్‌లు, పాయింట్-ఆఫ్-కేర్ మాలిక్యులర్ టెస్టింగ్ పరికరాలు, వ్యాధి గుర్తింపు ప్యానెల్‌లు వంటి పేటెంట్ పొందిన ఉత్పత్తులను అభివృద్ధి చేసింది. వీటికి అనేక అదనపు పేటెంట్లు మరియు ప్లాట్‌ఫారమ్‌లు అభివృద్ధిలో ఉన్నాయి. హువెల్ స్వదేశీ మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్ ఇన్నోవేటర్‌గా, "మేక్ ఇన్ ఇండియా" చొరవలో భాగంగా, డయాగ్నస్టిక్ ప్లాట్‌ఫామ్‌లను అంతర్గతంగా రూపొందించి, అభివృద్ధి చేసి తయారు చేస్తుంది. భారతదేశం వ్యాధి నిర్ధారణలో ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా ఉంది. క్షయ, హెచ్ఐవి, హెపటైటిస్ మరియు ఇతర అంటు వ్యాధులకు ఏటా లక్షల సంఖ్యలో డయాగ్నస్టిక్ పరీక్షలు నిర్వహిస్తారు. హువెల్ యొక్క ఓపెన్ ఆర్టీ-పిసిఆర్ వ్యవస్థ వేగవంతమైన, ఖర్చు-సమర్థవంతమైన పరీక్షలను అందిస్తుంది, కొత్త మౌలిక సదుపాయాల పెట్టుబడి అవసరం లేకుండా స్కేలబుల్ ప్రజారోగ్య పరీక్షలకు అనువైనది.

ఆ్యామీ మరియు హువెల్ ఈ భాగస్వామ్యంతో క్షయ, హెచ్ఐవి, హెపటైటిస్ మరియు ఇతర వ్యాధుల కోసం బహుళ రోగనిర్ధారణ ఉత్పత్తులను ప్రవేశపెట్టడానికి, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు, ఆసుపత్రులు, ప్రయోగశాలలు మరియు ప్రైవేట్ హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌లలో స్కేలబుల్ డయాగ్నస్టిక్‌లను అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. దీని ద్వారా భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రాప్తి, వేగవంతమైన, ఖచ్చితమైన, మరియు సులభమైన పరీక్షల ద్వారా మెరుగుపడుతుంది.

## సందర్శించండి- రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ సీజన్ 4 సిద్ధం




ప్రవేశం నుండి అదనపు పెర్ఫార్మెన్స్ వరకు- మీ నైట్ ను ఒక ప్రొఫెషనల్ వలే ప్రణాళిక చేయండి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో 7 మార్చి2026న ఈ ఉత్సవం వైజాగ్ కు రానున్న సందర్భంలో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ సీజన్ 4తో మర్చిపోలేని నైట్ కోసం సిద్ధంగా ఉండండి. ముఖాముఖీని జోడిస్తున్నారు. డీజే సాహిల్ గులాటీ అందించే ఉత్సాహవంతమైన సెట్ ను మీరు మిస్ అవ్వాలని కోరుకోరు.

రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ కచేరీ కంటే ఎక్కువే;ఈ తరం కోసం ఇది సాంస్కృతిక క్రీడా మైదానం- జనరేషన్ లార్జ్. సౌకర్యవంతమైన బూట్లు ధరించండి, బాలీవుడ్ హిట్స్ మరియు హిప్-హాప్ గీతాలకు పూర్తి రాత్రంతా మీరు నృత్యం చేస్తూనే ఉంటారు. మారుతున్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా ఉండటానికి సౌకర్యవంతమైన దుస్తులు ధరించండి. అందువలన పూర్తి రాత్రంతా మీరు ఉత్సాహవంతమైన క్షణాలను మీరు కాప్చర్ చేయగలరు. నీళ్లు అధికంగా తీసుకోండి, ఎంపిక చేసిన ఫుడ్ జోన్స్ అన్వేషించండి, మరియు రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ అనుభవాన్ని నిర్వచించే వైభవోపేతమైన సౌండ్ మరియు లైటింగ్ లో లీనమవ్వండి.

సజావుగా భద్రతా తనిఖీలు నిర్ధారించడానికి అతి తక్కువ వస్తువులతో ప్రయాణించండి. మీ ప్రవేశం సజావుగా కొనసాగడానికి అవసరమైన వాటిని వెంట ఉంచండి మరియు ఇబ్బందిరహితమైన అనుభవం ఆనందించండి. కేవలం అవసరమైనవి మాత్రమే వెంట తీసుకువెళ్లండి మరియు రావడానికి ముందుగానే నిషేధిత వస్తువుల జాబితా సమీక్షించండి. వేదిక మార్గదర్శకసూత్రాలను అనుసరించడం ప్రతి ఒక్కరికి సురక్షితమైన, నిరంతరమైన మరియు ఆనందకరమైన అనుభవాన్ని నిర్ధారించడంలో సహాయపడుతుంది. జనరేషన్ లార్జ్ యొక్క ఒరిజినల్ సౌండ్ అనుభవించడానికి సిద్ధంగా ఉండండి- ఇంతకు ముందు కంటే స్పష్టమైనది, సాహసవంతమైనది మరియు మరింతగా లీనం చేసేది. రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ లో మీరు ఎంతో ఆనందిస్తారని ఆశిస్తున్నాము!

## కోర్తేవా: మిర్చి రైతుల కోసం పీడక నియంత్రణ




ఆంధ్రప్రదేశ్ లోని మిర్చి తోటల్లో నల్ల త్రిప్స్ పీడకల తీవ్ర సమస్యతో రైతులు ఎదుర్కొంటున్నారు. పునరావృత మడతతో ఒకే రకాల పురుగు నివారణ మందులు ఉపయోగించడం వల్ల ఫలితాలు తక్కువగా వస్తున్నాయి మరియు పంటలో అంగరాజు మిగిలిపోవడానికి అవకాశం పెరుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి కోర్తేవా వ్యవసాయ శాస్త్రవేత్తలు సమగ్ర పీడక నిర్వహణ పద్ధతులు ఏర్పాటు చేసి, రైతులకు సురక్షిత, స్థిరమైన పంట ఉత్పత్తిని అందించే విధంగా మార్గదర్శకాన్ని అందిస్తున్నారు.

కోర్తేవా ఐదు నమూనా తోటలను ఏర్పాటు చేసి పీడక నియంత్రణ నూతన విధానాలను పరిశీలించింది. ప్రకృతి హిత రసాయనాలు, సమగ్ర పీడక నిర్వహణ పద్ధతులను పంచి రైతులకు శిక్షణ ఇచ్చింది. పంట ఆరోగ్యం, పచ్చిక పెరుగుదల, పుష్పఫలితాలు మెరుగ్గా ఉండేలా కొత్త విధానాల ద్వారా పీడకల ప్రభావాన్ని తగ్గించడం సాధ్యమైంది. దీనివల్ల రైతుల విశ్వాసం పెరిగి పంట సురక్షితంగా నిలిచేలా మారింది.

ఈ కార్యక్రమం ద్వారా రైతులు మెరుగైన పంట వృద్ధి, అధిక దిగుబడి పొందుతున్నారు. స్థానిక వ్యవసాయ సంస్థలు కోర్తేవా పరిష్కారాలను ఉపయోగించే విధంగా మార్గనిర్దేశం చేస్తున్నాయి. రాష్ట్ర వ్యవసాయ విభాగంతో సహకారం ద్వారా మిగిలిన రసాయనాలు, ఎగుమతి ప్రమాణాలు, దిగుబడి మరియు లాభాలను పెంచే విధానాలు రైతులకు చేరుస్తోంది.

## ప్రపంచ ఆరోగ్య సంస్థపై అమెరికా నిష్క్రమణ ప్రభావం




ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి యునైటెడ్ స్టేట్స్ నిష్క్రమించిన నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో సంస్థ ప్రాముఖ్యత, ఆర్థిక స్థిరత్వంపై కొత్త ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ పరిణామం అంతర్జాతీయ ఆరోగ్య విధానాలు దేశాల అంతర్గత ప్రజారోగ్య నిర్ణయాలపై ఎంత ప్రభావం చూపుతున్నాయన్న విషయాన్ని పునఃపరిశీలించే అవకాశాన్ని కల్పించింది. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ స్థానిక అవసరాలు, శాస్త్రీయ ఆధారాలను దృష్టిలో పెట్టుకొని స్వతంత్ర ప్రజారోగ్య విధానాలను రూపొందించుకోవాలనే చర్చలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా పొగాకు నియంత్రణ విధానాలు, ప్రత్యామ్నాయ ఉత్పత్తుల నిషేధం వంటి అంశాలపై అంతర్జాతీయ ప్రభావం ఎంత ఉందన్న దానిపై నిపుణులు విశ్లేషణ అవసరమని సూచిస్తున్నారు.

## ఎన్‌బీబీఎల్ భారత్ కనెక్ట్ ఈ-చలాన్ చెల్లింపులు పెరుగుదల

ఎన్‌పిసిఐ భారత్ బిల్ పే లిమిటెడ్ రూపొందించిన భారత్ కనెక్ట్ వేదికపై ఈ-చలాన్ చెల్లింపులు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో వేగంగా పెరుగుతున్నాయి. ఈ వేదిక ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనల జరిమానాలను వెంటనే గుర్తించి డిజిటల్ విధానంలో చెల్లించుకోవడం, వెంటనే ధృవీకరణ మరియు రసీదు పొందడం సాధ్యమవుతోంది. 2025 అక్టోబర్‌లో ప్రారంభమైన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో 4.5 లక్షలకు పైగా, తెలంగాణలో 1.3 లక్షలకు పైగా ఈ-చలాన్ లావాదేవీలు నమోదయ్యాయి. పలు మొబైల్ అనువర్తనాలు, బ్యాంకులు మరియు సేవా కేంద్రాల సహకారంతో ఈ వ్యవస్థ ప్రజలకు సులభమైన సేవలను అందిస్తూ ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా మరియు కాగితం రహితంగా మార్చడంలో కీలకంగా మారుతోంది.

## యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ కొత్త సీఐఓ రి. శివకుమార్

యాక్సిస్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రకటించిన ప్రకారం, రి. శివకుమార్ యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ యొక్క చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ (సిఐఒ)గా ప్రమోట్ అయ్యారు. 2009 నుండి సంస్థతో కలిసిన శివకుమార్ 25 సంవత్సరాల అనుభవంతో ఫిక్స్‌డ్ ఇన్కమ్, కార్పొరేట్ స్ట్రాటజీ, ప్రోడక్ట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో కీలక పాత్ర పోషించారు. కొత్త బాధ్యతలలో, ఆయన సంస్థ యొక్క ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహాలను రూపకల్పన చేసి, పరిశోధన ఆధారిత ప్రక్రియలను మరింత బలోపేతం చేస్తారు మరియు ఇన్వెస్ట్‌మెంట్ టీమ్‌లను సంస్థ యొక్క దీర్ఘకాలిక వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా నాయకత్వం వహిస్తారు.

## ఉల్ట్రావయొలెట్ ఎక్స్-47 కోసం బ్యాటరీ ఫ్లెక్స్ ప్రారంభం




ఉల్ట్రావయొలెట్ భారతదేశంలో తన ఎక్స్-47 క్రాస్‌ఓవర్ బైక్ కోసం కొత్త "బ్యాటరీ ఫ్లెక్స్" (బ్యాటరీ-ఏజ్-సర్వీస్) మోడల్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులు చాసిస్ కోసం తగ్గిన ముందస్తు చెల్లింపు (₹1,49,000)తో బైక్‌ను సొంతం చేసుకోవచ్చు, బ్యాటరీ కోసం నెలకు ₹2,499 రేటుతో సబ్‌స్క్రిప్షన్ తీసుకోవచ్చు. ఐదు సంవత్సరాల వారంటీతో బ్యాటరీ చివరి కాలంలో వినియోగదారికి ఉచితంగా బదిలీ అవుతుంది. ఈ కొత్త మోడల్ వినియోగదారులకు అధిక ప్రదర్శన, సాంకేతికత, మరియు సుస్థిరమైన విద్యుత్ వాహనాలను సులభంగా అందించే విధంగా రూపొందించబడింది, భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను ప్రేరేపించడం లక్ష్యంగా ఉంది.

## శ్రీరామ్ ఫైనాన్స్ కోసం డిఇజి-సిటి సహ-ఫైనాన్స్

దేవుట్స్చే ఇన్వెస్టిషన్స్- ఉండి ఎంట్విక్లంగ్స్‌గేసెల్స్‌ఛ్ఫ్ట మభ్ మరియు సిటీ కలిసి భారతదేశంలో ఆర్థిక సమానత్వం, గ్రామీణ అభివృద్ధి మరియు సుస్థిర వాహనాలను ప్రోత్సహించడానికి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు యూరో 40 మిలియన్ మరియు రూ. 260 కోట్ల సహ-ఫైనాన్సింగ్ అందించారు. ఈ ఫైనాన్సింగ్ ద్వారా చిన్న, మధ్యతరహా వ్యాపారాలు, మహిళా రుణగ్రాహకులు, చిన్న పొలమార్గ రైతులు మరియు సేవల లోటున్న ప్రాంతాల్లో నివాసితులు సౌకర్యవంతమైన క్రెడిట్‌కి అందుబాటులోకి వస్తారు. ఈ పథకం లింగ సమానత్వం, సౌకర్యవంతమైన శక్తి, సమర్థవంతమైన ఆర్థిక వృద్ధి, మరియు అసమానత తగ్గింపు వంటి అనేక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు దోహదం చేస్తుంది. సిటీ, డిఇజి తో కలిసి భారతదేశంలో సుస్థిర మరియు సమావేశక ఆర్థిక వ్యవస్థలను పెంపొందించడంలో కీలక భాగస్వామిగా నిలిచింది.

## సిగ్నిఫై ఫిలిప్స్ అల్ట్రా షైన్ లాంచ్



సిగ్నిఫై ప్రపంచ నేత లో లైటింగ్ రంగంలో సిగ్నిఫై ఫిలిప్స్ అల్ట్రా షైన్ రేంజ్‌ను విడుదల చేసింది, ఇది 150 ల్యూమెన్స్ ప్రతి వాట్ సామర్థ్యంతో ఇండస్ట్రీలో అగ్రగామి. ఈ డౌన్‌లైట్ శ్రేణి 10వా, 15వా, 22వా వెర్షన్లలో అందుబాటులో ఉంది, రౌండ్ మరియు స్క్వేర్ ఫార్మాట్లలో, వాటర్ వైట్, న్యాచురల్ వైట్ మరియు కూల్ డే లైట్ రంగులలో లభిస్తుంది. అల్ట్రా షైన్ శ్రేణి తక్కువ శక్తి వినియోగంతో సమానమైన ప్రకాశాన్ని మరియు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని అందిస్తుంది, దీని ద్వారా గృహాలు, వాణిజ్య స్థలాలు మరియు రీటైల్ ప్రాంతాల్లో అధిక సామర్థ్య ప్రకాశాన్ని అనుభవించవచ్చు. సిగ్నిఫై డిజీషీల్డ్ ద్వారా 2 సంవత్సరాల అదనపు వారంటీ కూడా లభిస్తుంది, ఇది వినియోగదారులకు సాంకేతికత మరియు శక్తి సామర్థ్యాల్లో ఉత్తమ అనుభవాన్ని అందిస్తుంది.

## వెస్టేజ్ 'హర్ పవర్, హర్ ప్యాలెట్' కాంపెయిన్




వెస్టీజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'హర్ పవర్, హర్ ప్యాలెట్' అనే వర్ణరంజిత కాంపెయిన్‌ను ప్రారంభించింది. ఈ కాంపెయిన్ మహిళల శక్తిని వివిధ రంగుల ద్వారా వ్యక్తం చేస్తూ, సౌందర్యాన్ని ఒక వ్యక్తిత్వ మరియు భావోద్వేగ భాషగా చూపిస్తుంది. వెల్లినో ధైర్యం మరియు ఉత్సాహాన్ని, మిస్ట్రాల్ ఆఫ్ మిలన్ సమతుల్యమైన అందాన్ని, స్కిన్ ఫార్ములా 9 అంతర్ముఖి దీప్యతను ప్రతిబింబిస్తుంది. వెస్టేజ్ అందించిన ఉత్పత్తులు మరియు డైరెక్ట్-సెల్లింగ్ నెట్‌వర్క్ ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించే అవకాశాలు కల్పించి, సమాజంలో మార్పుకు దారితీస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రంగు మహిళ శక్తిని, వ్యక్తిత్వాన్ని, మరియు సొంత సౌందర్య నిర్వచనాన్ని ప్రతిబింబిస్తుందని ఉద్దేశించింది.

## మహీంద్రా బిఇ 6 బ్యాట్మాన్ ఎడిషన్ తిరిగి ప్రవేశం




మహీంద్రా గ్రూప్ ఫ్యాన్స్ ఆకాంక్షలపై స్పందిస్తూ బిఇ 6 బ్యాట్మాన్ ఎడిషన్ ఎస్‌యూవీ ను మళ్లీ విడుదల చేసింది. వార్‌నర్ బ్రదర్స్ డిస్కవరీతో సహకారంలో రూపొందించిన ఈ ఎస్‌యూవీ, క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వంలో 'ది డార్క్ నైట్ ట్రిలజీ'న ప్రేరణగా తీసుకుని ప్రత్యేక డిజైన్, రంగు, బ్యాట్మాన్ డీకల్స్, గోల్డ్-ఆక్సెంట్ ఫీచర్లతో అందుబాటులో ఉంటుంది. 999 యూనిట్ల మూల విడుదల కేవలం 135 సెకన్లలో అమ్ముడుపోయినందున, అభిమానులకు మరో అవకాశం ఇవ్వడానికి బుకింగ్స్ మళ్ళీ ప్రారంభం అయ్యాయి. 28.49 లక్షల రూపాయల ఎక్స్-షోరూమ్ ధరతో ప్రారంభమయ్యే ఈ ఎస్‌యూవీ ఏప్రిల్ 10, 2026 నుండి డెలివరీలు అందిస్తుంది, ప్రత్యేకమైన బ్యాట్మాన్ ఎడిషన్ అనుభవాన్ని కోరుకునే కస్టమర్ల కోసం.




# భారత వ్యవసాయ ఉత్పత్తులు

## ప్రపంచంతో పోటీ పడాలి

**మనఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలి- భారత వ్యవహాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు రావాలి-ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని బలోపేతం కావాలి-వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలి-వ్యవసాయ రంగం**



న్యూఢల్లీ : వ్యవసాయ రంగాన్ని ఎగుమతుల ఆధారితంగా, ప్రపంచదేశాలతో పోటీపడే విధంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యవసాయ రంగం నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన మూడో వెబినార్‌లో 'వ్యవహాయం, గ్రామీణ పరివర్తన' అనే అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

మన దేశ వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని ప్రధాని మోదీ అధికారులకు సూచించారు. పంటల వైవిధ్యీకరణపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయ రంగంపై దృష్టి పెట్టేలా రాష్ట్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాని తెలిపారు.

"వ్యవసాయం సుదీర్ఘకాలం నుంచి దేశాభివృద్ధికి వ్యూహాత్మక స్తంభంగా ఉంది. ఆ ఆలోచనతోనే మా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిరంతరం బలోపేతం చేసింది. దాదాపు 10కోట్ల మంది రైతులు 4 లక్షల కోట్లకుపైగా పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా లబ్ధి పొందారు. ఎంఎస్‌పీ సంస్కరణల వల్ల రైతులకు ఒకటన్నర రెట్ల ఆదాయం లభిస్తోంది. సంస్థాగత క్రెడిట్ కవరేజీ 75శాతానికి పెరిగింది. పీఎం పసల్ యోజన ద్వారా 2లక్షల కోట్ల మేర బీమా చెల్లింపులు జరిగాయి. అనేక ప్రయత్నాల వల్ల రైతుల చాలావరకు నష్టాలు తగ్గాయి. వారికి ఆర్థిక భద్రత లభించింది. ఫలితంగా వ్యవసాయ రంగం ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది."అని- ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు.

ఆ పంటలపై స్పెషల్ ఫోకస్

2026-27 బడ్జెట్లో జీడిపప్పు, కోకో, శ్రీగంధం లాంటి అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించనట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. వంట నూనెలు, పప్పు ధాన్యాలపై ఒక జాతీయ మిషన్, అలాగే ప్రకృతి వ్యవసాయంపై మరో జాతీయ మిషన్ ఏర్పాటు వంటివి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాయని ఆయన అన్నారు. "మనం అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులను పెంచినప్పుడే, మన దేశ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయిలో పోటీకి సిద్ధంగా మార్చగలం " అని మోదీ స్పష్టం చేశారు.

సేంద్రియ వ్యవసాయంపై దృష్టి

ప్రస్తుత ప్రపంచం ఆరోగ్యం పట్లల మరింత స్పృహతో ఉందని మోదీ అన్నారు. అందుకే సంపూర్ణ ఆరోగ్యం కోసం సేంద్రియ ఆహారంపై ప్రజలు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. "మనం రసాయన రహిత, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ఈ ప్రకృతి వ్యవసాయమే మన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరువ అయ్యేలా ఒక రహదారిని నిర్మిస్తుంది" అని మోదీ అన్నారు. భారత సుదీర్ఘ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయం ఒక వ్యూహాత్మక మూలస్తంభమని ఆయన నొక్కి చెప్పారు. తమ ప్రభుత్వం నిరంతరం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా దాదాపు 10 కోట్ల మంది రైతులు రూ.4లక్షల కోట్ల ఎక్కువ మొత్తాన్ని పొందారని మోదీ తెలిపారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ వ్యవసాయ, గ్రామీణ పరివర్తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.

పాడి పరిశ్రమ పరిస్థితి ఏమిటి?

ఇక పాడి పరిశ్రమ గురించి కూడా మోదీ కీలక విషయాలు వెల్లడించారు. జంతువులకు గాలికుంటు వ్యాధి (ఫుట్ అండ్ మౌత్ డిసీజ్) నుంచి రక్షించేందుకు, ఇప్పటి వర కు 125 కోట్ల కంటే ఎక్కువ డోసుల టీకాలను అందించామని చెప్పారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద సాంకేతికను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు.

"మా ప్రభుత్వ హయాంలో పాడి రైతులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుతోంది. ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పశుసంవర్ధక మౌలిక సదుపాయల అభివృద్ధి నిధిని (ఏహెచ్ఐడీఎఫ్)ను ప్రారంభించాం. మేను గోవర్ధన్ యోజనను అమలు చేస్తున్నాం. గోవర్ధన్ యోజనలో భాగంగా పశువ్యర్థాలను, చెత్తను వినియోగించుకుని, మన గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు. పాల ద్వారా మాత్రమేకాదు, ఆవు పేడ ద్వారా కూడా ఆదాయాన్ని పొందవచ్చు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి ప్రాధాన్యతను ఇచ్చి ప్రోత్సహించాలని కోరుతున్నాను."- ప్రధాని మోదీ అన్నారు

'కేవలం ఒకే రకమైన పంటపై ఆధారపడడం రైతులకు ప్రమాదకరమని గత అనుభవాల ద్వారా తెలుసుకున్నాం. పైగా ఇది ఆదాయ మార్గాలను కూడా పరిమితం చేసేస్తుంది. అందుకే మేము పంటల వైవిధ్యం (క్రాప్ డైవర్సిఫికేషన్)పై దృష్టి సారించాం. వాస్తవానికి వ్యవసాయం అనేది రాష్ట్రాల పరిధిలోని అంశం. రాష్ట్రాలకు భారీ వ్యవసాయ బడ్జెట్లు ఉన్నాయి. రాష్ట్రాలు వాటి బాధ్యతలను నెరవేర్చడంలో సహాయపడడానికి, మా సూచనలు సద్వినియోగం అయ్యేలా చూడడానికి మేము నిరంతరం వారిని ప్రోత్సహిస్తాం. గ్రామాలకోసం, రైతుల కోసం రాష్ట్రాలు కేటాయించే ప్రతి పైసాను చాలా తెలివిగా వినియోగించాలి' అని అన్నారు.

# బడుగులకే బీహార్ పీఠం

## బిహార్‌లో తొలి బీజేపీ సర్కార్ లో వ్యూహం

**సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చని ఊహాగానాలు-బిహార్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నీతీశ్ రాజీనామా**

పట్నా : బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సుదీర్ఘకాలం సీఎంగా కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లనుండటంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. అయితే బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరు చేపడ్తారనే విషయమై తీవ్రచర్చ మొదలైంది. సీఎం రేసులో బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఒడిశాలో మాదిరిగా అనూహ్యంగా కొత్తవారికి అవకాశం దక్కే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

బిహార్‌లో తమ ప్రభుత్వం ఏర్పడాలన్న బీజేపీ కల ఎట్టకేలకు సాకారం కానుంది. 4నెలల క్రితం జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 89స్థానాలతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించటంతో సీఎంగా నీతీశ్‌కుమార్‌ను మార్చటం తథ్యమనే విశ్లేషణలు అప్పుడే మొదలయ్యాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండోసారి జేడీయూ కంటే బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుపొందింది. ఈ నేపథ్యంలో గతేడాది జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం పూర్తిగా కమలం పార్టీ కార్యక్రమంగానే సాగింది. కొత్త మంత్రివర్గంలో సింహభాగంతో పాటు కీలకమైన హోంశాఖను కాషాయదళం దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులతో పాటు పలువురు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఆర్జేడీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు తేజస్వీయాదవ్, బిహార్‌లో బీజేపీ మహారాష్ట్ర తరహా రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. దళితులు, ఓబీసీలను వ్యతిరేకించే కమలం పార్టీ సామాజిక కోణంతో తన అజెండా అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు.

1990ల్లో బిహార్ రాజకీయాల్లో అగ్రవర్ణాల ఆధిపత్యానికి ముగింపు పలికిన మండల్ ఉద్యమంతోనే లాలూప్రసాద్ యాదవ్, నీతీష్ కుమార్ కీలక నేతలుగా ఎదిగారు. ఇప్పుడు బీజేపీ కూడా సామాజిక వ్యూహంతోనే బడుగు, బలహీన వర్గాలకే సీఎం పీఠం కట్టబెట్టవచ్చనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. బిహార్ ఉపముఖ్యమంత్రి, హోంశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సామ్రాట్ చౌదరి కోయెరీ- ఓబీసీ సామాజికవర్గానికి చెందినవారు. ఈ వర్గానికి ఇప్పటివరకు సీఎం అయ్యే అవకాశం రాలేదు. ఆయనను పెద్ద నాయకుడిని చేస్తామని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ప్రకటించారు. అయితే సామ్రాట్ చౌదరీ ఆర్జేడీ నుంచి వచ్చి పదేళ్లు కూడా కాకపోవడంతో బీజేపీ అధినాయకత్వం ఆయనపై ఎంతవరకు విశ్వాసం చూపుతుందన్నది ఆసక్తి రేపుతోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ అయోధ్య ఉద్యమ సమయం నుంచి ఏబీవీపీలో, ఆరెస్సెస్‌లో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన బిహార్‌లో అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి చెందినవారు. నిత్యానందరాయ్‌కు అవకాశం ఇస్తే అగ్రవర్ణాలు, నీతీష్ కుమార్ వర్గానికి చెందిన కుర్మీలు, ఇతర అత్యంత వెనుకబడినవర్గాల నుంచి వ్యతిరేకత రావచ్చని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.

**అర్హత ఆధారంగానే సీఎం అభ్యర్థి ఎంపిక**

మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఒడిశా మాదిరిగా ఎవరూ ఊహించని నాయకుడు లేదా అగ్రవర్ణాలకు చెందిన నేతకు సీఎం పీఠం దక్కే అవకాశం ఉందని కొందరు బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మండల్ ఉద్యమం తర్వాత సీఎం పీఠం అగ్రవర్ణాలకు దూరమనే అనుమానాలను యూపీ, రాజస్థాన్, మహారాష్ట్రల్లో చెరిపేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. బిహార్‌లో కూడా అర్హత ఆధారంగానే సీఎం అభ్యర్థి ఎంపిక జరగొచ్చని బీజేపీ నేతలు అంటున్నారు.



**నీతీశ్ కుమారుడికి డిప్యూటీ సీఎం!**

మరోవైపు బీజేపీ ఆధిపత్యంతో జేడీయూలో తమ ఉనికి పట్ల ఆ పార్టీకి చెందిన కొందరు సీనియర్ నేతల్లో ఆందోళన మొదలైంది. కుటుంబ రాజకీయాలను వ్యతిరేకించే నీతీశ్ కుమార్ తన కుమారుడు నిశాంత్‌ను 2రోజుల క్రితమే రాజకీయరంగ ప్రవేశం చేయించారు. ఆయనకు ఉపముఖ్యమంత్రి పదవి దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. ఇకముందు పరిస్థితులు పాతరోజుల్లా ఉండకపోవచ్చుని, నీతీష్ కుమారుడితో సహా తమ మంత్రులంతా పదవుల్లో కొనసాగాలంటే బీజేపీ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిందేనని జేడీయూకు చెందిన ఓ సీనియర్ నేత ఆవేదన వ్యక్తంచేశారు.



# మమ్మల్ని తక్కువ అంచనా వేయొద్దు

## అసలు దాడులు ఇప్పుడే మొదలుపెట్టాం

**దీర్ఘకాలిక యుద్ధానికీ రెడీయే అన్న అమెరికా రక్షణమంత్రి- అరబ్-శరణార్థులకు ఆశ్రయమిచ్చే ఆలోచన లేదని స్పష్టీకరణ**

**- ఇరాన్ యుద్ధనౌకను పేల్చేశాం : యూఎస్ సెంట్‌కామ్**

న్యూఢిల్లీ : ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల (907 కేజీల) బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. దీంతో ఇరాన్ సైన్యపు మిస్సైల్, డ్రోన్ దాడి సామర్థ్యం బలహీనపడిందని తెలిపింది.

**దీర్ఘకాలం పాటు యుద్ధం చేసేందుకూ రెడీయే : అమెరికా రక్షణమంత్రి**

అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.

**ఇరాన్ యుద్ధనౌకను పేల్చేశాం : యూఎస్ సెంట్‌కామ్**

డ్రోన్లను తరలిస్తున్న ఇరాన్ యుద్ధనౌకను పేల్చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోతో ఒక ట్వీట్ చేసింది. ఆ ఇరాన్ నౌక చూడటానికి రెండో ప్రపంచ యుద్ధ కాలపు విమాన వాహక నౌకలా ఉందని, తమ దాడితో దానిలో మంటలు, పొగలు వ్యాపించాయని తెలిపింది. గల్ఫ్ సముద్ర జలాల్లోని అమెరికా సేనలు వెనక్కి తగ్గడం లేదని సెంట్‌కామ్ స్పష్టం చేసింది. ఇరాన్ నౌకలన్నీ ముంచేసే మిషన్‌లో మున్ముందుకే దూసుకెళ్తున్నామని వెల్లడించింది.

**ఇరాన్ మిస్సైల్ దాడులు 90 శాతం, డ్రోన్ దాడులు 83 శాతం డౌన్**

"మేం గత 72 గంటల్లో ఇరాన్‌లోని 200 టార్గెట్లపై దాడులు చేశాం. ఇప్పటిదాకా 30 ఇరాన్ నౌకలను ధ్వంసం చేశాం. ఈ దాడుల ఎఫెక్ట్‌తో బాలిస్టిక్ మిస్సైళ్లతో ఇరాన్ చేసే దాడుల సంఖ్య 90 శాతం తగ్గిపోయింది. ఇరాన్ డ్రోన్ దాడులు కూడా 83 శాతం తగ్గిపోయాయి. ఇరాన్ మిస్సైల్ కార్యక్రమాన్ని ధ్వంసం చేయడమే మా ప్రధాన లక్ష్యం. మాకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పింది కూడా ఇదే. అందుకే ఇరాన్ మిస్సైల్ తయారీ యూనిట్లపై ఎక్కువ ఎటాక్స్ చేస్తున్నాం. భవిష్యత్తులో మిస్సైళ్లు తయారు చేయలేని స్థితికి ఇరాన్ చేరాలి. అచ్చం ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్ డిజైన్‌తో మేం లూకాస్ అనే డ్రోన్లను తయారు చేశాం. ఇప్పుడు వీటిని కూడా ఇరాన్ ప్రజలపై దాడుల కోసం వినియోగిస్తున్నాం" అని అమెరికా సెంట్‌కామ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ పేర్కొన్నారు.

# వంట గ్యాస్ సరఫరాపై ఆంక్షలు

**మిడిల్ ఈస్ట్ లో యుద్ధ కారణంగా కేంద్రం కీలక నిర్ణయం-గృహ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత**

**-వాణిజ్య రంగ సిలెండర్లపై తాత్కాలిక పరిమితులు..**

న్యూఢిల్లీ -మిడిల్ ఈస్ట్ లో నెలకొన్న యుద్ధ వాతావరణం అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌ను కలవరపెడుతోంది. ఈ ఉద్రిక్తతల ప్రభావం సామాన్యులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. దేశీయంగా వంట గ్యాస్ కొరత ఏర్పడకుండా ఉండేందుకు ఎల్‌పీజీ సరఫరాపై కీలక ఆంక్షలు విధిస్తూ నిర్ణయం తీసుకుంది.

ప్రస్తుత సంక్షోభ సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని కేంద్రం భావిస్తోంది. ఇందులో భాగంగా వంట గ్యాస్ సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో కేవలం గృహ వినియోగదారులకే సరఫరా చేయాలని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలను ఆదేశించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం , హిందుస్థాన్ పెట్రోలియం సంస్థలు ఈ మేరకు తమ సరఫరా విధానాన్ని మార్చుకోవాలని స్పష్టం చేసింది. గృహ అవసరాలకు డిమాండ్‌కు తగ్గట్టుగా స్టాక్ అందుబాటులో ఉంచాలని సూచించింది.

గృహ వినియోగానికి ఎటువంటి అంతరాయం కలగకుండా చూసే క్రమంలో వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు సరఫరా అయ్యే గ్యాస్‌పై ప్రభుత్వం తాత్కాలికంగా కోత విధించింది. పెట్రో కెమికల్ యూనిట్లకు వెళ్లే ఎల్‌పీజీ సరఫరాను కూడా పరిమితం చేయాలని నిర్ణయించింది. భారీ పరిశ్రమల కంటే సామాన్య ప్రజల అవసరాలే ముఖ్యమని భావించిన కేంద్రం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యుద్ధం కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసు దెబ్బతింటే దేశంలో బ్లాక్ మార్కెటింగ్ పెరిగే అవకాశం ఉండటంతో ముందే అప్రమత్తమైంది.

ముందస్తు చర్యలతో ఊరట..

సాధారణంగా పండుగల సమయంలో లేదా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరిగినప్పుడు గ్యాస్ సిలిండర్ల కొరత వేధిస్తుంటుంది. అయితే ఇప్పుడు మిడిల్ ఈ స్ట్ సంక్షోభం కారణంగా దిగుమతులకు ఆటంకం కలిగే ప్రమాదం పొంచి ఉంది. అటువంటి పరిస్థితుల్లో గృహ వినియోగదారులు ఇబ్బంది పడకుండా ఉండాలని ప్రభుత్వం ఈ కీలక అడుగు వేసింది. ఆయిల్ కంపెనీలు తమ వద్ద ఉన్న నిల్వలను జాగ్రత్తగా నిర్వహించాలని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వెళ్లాయి. ఈ పరిమితులు తాత్కాలికమే అయినప్పటికీ పరిస్థితులు చక్కబడే వరకు ఇవే నిబంధనలు కొనసాగే అవకాశం కనిపిస్తోంది.



# క్యూబా సంగతీ తేలుస్తాం


**ఆదేశంతో జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్ర ముప్పు-ముందు ఇరాన్ పని ముగించి ఆపై రంగంలోకి అమెరికా సేనలు-ఇప్పటికే ఇరాన్ నౌకా సేనలు ఛిన్నాభిన్నం-అమెరికా అధ్యక్షుడు డొనాల్ఢ ట్రంప్ సంచన ప్రకటన**

వాషింగ్టన్ : క్యూబా లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ముందు ఇరాన్ పని ముగించి.. తర్వాత క్యూబా సంగతి చూస్తామన్నారు. అయితే అది ఎప్పుడో తెలియదన్నారు. ఇజ్రాయెల్ దళాలతో కలిసి, అనుకున్న దానికంటే వేగంగానే తమ దళాలు ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. వరుస దాడుల వల్ల ఇరాన్ సైనిక సామర్థ్యాలు కూడా భారీగా క్షీణించాయన్నారు.

ఈ దాడులను ఎదుర్కోవడానికి వారికి తమలా వైమానిక దళం లేదని పేర్కొన్నారు. ఇరాన్ నావికాదళాన్ని కూడా తాము పూర్తిగా నాశనం చేశామని ట్రంప్ ప్రకటించారు.

మూడు రోజుల్లోనే 24 ఇరాన్ నౌకలను తుడిచిపెట్టామన్నారు. దీంతో ఆ దేశ అధికారులు తమ కాళ్ల బేరానికి వచ్చారన్నారు. అణు ఒప్పందంపై చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు పలువురు ఇరాన్ అధికారులు తమకు చెప్పారని.. అయితే, ఇప్పటికే ఆలస్యమైందని తాను చెప్పినట్టు పేర్కొన్నారు. టెహ్రాన్ రాజకీయ భవిష్యత్తును పునర్నిర్మించడంలో ఇరాన్ దౌత్యవేత్తలు తమకు సహకరించాలన్నారు.

మరోవైపు తమతో ఒప్పందం చేసుకోవడానికి క్యూబా సైతం ఎదురుచూస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో తమ ఆపరేషన్ ముగిసిన తర్వాత అమెరికా విదేశాంగ విధాన ప్రాధాన్యాల్లో పలు మార్పులు చోటుచేసుకుంటాయన్నారు. ఇదీ చదవండి: సుంకాల సొమ్ము వాపసు చేయాల్సిందే



# దేశానికి నక్సలిజం నుంచి విముక్తి

**ఈ నెలాఖరుకు అనుకున్న లక్ష్యం చేరుతున్నాం-నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర-రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని తుదముట్టించాం-గిన సీఐఎస్ఎఫ్ 57వ వార్షికోత్సవంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా**



న్యూఢిల్లీ : దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోదీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఒడిశాలోని ముండలిలో జరిగిన సీఐఎస్ఎఫ్ 57వ వార్షికోత్సవంలో పాల్గొన్న అమిత్ షా తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కనేవారి కలలను భద్రతా దళాలు కల్లలు చేశాయన్నారు.

"ఈ సందర్భంగా దేశప్రజలకు ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నా. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్స్‌రహితంగా మారుతుంది. తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కన్నవారిని భద్రతాదళాలు పూర్తిగా ఓడించి తమ ఆధిపత్యం చాటుకున్నాయి. ప్రధాని మోదీ సారథ్యంలో భద్రతాదళాలకు ఇది అతిపెద్ద విజయం కానుంది."- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి

# 'చనిపోయిన' ఓటర్లను తీసుకొస్తా


**ఈసీ ముందు నిలబెడతాంఎస్ఐఆర్ కు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ధర్నా**



కోల్‌కతా : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలో ధర్నా చేపట్టారు. భాజపా, ఎన్నికల సంఘం కుమ్మక్కై నిర్వహిస్తోన్న నిశ్శబ్ద రిగ్గింగ్ ఈ సమగ్ర సవరణ అని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీని ఓడించాలనే కుట్రతోనే బెంగాల్లో హడావిడిగా సర్ ప్రక్రియ చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతికి ఉన్న అనేక మంది ఓటర్లను సవరించిన ఓటర్ల జాబితాలో చనిపోయినట్లుగా తప్పుడుగా ప్రకటించారని మమత అన్నారు. చనిపోయినట్లు ఈసీ ప్రకటించిన వారిని తీసుకు వచ్చి ఎన్నికల కమిషన్ అధికారుల ముందు నిలబెడతానన్నారు.ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి భాజపా ఎన్నికల కమిషన్‌ను పావులా వాడుకుంటోందని మమత ఆరోపించారు. వారి కుట్రను త్వరలోనే బయటపెడతానన్నారు. ఎన్నికలకు ముందు ఇటువంటి కుట్రలు చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 54 లక్షల మంది అర్హులైనవారి పేర్లను ఈసీ ఓటర్ల జాబితా నుంచి తొలగించిందని..దీనివల్ల అనేక మంది మైనారిటీ ఓటర్లు, వలస కార్మికులు నష్టపోయారన్నారు. ఏకపక్షంగా ఈ తొలగింపులు చోటుచేసుకున్నాయని, తమ స్థానికతను నిరూపించుకోవడానికి బెంగాల్ ప్రజలకు ఒక్క అవకాశమూ ఇవ్వలేదని విమర్శించారు. ఇదీ చదవండి: 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం: కర్ణాటక

# ఖమేనీ బంకర్‌ను ధ్వంసం చేశాం

**ప్రకటించిన ఇజ్రాయెల్**




న్యూఢిల్లీ : ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా దళాల యుద్ధం ఏడో రోజుకు చేరింది. తమ దేశంపైకి వస్తున్న మిసైళ్లు, రాకెట్లు, బాంబులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఇరాన్, ఏమాత్రం తగ్గకుండా దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తున్న ఇరాన్, అజర్‌బైజాన్, ఒమన్‌పైనా విరుచుకుపడింది. అటు ఇరాన్ నాయకత్వాన్ని లొంగిపోవాలని ఇజ్రాయెల్-అమెరికా హెచ్చరించినా వినకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఈ క్రమంలోనే ఇరాన్‌పై దాడులను తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్-ఐడిఎఫ్ ప్రకటించింది. ఆపరేషన్ రోరింగ్ లయన్ పేరుతో గత 100 గంటల్లో ఇరాన్‌లోని 750కి పైగా ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించినట్టు తెలిపింది. ఇరాన్‌లోని ప్రస్తుత నాయకత్వాన్ని, సైనిక సామర్థ్యాలను మరింతగా దెబ్బతీయడమే తమ లక్ష్యమని చెప్పింది.

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శాంతి చర్చలు జరగాలనే సూచనలు వస్తున్నాయి. అయితే ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యవర్తిత్వం చేయాలంటే అసలు ఈ ఘర్షణకు కారణమైన దేశాలపైనే దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ ప్రజలను తక్కువగా అంచనా వేసి ఈ ఉద్రిక్తతలకు నాంది పలికింది అమెరికా, ఇజ్రాయెల్ అని ఆయన ఆరోపించారు. "ఇరాన్ ప్రజలను తక్కువగా అంచనా వేసినవారే ఈ సంఘర్షణకు నిప్పంటించారు. కాబట్టి మధ్యవర్తిత్వం చేయాలంటే ముందుగా వారితోనే మాట్లాడాలి" అని ఆయన పోస్టులో పేర్కొన్నారు. పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారకుండా చూడాలంటే అసలు సమస్యను సృష్టించినవారే బాధ్యత తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు

# వెలుగులోకి మరిన్ని ఎప్‌స్టీన్ ఫైళ్లు..

**ట్రంప్‌పై సంచలన ఆరోపణలు**



వాషింగ్టన్ : ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన మరిన్ని ఫైళ్లను అమెరికా న్యాయశాఖ తాజాగా విడుదల చేసింది. వీటిల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆధారాలు ఉన్న పత్రాలు బయటకు వచ్చాయి. తాను మైనర్‌గా ఉన్నప్పుడు ట్రంప్ తనను లైంగికంగా వేధించినట్లు ఓ మహిళ 2019లో ఎఫ్‌బీఐ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించినట్లు తెలుస్తోంది.

తాను 13 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న సమయంలో ఎప్‌స్టీన్ తనను ట్రంప్‌నకు పరిచయం చేసినట్లు మహిళ ఆరోపించింది. అనంతరం వారు ఇరువురు తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిపింది. ఆ సమయంలో ట్రంప్ తనతో అసభ్యంగా ప్రవర్తించినట్లు వెల్లడించింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ వివాదం మొదలైనప్పటి నుంచి ఆ ఘటనలకు సంబంధించిన వివరాలు బయటకు చెప్పొద్దని తనకు, తన కుటుంబసభ్యులకు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు తెలిపింది.

ముందు ఇరాన్ పని ముగించి.. క్యూబా సంగతి చూస్తాం: ట్రంప్

అయితే గతంలో తాము విడుదల చేసిన పలు ఎప్‌స్టీన్ ఫైళ్లలో సదరు మహిళ ట్రంప్‌పై అసత్య ఆరోపణలు చేసినట్లు పలువురు పేర్కొన్నారని న్యాయశాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వాటిని పరిశీలనకు పంపామన్నారు. తుది పరిశీలన అనంతరం గురువారం 47వేల పత్రాలు విడుదల చేశామన్నారు. దీంతో ఎప్‌స్టీన్ ఫైళ్లను ట్రంప్ ప్రభుత్వం నిర్వహిస్తోన్న తీరుపై డెమోక్రాట్లు దర్యాప్తు చేపట్టారు. కాగా ఎప్‌స్టీన్ ఫైళ్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని గతంలో ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ఆయనపై ఆరోపణలు ఉన్న పత్రాలను న్యాయశాఖ మళ్లీ విడుదల చేయడం గమనార్హం.

# ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు

● ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం ప్రజెంటేషన్ ● నేడు ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
● హాజరుకానున్న సీఎం చంద్రబాబు ● సాంకేతికత వినియోగం, సుపరిపాలనపై సీఎం కీలక ఉపన్యాసం
● సదస్సుకు హాజరుకానున్న 110 దేశాల నుంచి 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని మరోసారి చాటేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న పాలనా విధానాలను అంతర్జాతీయ సమాజానికి వివరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్ 2026' సదస్సుకు ఆయన శనివారం హాజరుకానున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో సీఎం పాల్గొని, 'సాంకేతికత - సుపరిపాలన', భవిష్యత్ సవాళ్లు అనే అంశాలపై కీలక ఉపన్యాసం చేయనున్నారు.

**ప్రపంచం దృష్టిని ఆకర్షించే వేదిక :** ప్రపంచ రాజకీయాలు, అంతర్జాతీయంగా మారుతున్న ఆర్థిక వ్యవస్థపై చర్చించేందుకు అత్యున్నత వేదికగా 'రైసినా డైలాగ్'కు గొప్ప పేరుంది. 2016 నుంచి ఏటా నిర్వహిస్తున్న ఈ సదస్సు.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 'మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్' తరహాలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈసారి జరుగుతున్న 11వ ఎడిషన్ సదస్సులో దాదాపు 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు పాల్గొంటుండటం విశేషం. వివిధ దేశాల అధినేతలు, మంత్రులు, అత్యున్నత సైనిక అధికారులు, విధానకర్తలు, మేధావులు ఒకే వేదికపై గ్లోబల్ వ్యూహాలను చర్చించనున్నారు. ఈ ఏడాది ఈ సదస్సును సంస్కార, అన్వేషణ, సమన్వయం, పురోగతి అనే ఆసక్తికరమైన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ సదస్సులో ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు.


**సీఎం పర్యటన వివర్యాలు :** ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు ఈ రోజు ఉదయం 10.50 గంటలకు విజయవాడ నుంచి విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ వేదికగా జరిగే 'రైసినా డైలాగ్ 2026' సెషన్‌లో పాల్గొంటారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరిగి అమరావతికి పయనమవుతారు.

**ఏపీ (బ్రాండ్) ఇమేజ్ పెంచేలా ప్రసంగం :** దేశంలోనే అభివృద్ధి పథాన నడుస్తున్న రాష్ట్రంగా ఏపీలో అమలు చేస్తున్న సుపరిపాలన, డిజిటల్ విప్లవం గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సవివరంగా చెప్పనున్నారు. ప్రధానంగా రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సామాన్య ప్రజలకు పౌరసేవలను ఎంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నారో వివరించనున్నారు. పాలనకు సాంకేతికతను జోడించి ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, సంపద సృష్టి, 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి అంశాలపై తన సుదీర్ఘ అనుభవాలను అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకోనున్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దార్శనిక నిర్ణయాలను ప్రపంచ దేశాల ముందు ఉంచనున్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎకోసిస్టమ్, భారీ డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ కారిడార్ల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించనున్నారు. పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని మార్చేందుకు చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియజేయనున్నారు.

# డిప్యూటీ సీఎంకు తెనాలి అభివృద్ధి పనుల బుక్‌లెట్

● డిప్యూటీ సీఎంకు పంచాయతీరాజ్ శాఖ పనుల వివరాలు
● తెనాలి నియోజకవర్గంలో రూ.168 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు
● అసెంబ్లీ చాంబర్‌లో డిప్యూటీ సీఎంకు బుక్‌లెట్ అందజేత



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ జల సరఫరా, అటవీ పర్యావరణం, విజ్ఞాన సాంకేతిక శాఖల ద్వారా తెనాలి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పాంప్లెట్‌ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు అందజేశారు. శాసనసభలోని తన చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గంలో మొత్తం రూ.168 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఈ బుక్‌లెట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. విలేజ్ ఫెస్టివల్ 1.0 కింద రూ.3.80 కోట్లతో 37 సీసీ రహదారులు, 44 గోకులాలు, నాలుగు ఫార్మ్ పాండ్లు నిర్మించినట్లు వివరించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 16.78 ఎకరాల్లో పండ్ల తోటలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విలేజ్ ఫెస్టివల్ 2.0 కింద రూ.53.59 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే జల్ జీవన్ మిషన్ కింద రూ.103.87 కోట్లతో తాగునీటి పథకాలను అమలు చేస్తున్నట్లు పాంప్లెట్‌లో వివరాలు పొందుపరిచినట్లు తెలిపారు. తెనాలి నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# నిరవధికంగా వాయిదా పడిన శాసనసభ సమావేశాలు

● 15 రోజులపాటు సాగిన 16వ శాసనసభ ఐదో సమావేశాలు ముగింపు ● 72 గంటలు 14 నిమిషాలపాటు జరిగిన చర్చలు ● 122 ప్రశ్నలకు సమాధానాలు, 18 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం ● 166 పాఠశాలల నుంచి 6,693 మంది విద్యార్థుల సందర్శన
● సాయంత్రం సభ్యుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ 16వ శాసనసభ ఐదో సమావేశాలను శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నిరవధికంగా వాయిదా వేశారు. 15 రోజులపాటు జరిగిన ఈ సమావేశాల్లో వివిధ ప్రజా సమస్యలపై చర్చలు జరిగాయని ఆయన తెలిపారు. మొత్తం 72 గంటల 14 నిమిషాలపాటు సభా కార్యక్రమాలు కొనసాగినట్లు స్పీకర్ వివరించారు.

ఈ సమావేశాల్లో సభ్యులు అడిగిన 122 ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు ఇచ్చిందని, అందులో 80 ప్రశ్నలను సభాసమక్షంలో ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా మొత్తం 18 బిల్లులు సభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు స్పీకర్ పేర్కొన్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు పాఠశాల విద్యార్థులకు అసెంబ్లీ సందర్శన కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 166 పాఠశాలల నుంచి మొత్తం 6,693 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించినట్లు తెలిపారు. ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు అసెంబ్లీని సందర్శించడం ఇదే తొలిసారి అని స్పీకర్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు, అధికారులకు స్పీకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేటు ఉద్యోగులకు భద్రత కల్పిస్తాం

● గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేటు ఉద్యోగులను మోసం చేసింది ● ప్రైవేటు ఉద్యోగులకు జీతభత్యాలు పెంచాలని కనీసం సూచించలేదు ● కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ● తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగులది ఉద్యమంలో కీలక పాత్ర
● ప్రైవేటు ఉద్యోగులకు సహకారం అందిస్తాం: టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ● కొన్ని ప్రైవేటు ఉద్యోగ సంస్థలు రాష్ట్రపతి ఉత్తర్వులను సైతం ఉల్లంఘిస్తున్నాయి ● కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు ఉద్యోగులకు సహకారం అందించాలి
● టిపియూఎస్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగుల భద్రత కోసం పెన్షన్ పథకాన్ని తన తండ్రి గుడిసెల వెంకటస్వామి తీసుకువచ్చారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. హైదరాబాద్ లోని నాంపల్లి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ భవన్ లో నిర్వహించిన తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తన తండ్రి స్ఫూర్తితోనే గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆ చట్టాన్ని అమలు చేసి, గిగ్ వర్కర్ల భద్రత కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాలను పెంచలేదని విమర్శించిన మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రైవేటు ఉద్యోగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రైవేటు ఉద్యోగుల కోసం అవసరమైతే ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహాయంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం తెలంగాణ ఉద్యమంలో సైతం కీలక భూమిక పోషించింది అన్నారు. ప్రైవేటు ఉద్యోగులకు న్యాయం జరిగేందుకు తాను కూడా వారి పక్షాన ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టిపియూఎస్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు రాష్ట్రపతి ఉత్తర్వులను సైతం ఉల్లంఘించి ప్రైవేటు ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రపతి నిబంధనల ప్రకారం ప్రైవేటు ఉద్యోగులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్, తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.కరుణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ యాదవ్, కోశాధికారి చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జనం పల్లి, వశపాక నరసింహ, గ్యార శ్రీనివాస్ , కట్ట రవి కుమార్, అంబాల మహేష్ గౌడ్, రాజా లింగం, కోరని రవీందరు, భిక్షపతి బొట్ల, సిద్ధార్థ, ముప్పురీ కుమార్, మహిళా నాయకురాలు గీతారెడ్డి, గీతాంజలి, తులసి, అనిత , సాజిదా ఖాన్, ధన లక్ష్మీ, వాణి, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చదువును దూరం చేస్తారా?

● ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర ● వెంటనే ఫీజుల బకాయిలు చెల్లించాలి
● హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడించిన సందర్భంగా బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బడా బడా కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం పేద విద్యార్థుల ఫీజు బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 16 లక్షల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజులు - స్కాలర్ షిప్ ల బకాయిలు చెల్లించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నేడు హైదరాబాద్ కలెక్టర్ వద్ద వేలాదిమంది కార్యకర్తలు ముట్టడించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్, రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ళ సతీష్, రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పర్లగోర్ల మోడీ రాందేవ్ తదితరులు నాయకత్వం 7వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు 8వేల కోట్లుకు వెయ్యి కోట్లు కూడా ఇవ్వలేదు. అన్ని స్కీములకు - కాంట్రాక్టకు వేల కోట్లు ఇస్తూ చదువుకునే విద్యార్థులకు మాత్రం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 50 ఏళ్ల చరిత్రలో స్కాలర్షిప్ చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత దారుణంగా ఇవ్వకుండా అన్యాయం చేయలేదు. ఇది ప్రభుత్వం ఫెయిల్ ర్ అయినట్లు ప్రజలు భావిస్తున్నారని అన్నారు.

హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. కోర్సు పూర్తి చేసిన 5-6 సంవత్సరాలు గడిచిన డబ్బులు లేక సర్టిఫికెట్స్ తీసుకోవడం లేదు. ఏంటో ముఖ్యమైన స్కాలర్ షిప్ , ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీల పిల్లలు, మెడిసన్, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీలు చదువుతున్నారు, సమాజంలో గుణాత్మకమైన మార్పు ప్రారంభమైంది చైల్డ్ లేబర్, అరికట్టబడింది, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యా చదువుకుంటున్నారు ఈ గుణాత్మకమైన మార్పును ఆహ్వానించేది పోయి చదువు కోకుండా అగ్రకుల ప్రభుత్వాలు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి ఈ ఫీజుల బకాయిలు చెల్లించడం పెద్ద కష్టం కాదు. పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుంది. గత 2 సంవత్సరాలుగా ప్రభుత్వం 2లక్షల 80 వేల కోట్లు అప్పులు తెచ్చారు. అలాగే ప్రభుత్వానికి 5లక్షల కోట్లు ఆదాయం పన్నుల ద్వారా వచ్చింది. ఇంత మొత్తం ఆదాయం ఇచ్చిన ఎందుకు 8 కోట్ల స్కాలర్షిప్లు 15 లక్షల మందికి విద్యార్థులకు ఇవ్వడానికి చెయ్య రావడం లేదు ఎందుకు అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లు చదువు కోవడం ఈ అగ్రకుల ప్రభుత్వాలకు ఇష్టం లేదాయన్నారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశాపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు.

అనేక స్కీములకు లక్షల కోట్ల అప్పు తెస్తున్న ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. పైగా ఈ పథకం కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 28 నెలల కాలంలో విడుదల చేయలేదని అన్నారు. ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5000 కోట్ల బడ్జెట్ కేటాయించి కూడా ఒక్క రూపాయి విడుదల చేయకుండా ల్యాప్స్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీ.లకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు కేటాయిస్తే వీటిని ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా 1500 కోట్లు విడుదల చేశారు. కానీ మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్షిప్లు, విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం భాధ కులాలు చదువుకుంటే ఓర్వలేక స్కీమును నీరుగార్చే కుట్ర చేస్తుందని విమర్శించారు. బి.సి, ఎస్సీ, ఎస్టీ లు చదువు కోవడం పాలక పార్టీలకు ఇష్టం లేదని విమర్శించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్, రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ళ సతీష్, రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పర్లగోర్ల మోడీ రాందేవ్, ఐఖ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, శివ కుమార్ యాదవ్, అంజి గౌడ్, నిఖిల్ పటేల్, చరణ్, యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళల ప్రదర్శన ప్రారంభం


● ఇందిరా మహిళా శక్తి బజార్‌లో ప్రదర్శన ● చేతివృత్తులను ప్రోత్సహించాలి - సినీనటి అమల అక్కినేని
● ఇందిరా మహిళా శక్తి బజార్‌లో మహిళా సంఘాలకు ఉచితంగా షాపులు - సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్
● రేపు హస్తకళల ప్రదర్శనను సందర్శించనున్న మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సమీపంలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో ఇండియా హ్యాండ్ మేడ్ కలెక్టివ్ (ఐహెచ్‌ఎంసి), సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సంయుక్త ఆధ్వర్యంలో హస్తకళల ప్రత్యేక ప్రదర్శన ప్రారంభమైంది. చేతివృత్తిదారులను ఒకే వేదికపైకి తీసుకురావడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడం, హస్తకళలకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమాన్ని సినీనటి, ఎనిమల్ రైట్స్ కార్యకర్త అమల అక్కినేని, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, టెక్స్టైల్ నిపుణులు మరియు సిసిటి వ్యవస్థాపక సభ్యురాలు విజయలక్ష్మి నార్నే, వ్యవసాయ శాస్త్రవేత్త మరియు సిఎస్ఎ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. జి.వి. రామంజనేయులు ప్రారంభించారు.

అనంతరం ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌తో పాటు విక్రయాలతో కూడిన ప్రత్యేక ప్రదర్శనను వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అమల అక్కినేని సాంప్రదాయ చేతివృత్తులను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. భారతీయ సంప్రదాయాలకు ప్రతీకలైన చేతివృత్తులు మన సంస్కృతికి అద్దం పట్టేవని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక కుటుంబాలు తరతరాలుగా చేతివృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, యంత్రాల ఆధిపత్యం పెరగడంతో ఈ వృత్తులు క్రమంగా క్షీణిస్తున్నాయని తెలిపారు. చేతివృత్తుల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పిస్తే కళాకారులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. యువత చేతివృత్తుల వైపు ఆకర్షితులయ్యేలా శిక్షణ, ప్రోత్సాహకాలు అవసరమని సూచించారు. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇందిరా మహిళా శక్తి బజార్‌గా అభివృద్ధి చెందిన ఈ ప్రాంగణం ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురై వివాదాల్లో చిక్కుకుందని తెలిపారు. ఈ స్థలాన్ని వేలం వేస్తే రూ.500 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క మహిళల సాధికారత కోసం దీన్ని మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు.




# విజయవాడ పెళ్లి వేడుకలో చంద్రబాబు-హరీష్ రావు కలయిక

● ఒకరిని ఒకరు పలకరించుకున్న ఇద్దరు నేతలు
● సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో



విజయవాడ, మేజర్ న్యూస్ : విజయవాడలో జరిగిన ఒక వివాహ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ మాజీ మంత్రి టి. హరీష్ రావులు అనుకోకుండా ఎదురుపడిన ఘటన చర్చనీయాంశంగా మారింది. పెళ్లి కార్యక్రమానికి హాజరైన చంద్రబాబును చూసిన వెంటనే హరీష్ రావు స్పందించిన తీరు అక్కడున్న వారిని ఆకర్షించింది. వేదికపైకి వచ్చిన చంద్రబాబును హరీష్ రావు మర్యాదపూర్వకంగా పలకరించి అభివాదం చేశారు. ఇద్దరూ కొద్దిసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంలో హరీష్ రావు చూపిన రియాక్షన్‌ను అక్కడున్న కొందరు వీడియోగా చిత్రీకరించగా అది ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ఒకే కార్యక్రమంలో కలుసుకోవడంతో అక్కడున్న అతిథులు కూడా ఆసక్తిగా గమనించారు. రాజకీయాల్లో భిన్నపక్షాల్లో ఉన్నప్పటికీ సామాజిక కార్యక్రమాల్లో నేతలు పరస్పరం మర్యాదపూర్వకంగా కలుసుకోవడం సాధారణమేనని అక్కడి నాయకులు తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతూ రాజకీయ వర్గాల్లో కూడా చర్చకు దారితీసింది.

# అభివృద్ధి పనుల వివరాలతో బుక్‌లెట్లు

● అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలకు పంపిణీకి సిద్ధం
● తన శాఖల్లో చేపట్టిన కార్యక్రమాల సమగ్ర వివరాలు
● స్పీకర్ అయ్యన్నపాత్రుడికి తొలి ప్రతిని అందజేసిన డిప్యూటీ సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో , అమరావతి : రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, గ్రామీణ జల సరఫరా, అటవీ పర్యావరణం, విజ్ఞాన సాంకేతిక శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక బుక్‌లెట్లు సిద్ధం చేశారు. అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలకు అందజేయడానికి ఈ బుక్ లెట్లు ముద్రించించారు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, విలేజ్ ఫెస్టివల్ 2.0, సాస్కి తదితర పథకాల వివరాలు, రహదారులు, గోకులాలు, ఫార్మ్ పాండ్లు వంటి పనుల సమాచారం ఇందులో పొందుపరిచారు. అలాగే జల్ జీవన్ మిషన్ ద్వారా అమలు చేస్తున్న తాగునీటి పథకాల వివరాలు, 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపుల వివరాలను కూడా ఈ బుక్‌లెట్‌లో చేర్చారు. ఈ బుక్‌లెట్ తొలి ప్రతిని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు పవన్ కల్యాణ్ అందజేశారు. శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌కు వెళ్లిన ఆయన, తన నియోజకవర్గంలో రూ.312 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ బుక్‌లెట్‌ను సమర్పించారు. విలేజ్ ఫెస్టివల్ 1.0 కింద రూ.36.21 కోట్లు, విలేజ్ ఫెస్టివల్ 2.0 కింద రూ.58.85 కోట్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.43.83 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.173.53 కోట్లు విడుదలైనట్లు సమాచారం. ఈ బుక్‌లెట్ల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పై ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# ఏప్రిల్19న తిరుపతిలో భారీ బీసీ సదస్సు

● వేలాది మందితో రాజకీయాలకు అతీతంగా సమావేశం
● బీసీల హక్కుల సాధనకే సదస్సు లక్ష్యం ● కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి. షణ్ముగం




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : బీసీల హక్కుల సాధన కోసం ఏప్రిల్ 19న తిరుపతిలో భారీ బీసీ సదస్సు నిర్వహించనున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి. షణ్ముగం తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈ సదస్సును రాజకీయ పార్టీలకు అతీతంగా వేలాది మందితో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు.జాతీయ స్థాయిలో బీసీల ప్రధాన డిమాండ్లలో భాగంగా జనాభా గణనలో బీసీ జనాభా లెక్కలను ప్రత్యేకంగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని తెలిపారు. మండల్ కమిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కేంద్రం మరియు రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు 50 శాతం నిధులు కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో 33.3 శాతం బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని కూడా డిమాండ్ చేశారు.


ఈ సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి బీసీ కుల సంఘాలు, వృత్తి సంఘాలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.బీసీ వర్గాలను చైతన్యవంతం చేయడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా అంతటా ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు షణ్ముగం తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రరాజు, మేదర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సురేష్‌బాబు, వడ్డెర సంఘం మహిళా అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.





## దేశ వ్యాప్తంగా

# పాలనా ప్రక్షాళన



### తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

**శవ్యాప్తంగా కీలకమైన పరిపాలనా మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఢిల్లీతో సహా తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల నియామకాల్లో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రపతి భవన్ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఈ నియామకాలను వెల్లడించింది. కొత్తగా నియమితులైన గవర్నర్లు తమ తమ బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఈ మార్పులు అమల్లోకి వస్తాయని పేర్కొంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

రాష్ట్రపతి భవన్ దేశవ్యాప్తంగా గవర్నర్లను పునర్వ్యవస్థీకరణను ప్రకటించింది. పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు నియమితులయ్యారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొంటోన్న రాష్ట్రాలు సైతం ఈ జాబితాలో ఉన్నాయి. లోక్ భవన్, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తరచూ ఘర్షణ వైఖరి చోటు చేసుకునే పశ్చిమబెంగాల్, తమిళనాడులకూ కొత్త గవర్నర్లు నియమితులయ్యారు. దేశంలోని పలు రాష్ట్రాలకు నూతన గవర్నర్ లు గా లెఫ్ట్ నెంట్ గా నియమించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కొన్ని రాష్ట్రాలకు సైతం రాష్ట్రపతి నూతన గవర్నర్ లు గా నియమించారు. బంగ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై, కేంద్ర హోం మంత్రిపై గవర్నర్లను మార్చడంపై విమర్శలు చేశారు. తమ రాష్ట్ర గవర్నర్ ను రాజీనామా చేయించారని విమర్శించారు. మరో వైపు కొందరిని ఇతర రాష్ట్రాలకు గవర్నర్ లు గా బదిలీ చేయగా మరికొందరిని నూతనంగా గవర్నర్లుగా నియమించారు. దీంతో గవర్నర్ల నియామకంలో సైతం కేంద్ర ప్రభుత్వం ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్ బీహార్ నూతన గవర్నర్ గా నియమితులయ్యారు. లద్దాఖ్ ఎల్జీగా ఉన్న కవీందర్ గుప్తాను హిమాచల్ ప్రదేశ్ గవర్నర్గా పంపారు. బిహార్ అసెంబ్లీ మాజీ స్పీకర్ నంద్ కిషోర్ యాదవ్ను నాగాలాండ్ గవర్నర్గా నియమించారు. ఆర్.ఎన్. రవి బదిలీ కావడంతో, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్కు తమిళనాడు అదనపు బాధ్యతలు అప్పగించారు.

### తెలంగాణకు కొత్త గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

తెలంగాణ గవర్నర్గా ఉన్న జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్రకు బదిలీ చేశారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలంగాణ నూతన గవర్నర్గా రాష్ట్రపతి నియమించారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి గత సెప్టెంబర్ నుంచి ఖాళీగా ఉంది. అమెరికా మాజీ రాయబారి తరన్జిత్ సింగ్ సంధును ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్గా నియమించారు. ఇప్పటివరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్గా ఉన్న వినయ్ కుమార్ సక్సేనాను లద్ధాఖ్కు బదిలీ చేశారు. ఉత్తర్రప్రదేశ్ లోని గోరఖ్ పూర్ జిల్లాకు చెందిన ఈయన సీనియర్ బీజేపీ నేత. 1989 నుంచి వరుసగా నాలుగు సార్లు యూపీ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కళ్యాణ్ సింగ్, రాజ్నాథ్ సింగ్ ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. 2016లో రాజ్యసభకు ఎన్నికై, మోదీ ప్రభుత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణకు రాకముందు హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ గా సేవలు అందించారు.

### ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధు



తరంజిత్ సింగ్ సంధు దౌత్యవేత్త. ఈయన 1988 బ్యాచ్కు చెందిన విశ్రాంత ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి. అమెరికాలో భారత రాయబారిగా 2020 నుంచి 2024 వరకు పనిచేశారు. అంతకుముందు శ్రీలంకలో భారత హైకమిషనర్గా సేవలందించారు. అంతర్జాతీయ దౌత్య సంబంధాల్లో నిష్ణాతుడైన ఈయనను ఢిల్లీకి ఎల్జీగా నియమించడం ప్రాధాన్యం సంతరించుకుంది.




### హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ రవీంద్ర గుప్త

జమ్ముకశ్మీర్ కు చెందిన సీనియర్ రాజకీయ నేత అయిన ఈయన బీజేపీ-పీడీపీ సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. గతంలో జమ్ముకశ్మీర్ అసెంబ్లీ స్పీకర్ గా, లద్ధాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ సేవలందించారు.



### పశ్చిమ బంగా గవర్నర్ గా ఆర్.ఎన్. రవి



ఆనంద బోస్ స్థానంలో తమిళనాడు గవర్నర్ గా ఉన్న ఆర్.ఎన్. రవిని నియమించారు. తమిళనాడులో అధికార డీఎంకే ప్రభుత్వం తో నిరంతరం విభేదించే ఆర్.ఎన్. రవిని బంగాల్కు పంపడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ నియామకంపై బంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం తనను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని ఆమె విమర్శించారు.

1976 బ్యాచ్ కేరళ క్యాడర్ ఐపీఎస్ అధికారి. సీబీఐ, ఇంటెలిజెన్స్ బ్యూరోలో కీలక బాధ్యతలు నిర్వహించారు. నాగాలాండ్ శాంతి చర్చల కోసం కేంద్ర ప్రభుత్వ మధ్యవర్తిగా పనిచేసి గుర్తింపు పొందారు. గతంలో నాగాలాండ్, మేఘాలయ, తమిళనాడు గవర్నర్గా పనిచేశారు. ఇప్పుడు బంగాల్ బాధ్యతలు చేపట్టనున్నారు. బంగాల్లో ప్రభుత్వం, రాజ్భవన్ మధ్య సత్సంబంధాలు లేని తరుణంలో ఆర్.ఎన్. రవిని అక్కడికి పంపడం రాజకీయంగా ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నది.

### బిహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్



– బిహార్ గవర్నర్: భారత సైన్యంలో లెఫ్టినెంట్ జనరల్ హోదాలో పదవీ విరమణ చేశారు. ముఖ్యంగా కశ్మీర్ లోయలో శాంతిని నెలకొల్పడానికి ఆయన చేపట్టిన హార్ట్స్ డాక్ట్రిన్ అనే వ్యూహం ఆయనకు మంచి గుర్తింపు తెచ్చింది. ఈయన నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సభ్యుడిగా, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కశ్మీర్ ఛాన్సలర్గా కూడా పనిచేశారు.

### నాగాలాండ్ గవర్నర్ నందకిషోర్ యాదవ్



బిహార్ కు చెందిన సీనియర్ రాజకీయ నేత నంద్ కిషోర్ యాదవ్. బిహార్ అసెంబ్లీకి 17వ స్పీకర్గా పనిచేశారు. నితీష్ కుమార్ ప్రభుత్వంలో రోడ్డు భవనాలు, ఆరోగ్య శాఖ మంత్రిగా పలుమార్లు బాధ్యతలు నిర్వహించారు. బేజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

### లద్ధాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా



ఢిల్లీ ఎల్జీగా సుమారు మూడున్నరేళ్ల పాటు పనిచేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంతో పలు వివాదాల కారణంగా నిత్యం వార్తల్లో నిలిచారు. ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్గా పనిచేసి, ఖాదీ రంగాన్ని లాభాల్లోకి తెచ్చిన ఘనత ఈయనది.

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

### మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




మహారాష్ట్ర గవర్నర్ గా నియమితులైన జిష్ణు దేవ వర్మ త్రిపుర రాజకుటుంబానికి చెందిన వ్యక్తి. త్రిపురలో బీజేపీ అధికారం లోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. 2018 నుంచి 2023 వరకు త్రిపుర ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. గత ఏడాది కాలంగా తెలంగాణ గవర్నర్గా సేవలందించిన ఈయన, ఇప్పుడు మహారాష్ట్రకు బదిలీ అయ్యారు.




# కివీస్‌ను తక్కువ అంచనా వేయవద్దు

## అభిషేక్ బ్యాటింగ్ ఆర్డర్ మారిస్తే బెటర్ - ఫైనల్ వేళ టీమిండియాకు మాజీ కోచ్ రవిశాస్త్రి హెచ్చరిక



సెమీస్ లో ఇంగ్లాండ్ పైన ఉత్కంఠ భరిత విజయం సాధించిన టీం ఇండియా ఫైనల్స్ లో కివీస్ తో తల పడనుంది. అహ్మదాబాద్ వేదికగా ఈ హోరా హోరీ పోరు జరగనుంది. టీం ఇండియా పైన భారీ అంచనాలు ఉన్నాయి. కాగా.. సెమీస్ లో ఇంగ్లాండ్ పైన ఒత్తిడిని అధిగమించి భారత్ గెలిచిన తీరును అందరూ ప్రశంసిస్తున్నారు. టీం ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి ఈ విజయం పైన స్పందించారు.

ఫైనల్ కు వచ్చిన కివీస్ ను తక్కువ అంచనా వేయవద్దని హెచ్చరించారు. కివీస్ సెమీస్ తో దక్షిణాఫ్రికా పైన గెలిచిన తీరు గుర్తించాలని సూచించారు. టీం ఇండియా సమిష్టిగా రాణించటం ఫైనల్ వేళ మంచి పరిణామంగా పేర్కొన్నారు. శివం దుబేకు బ్యాటింగ్ లో ప్రమోషన్ ఇవ్వటాన్ని రవి శాస్త్రి సమర్ధించారు. సెమీస్ ఆడిన టీంతోనే ఫైనల్ ఆడాలని సూచించారు. అదే విధంగా సూర్య కుమార్ ఒత్తిడి వేళ టీంను నడిపిస్తున్న తీరును ప్రశంసించారు.

**అభిషేక్, సంజూ కు కీలక సూచనలు**

కాగా, కీలక మ్యాచుల్లో విఫలమవుతున్న అభిషేక్ శర్మకు రవిశాస్త్రి మద్దతుగా నిలిచారు. ఫైనల్ లో అభిషేక్ శర్మను తుది జట్టులో కొనసాగించాలి. ఫైనల్ కోసం జట్టులో మార్పులు చేయాల్సిన అవస రం లేదు. అయితే నీ సామర్థ్యం మీద నువ్వు నమ్మ కంతో ఉండు. తిరిగి పుంజుకో. ధైర్యం కోల్పోవద్దని సూచించారు. ఫైనల్‌లో అతడు రాణించే అవకాశం ఉందని చెప్పారు. న్యూజిలాండ్‌పై అతడికి మంచి రికార్డు ఉందని గుర్తు చేస్తూ... మేమంతా నీ వెంటే ఉన్నాం అభి.. వెళ్లి ఆడు.

**ఫైనల్‌లో నువ్వు బాగా తేడతావు అని రవి శాస్త్రి ..** అభిషేక్ శర్మలో ప్రోత్సాహం నింపే ప్రయత్నం చేసారు. కాగా. సంజూ పైన రవిశాస్త్రి ప్రశంసలు గుప్పించారు. సంజు వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచుల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి ఫామ్‌లోకి వచ్చాడన్నారు. తాను మరింత నిలకడగా ఆడాలన్న విషయాన్ని సంజు గుర్తించాడని.. అతడు ప్రస్తుతం షాట్ సెలక్షన్ విషయంలో మరింత తెలివిగా వ్యవహరిస్తున్నాడన్నారు. కానీ సంజూలో ఏకాగ్రత లోపిస్తోందని, మానసికంగా బలంగా ఉన్నాడన్నారు. మంచి గేమ్ ప్లాన్.. సమయానుకూల నిర్ణయాలతో ఒత్తిడి మరిచి ఫ్రీ గేమ్ ఆడితే.. గెలుపు ఖాయమని రవిశాస్త్రి పేర్కొన్నారు.

## ఆస్ట్రేలియాతో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా ఆలౌట్

### రాణించిన జెమీమా



ఆస్ట్రేలియా పర్యటనలో ఆతిథ్య జట్టుతో భారత మహిళల జట్టు ఏకైక టెస్టులో తలపడుతోంది. పెర్త్ వేదికగా జరుగుతున్న టెస్టులో తొలి ఇన్నింగ్స్లో టీమ్‌ఇండియా ఆలౌట్ అయ్యింది. 62.4 ఓవర్లలో 198 పరుగులకు హర్మన్‌సేన తొలి ఇన్నింగ్స్ ముగిసింది. జెమిమా రోడ్రిగ్స్ (52) మాత్రమే హాఫ్ సెంచరీ సాధించింది. షఫాలీ వర్మ (35 పరుగులు), కాశ్వీ గౌతమ్ (34 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఓపెనర్ స్మృతి మంధాన (4 పరుగులు), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (19 పరుగులు), దీప్తి శర్మ (7 పరుగులు) విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో అనబెల్ సుదర్లాడ్ 4, లుసీ హమిల్టన్ 3, డార్సీ బ్రౌన్ 2, అష్లీ గార్డ్‌నర్ 1 వికెట్ దక్కించుకున్నారు.

# న్యూజిలాండ్, ఫైనల్ రద్దు ?




టి20 వరల్డ్ కప్ 2026 ఫైనల్: టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ ( టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ ) ఫైనల్ మ్యాచ్ ఎల్లుండి మార్చి 8వ తేదీన జరగనుంది సంగతి తెలిసిందే. ఈ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్, సరిగ్గా తలపడతాయి. రెండో సెమీ ఫైనల్‌లో అద్భుతంగా రాణించి (టీమ్ ఇండియా).. ఫైనల్స్‌లోకి దూసుకు వచ్చింది. దీంతో న్యూజిలాండ్ తో (న్యూజిలాండ్) ఫైనల్ ఆడేందుకు సిద్ధమైంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ( నరేంద్ర మోడీ స్టేడియం, అహ్మదాబాద్ ) అద్భుతమైన వర్సెస్ న్యూజిలాండ్ మధ్య ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. ఈ మేరకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**న్యూజిలాండ్ వర్సెస్ టీమ్ ఇండియా మధ్య మ్యాచ్ రద్దు ?**

టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో మార్చి 8వ తేదీన న్యూజిలాండ్ వర్సెస్ టీమ్ ఇండియా మధ్య మ్యాచ్ జరగనుంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం ( నరేంద్ర మోడీ స్టేడియం, అహ్మదాబాద్) వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ రద్దు అయితే ఎవరు విజేత అని చర్చ జరుగుతోంది. అహ్మదాబాద్ స్టేడియం వేదికగా జరిగే ఈ మ్యాచ్ కు మార్చి 8వ తేదీన వర్షం పడితే రిజర్వ్‌డే కచ్చితంగా ఉంటుంది. అంటే మార్చి 8వ తేదీన ఎక్కడైతే మ్యాచ్ ఆగిందో, అక్కడి నుంచే రిజర్వ్ దేన (రిజర్వ్ డే) మ్యాచ్ ప్రారంభిస్తారు. ఇక ఆ రిజర్వ్‌డే రోజున కూడా వర్షం పడితే మాత్రం టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ విజేత ఎవరనేది ఇప్పుడు చర్చ.

అయితే ఐసీసీ రూల్స్ ప్రకారం... రిజర్వ్ డే రోజున మ్యాచ్ కూడా జరగకుండా రద్దు అయితే, సంయుక్తంగా టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ టైటిల్ ను పంచుకోవాలి. అంటే 2026 టి20 వరల్డ్ కప్ ట్రోఫీని ఇండియా, న్యూజిలాండ్ రెండు జట్లు పంచుకుంటాయి. ఈ టోర్నమెంట్ విజేతలుగా న్యూజిలాండ్, ప్రస్తుతం రెండు కూడా ఉన్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ రద్దు అయితే కూడా ఇలాంటి నిర్ణయాలే తీసుకుంటుంది ఐసీసీ. ఇప్పుడు ఇదే రూల్ టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంటుకు ( టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ ) కూడా వర్తిస్తుందని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు.

**ఫైనల్ రోజున వర్షం పడనుందా ?**

టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో మార్చి 8వ తేదీన న్యూజిలాండ్ వర్సెస్ టీమ్ ఇండియా (న్యూజిలాండ్ టీమ్ ఇండియా) మధ్య మ్యాచ్ జరగనుంది. అయితే ఆ రోజున వర్షం పడే ఛాన్సు లేదని వాతావరణ శాఖ అందించింది. కాబట్టి ఫలితం కచ్చితంగా తేలనుంది.

## ముచ్చెమటలు పట్టించిన

# జాకబ్ బెతెల్ కంట కన్నీళ్లు




టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో చివరి వరకు పోరాడిన ఇంగ్లాండ్, ఓడిపోవాల్సి వచ్చింది. ముంబైలోని వాంఖడే వేదికగా టీమిండియా విధించిన 254 పరుగుల లక్ష్యాన్ని చేదించే క్రమంలో చివరి వరకు పోరాడిన ఇంగ్లాండ్, ఏడు పరుగుల తేడాతో ఓడిపోయి ఇంటిదారి పట్టింది. ఇంగ్లాండ్ ఆటగాడు జాకబ్ బెతెల్ సెంచరీ తో ఇండియాకు చుక్కలు చూపించాడు. ఒకానొక సమయంలో ఇండియాను ఓడిస్తాడని అందరూ అనుకున్నారు. కానీ అతన్ని రనౌట్ చేసిన నేపథ్యంలో టీమిండియా విజయం సాధించింది. లేకపోయి ఉంటే ఇండియా ఇంటిదారి పట్టేది.

**150 కోట్ల భారతీయులకు చుక్కలు చూపించిన జాకబ్ బెతెల్ :** టి20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో గురువారం టీం ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట టీమిండియా బ్యాటింగ్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో 20 ఓవర్లు టీమిండియా ఆడింది. ఈ సందర్భంగా ఏడు వికెట్లు నష్టపోయిన టీమ్ ఇండియా 253 పరుగులు సాధించింది. ఈ రేంజ్ లో టీమిండియా స్కోర్ చేయడంతో, మనోళ్లు సులభంగా గెలుస్తారని అందరూ అనుకున్నారు.

కానీ అప్పుడే వచ్చాడు జాకబ్ బెతెల్. ఇండియా బౌలర్లకు చుక్కలు చూపించాడు. 48 బంతుల్లోనే 105 పరుగులు చేసి ఇరగదీశాడు జాకబ్ బెతెల్. ఇందులో 7 సిక్సర్లు అలాగే 8 బౌండరీలు ఉన్నాయి. 218 స్ట్రైక్ రేటుతో టీమిండియా బౌలర్లకు నిద్ర లేకుండా చేశాడు. ఈ దెబ్బకు ఇంగ్లాండ్ గెలిచి ఫైనల్ వెళ్తుందని అందరూ అనుకున్నారు. 150 కోట్ల మందికి ముచ్చెమటలు పట్టించాడు. కానీ 105 పరుగుల వద్ద అతడు రన్ అవుట్ అయిన నేపథ్యంలో టీమిండియా చేతిలోకి మ్యాచ్ వచ్చింది. ఆ తర్వాత బాగా ఆడే ఆటగాళ్లు లేకపోవడంతో ఇంగ్లాండ్ ఓడిపోయింది. ఇక టీమిండియా ఫైనల్స్ లోకి దూసుకు వెళ్లి.. ఎల్లుండి న్యూజిలాండ్ తో మ్యాచ్ ఆడనుంది.

**తండ్రికి ఎమోషనల్ హగ్ ఇచ్చిన జాకబ్ బెతెల్**

టి20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీ ఫైనల్ లో ఇండియా పై సెంచరీ నమోదు చేసిన జాకబ్ బెతెల్ తన తండ్రికి హగ్ ఇచ్చి ఎమోషనల్ అయ్యాడు. 150 కోట్ల భారతీయులకు చుక్కలు చూపించిన జాకబ్ బెతెల్ ( ) మ్యాచ్ మాత్రం గెలిపించలేకపోయాడు. మ్యాచ్ ఓడిపోయిన తర్వాత ప్రేక్షకుల వద్ద ఉన్న తన తండ్రిని హగ్ చేసుకుని ఎమోషనల్ అయ్యాడు. నువ్వు బాధపడకు.. సాధ్యమైనంతవరకు నువ్వు ప్రయత్నించావు ఇది చాలు అంటూ జాకబ్ బెతెల్ కు ఆయన తండ్రి ధైర్యం చెప్పాడు. ఈ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఇది చూసిన క్రికెట్ అభిమానులు ఫిదా అయిపోతున్నారు. కొడుకు సక్సెస్ ను చూసిన తండ్రికి ఇంకేం కావాలి అంటున్నారు.

## గ్రాండ్‌గా అర్జున్ -సానియా వెడ్డింగ్



సచిన్ తెండుల్కర్ కుమారుడు అర్జున్ తెండుల్కర్ వివాహ బంధంలోకి అడుగు పెట్టాడు. అర్జున్ తన స్నేహితురాలు సానియా చందోక్‌ను గురువారం వివాహం చేసుకున్నాడు. వీళ్ల పెళ్లి వేడుక ముంబయిలోని సెయింట్ రెగిస్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో నూతన జంట పూల దండలను మార్చుకుని ప్రేమతో కౌగిలించుకున్నారు. ఆ క్షణాల్ని చూసిన సచిన్ తెండుల్కర్, అంజలి భావోద్వేగానికి లోనయ్యారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

వివాహ వేడుకలో ప్రముఖుల సందడి : ఈ వివాహ వేడుకకు సెలబ్రిటీలు, సినీ తారలు, రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని దంపతులు, షారుక్ ఖాన్ దంపతులు, యువరాజ్ దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఐసీసీ ఛైర్మన్ జైషా, బాలీవుడ్ స్టార్ అమితాబ్, జయా బచ్చన్, అభిషేక్ బచ్చన్– ఐశ్వర్యారాయ్ పాల్గొన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆయన సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

సానియా చందోక్ ఎవరు ? పెంపుడు జంతువుల గ్రూమింగ్, వెల్‌నెస్ బ్రాండ్ అయిన మిస్టర్ పాప్స్ పెట్ స్పా ? స్టోర్ ఎల్‌ఎల్‌పీకి సానియా చందోక్ వ్యవస్థాపకురాలు. ఆమె 2020లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి పట్టా అందుకున్నారు. ఆ తర్వాత వెటర్నరీ టెక్నిషియన్‌గా అర్హత సాధించారు. ఆమె గ్రావిస్ గ్రూప్ ఛైర్మన్ రవి ఘాయ్ మనవరాలు. ఆమె తల్లిదండ్రులు సన్నీ – గౌరిక కూడా ఈ సంస్థతో సంబంధం కలిగి ఉన్నారు.

అర్జున్ క్రికెట్ కెరీర్ : పాతికేళ్ల అర్జున్ 2021లో ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. అప్పుడు ముంబయి ఇండియన్స్ రూ.20 లక్షలకు తీసుకుంది. మళ్లీ 2023 వేలంలో రూ.30 లక్షలకు తీసుకుంది. గతేడాది మినీ వేలంలో మాత్రం అతడిని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ట్రేడింగ్‌లో తీసుకుంది. నాలుగు సీజన్ల నుంచి జట్టుతో ఉన్నా, కేవలం ఐదు మ్యాచుల్లోనే ఆడే అవకాశం వచ్చింది. అర్జున్ ఐపీఎల్ నుంచి ఇప్పటి వరకు రూ.1.40 కోట్లు ఆర్జించినట్లు ఓ జాతీయ వెబ్‌సైట్‌లో కథనం వచ్చింది.

మెగా లీగ్‌లోనే కాకుండా అతడు దేశవాళీ క్రికెట్‌లోనూ ఆడుతున్నాడు. గోవా తరఫున బరిలోకి దిగాడు. రంజీ ట్రోఫీ, విజయ్ హాజరే ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీల్లోనూ ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఇక్కడ ఆడటం వల్ల ఏడాదికి రూ. 10 లక్షలు సంపాదిస్తున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. కుటుంబం నుంచి వచ్చిన ఆస్తులతో కలిసి అతడి సంపద విలువ రూ. 22 కోట్లు ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం అర్జున్ కుటుంబ సభ్యులతోనే కలిసి ఉంటున్నాడు.

పేస్ ఆల్‌రౌండరే కానీ: అర్జున్ తెండుల్కర్ తన తండ్రిలా కాకుండా పేస్ ఆల్‌రౌండర్ కావడం గమనార్హం. బ్యాటింగ్‌లో రికార్డులు సృష్టించిన సచిన్ బౌలింగ్‌లోనూ వికెట్లు తీశాడు. కానీ, అతడు స్పిన్ బౌలింగ్ వేసేవాడు. అర్జున్ తెండుల్కర్ మాత్రం పేసర్ కావడం గమనార్హం. ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టని అతడు దేశవాళీలో మాత్రం ఫర్వాలేదనిపించాడు

# టి20 వరల్డ్ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ

## జాబితాలో ఎనిమిదిమందికి చోటు! ఓటింగ్ ద్వారా విన్నర్ ఫైనలైజ్ భారత్ నుంచి ఒకే ఒక్కడు

2026 ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 08న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టైటిల్ ఫైట్‌లో భారత్ – న్యూజిలాండ్ తలపడనున్నాయి. అయితే ఐసీసీ నిర్వహించే ప్రతీ టోర్నమెంట్‌లో అత్యుత్తమంగా ప్రదర్శన కనబర్చిన ఆటగాడికి నిర్వాహకులు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు ఇస్తారు.

ఈ ప్రస్తుత ప్రస్తుత టోర్నీలోనూ ఆయా జట్ల నుంచి అనేక మంది ప్లేయర్‌లు అత్యుత్తమ ఆటతీరు కనబర్చారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా ఆయా విభాగాల్లో అద్భుతంగా ఆడి తమతమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించారు. మరికొందరైతే ఏకంగా వరల్డ్ రికార్డులు క్రియేట్ చేశారు. అయితే టోర్నీ ముగింపు దశకు చేరుకోవడంతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డుకు ఐసీసీ నామినిల పేర్లను రివీల్ చేసింది.

మొత్తం 20 జట్లు ఈ టోర్నీలో ఎనిమిది మంది పేర్లను ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డుకు ఐసీసీ గుర్తించింది. ఈ మేరకు షార్ట్‌లిస్ట్ చేసిన జాబితాను శుక్రవారం విడుదల చేసింది. జాబితాలో ఉన్న ప్లేయర్లను ఓటింగ్ ద్వారా ఎంపిక చేయాలనుకుంటున్నారు. మెజార్టీ ఓటింగ్ దక్కించుకున్న ఆటగాడికి ఆదివారం ఫైనల్ మ్యాచ్ అనంతరం ఈ అవార్డును ఐసీసీ అందజేస్తుంది. అవార్డుతో పాటు ప్రైజ్మనీ కూడా ఉంటుంది. మరి ఈ జాబితాలో ఉన్న ప్లేయర్లు ఎవరు? భారత్ జట్టు నుంచి ఎవరైనా ఉన్నారా? ఓటింగ్‌లో ఎలా పాల్గొనాలి? అనేది చూద్దాం!

**విల్ జాక్స్ (ఇంగ్లాండ్)**

ఆల్రౌండర్ విల్ జాక్స్‌ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఈటోర్నీలో బ్యాటింగ్, బౌలింగ్ ప్రదర్శనతో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా అందులో ఆరింట్లో నెగ్గింది. అయితే ఆరు మ్యాచ్‌ల్లో నెగ్గిన సందర్భాల్లో నాలుగుసార్లు విల్ జాక్స్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కడంవిశేషం. 8మ్యాచ్‌ల్లో 226పరుగులు బాగా, 9వికెట్లు పడగొట్టాడు.




**షాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్థాన్)**

పాకిస్థాన్ బ్యాటర్ షాహిబ్జాదా ఫర్హాన్ ఈ రేస్‌లో ఉన్నాడు. అతడు ఈ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా టాప్‌లో ఉన్నాడు. అతడు ఆరు మ్యాచ్‌ల్లో 76.60 సగటుతో 383 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. అతడు శ్రీలంక, నమీబియాతో మ్యాచ్‌ల్లో శతకాలు నమోదు చేశాడు. అయితే సింగిల్ టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు, అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్‌గానూ ఫర్హాన్ రికార్డ్ కొట్టాడు.

**లుంగి ఎంగ్డి (సౌతాఫ్రికా)**

సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించాడు పేసర్ లుంగి ఎంగ్డి. ఈ టోర్నీలో ఏడు మ్యాచ్‌ల్లో ఎంగ్డి పొదుపుగా బౌలింగ్ చేస్తూ 12 వికెట్లు నేలకూల్చాడు. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణించాడు. ముఖ్యంగా కెనడాపై 4, అఫ్గానిస్థాన్‌పై ఉత్కంఠ మ్యాచ్‌లో 3 వికెట్లు దక్కించుకున్నాడు. సూపర్ 8లో భారత్‌పై వికెట్ పడగొట్టుకున్నా నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 15 పరుగులే ఇచ్చాడు.

**ఎయిడెన్ మార్క్రమ్ (సౌతాఫ్రికా)**




సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ కూడా నిలకడగా ఆడాడు. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడుసార్లు 50+ స్కోర్లు నమోదు చేశాడు. తొలి మ్యాచ్‌లో కివీస్‌పై 86 పరుగులు బాది నాటౌట్‌గా నిలిచాడు. తర్వాత వెస్టిండీస్‌పైనా 86 రన్స్ చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తం 286 పరుగులు చేశాడు. ఇక సూపర్ 8లో భారత్‌తో మ్యాచ్‌లో జోరుమీదున్న ఇషాన్ కిషన్ వికెట్ పడగొట్టాడు.

**రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్)**

న్యూజిలాండ్ యంగ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర ఈ టోర్నీలో బ్యాట్ కంటే ఎక్కువగా బంతిలోనే రాణించాడు. హిట్టర్‌గా పేరున్న రచిన్ పరుగులు తక్కువగానే చేసినప్పటికీ ఫుల్‌టైమ్ బౌలర్‌కు ధీటుగా వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలకం అయ్యాడు. తప్పక నెగ్గాల్సిన సూపర్ 8 పోరులో శ్రీలంకపై నాలుగు వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. ఆ తర్వాత ఎంపికపైనా 3 వికెట్లు పడగొట్టాడు. టోర్నీలో మొత్తం 11 వికెట్లు తీసి, 128 పరుగులు




చేశాడు. అయితే కివీస్ ఫైనల్‌కు అర్హత సాధించింది. దీంతో అతడు ఫైనల్‌లో నిలిచిపోయే ఛాన్స్ ఉంది.

**షాడ్లీ వాన్ షాల్క్విక్ (యుఎస్ఏ)**

అమెరికా క్రికెటర్ షాడ్లీ వాన్ షాల్క్విక్ ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. అమెరికా ఆడింది నాలుగు మ్యాచ్‌లే అయినా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే 6.80 ఏకంగా 13 వికెట్లు నేలకూల్చాడు. ఇందులో భారత్, పాకిస్థాన్ లాంటి మేటి జట్లపై నాలుగేసి వికెట్లు తీయడం విశేషం. అలాగే ఇప్పటికీ ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా షాడ్లీ టాప్‌లో కొనసాగడం విశేషం.

**టిమ్ సీఫెర్ట్ (న్యూజిలాండ్)**

టోర్నీ ప్రారంభం నుంచి సీఫెర్ట్ నిలకడగా ఆడుతున్నాడు. సౌతాఫ్రికాతో జరిగిన సెమీస్‌లోనూ 58 పరుగులు బాదాడు. 8 మ్యాచ్‌ల్లో 45 యావరేజ్‌తో 274 పరుగులు బాదాడు.

**సంజు శాంసన్ (భారత్)**

టీమ్‌ఇండియా ఇప్పటిదాకా ఈ టోర్నీలో 8 మ్యాచ్‌లు ఆడింది. కానీ, సంజు శాంసన్‌కు కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే బరిలో దిగే ఛాన్స్ వచ్చింది. తొలి రెండుసార్లు విఫలమైనప్పటికీ సూపర్ 8, సెమీస్‌లో మాత్రం విజయంలో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా విండీస్‌పై 97 భారీ ఇన్నింగ్స్‌తో జట్టును సెమీస్ చేర్చాడు. ఇక సెమీస్‌లో 89 రన్స్ చేశాడు. ఈ రెండింట్లోనూ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. అతడు 4 మ్యాచ్‌ల్లో 77.33 యావరేజ్‌తో 232 పరుగులు చేశాడు.

**ఓట్ ఎలా వేయాలి?**

ఐసీసీ వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే 'Aramco Player of the tournament' అనే ట్యాగ్ కనిపిస్తుంది. దాని కింద నామినేషన్‌లో ఉన్న ఆటగాళ్ల ఫొటోలతో పేర్లు ఉంటాయి. ఫొటోపై అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. లాగిన్ అడుగుతుంది. ఈమెయిల్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయ్యి ఓట్ నచ్చిన ప్లేయర్‌కు ఓటు వేయాలి. మార్చి 08 రాత్రి 10 గంటలలోపు ఓటు వేయవచ్చు. ఒకవేళ ఐసీసీలో అకౌంట్ లేకపోతే అవ్వాల్సి ఉంటుంది.

# ఆదర్శ కుటుంబం ఏకే47 అసలు కథేంటంటే?




తెలుగు సినీ పరిశ్రమలో ఆసక్తికరమైన కాంబినేషన్లు ఎప్పుడూ ప్రత్యేకమైన అంచనాలను తీసుకువస్తాయి. అలాంటి కాంబినేషన్లలో ఇప్పుడు ఎక్కువగా చర్చకు వస్తున్నది డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్, హీరో వెంకటేష్ కలయిక. ఇప్పటికే పలుమార్లు రచయితగా వెంకటేష్ సినిమాలకు పని చేసిన త్రివిక్రమ్, దర్శకుడిగా మాత్రం ఆయనతో ఇప్పటివరకు సినిమా చేసింది లేదు. అందుకే ఈ కొత్త ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లోనూ, ట్రేడ్ వర్గాల్లోనూ మంచి ఆసక్తి నెలకొంది. ఈ మూవీకి ఆదర్శ కుటుంబం ఏకే47 అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. టైటిల్ వినగానే ఇదొక సాధారణ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనిపించినా, త్రివిక్రమ్ ఈ కథను పూర్తిగా భిన్నమైన శైలిలో ప్రెజెంట్ చేయబోతున్నారని తెలుస్తోంది. కథ నిర్మాణంలో ప్రత్యేకమైన ట్విస్టులతో ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఆయన ప్లాన్ చేసినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్స్ ముందుగా ప్లాన్ చేసిన ప్రకారమే ఎలాంటి ఆలస్యం లేకుండా సాగుతున్నట్టు సమాచారం. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా సినిమాను విడుదల చేయాలనే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సమ్మర్ నుంచి సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలను ప్రారంభించే అవకాశ ముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఆదర్శ కుటుంబం కథ విషయానికి వస్తే, త్రివిక్రమ్ ఈ కథను రెండు విభిన్న టోన్లలో తీసుకెళ్తున్నట్టు సమాచారం. మొదటి భాగం మొత్తం ఫ్యామిలీ ఎమోషన్స్, సరదా సంభాషణలతో నిండిన ఫ్యామిలీ డ్రామాగా సాగుతుందని అంటున్నారు. అయితే ఇంటర్వెల్ వద్ద వచ్చే భారీ ట్విస్టు కథ దిశనే మార్చేస్తుందని, ఆ తరువాత సినిమా యాక్షన్ మోడ్‌లోకి వెళ్లేలా ప్లాన్ చేశారని టాక్ వినిపిస్తోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు యాక్షన్ ఎలిమెంట్స్ జోడించడం త్రివిక్రమ్ స్టైల్‌లోనే ప్రత్యేకంగా ఉండబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్న శ్రీనిధి శెట్టి కూడా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారారు. కేజీఎఫ్ సిరీస్ తర్వాత ఆమెకు వచ్చిన క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌కు మరింత హైప్ ఏర్పడింది. మరోవైపు త్రివిక్రమ్ రాసే డైలాగ్స్, వెంకీ నోట వింటే అదెలా ఉంటుందనే ఎగ్జైట్‌మెంట్ కూడా ఆడియన్స్ లో కనిపిస్తోంది. అంతేకాదు, తన గత సినిమా గుంటూరు కారంకు వచ్చిన మిక్స్‌డ్ రెస్పాన్స్ ను దృష్టిలో పెట్టుకుని ఆయన ఈ సినిమాను చాలా ప్రిస్టీజియస్ గా తీసుకుని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది.

దానికి తోడు త్రివిక్రమ్ తర్వాత సినిమా అయిన గాడ్ ఆఫ్ వార్ ను పాన్ ఇండియా స్థాయిలో ప్లాన్ చేస్తున్న నేపథ్యంలో ఆయనకు ఏకే47 రిజల్ట్ కీలకమైంది. ఈ సినిమా సూపర్ హిట్ అయితే ఆ ప్రాజెక్టుకు మంచి బూస్టప్ గా మారే అవకాశముంది.


హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ పై కూడా అందరికీ మంచి అంచనాలున్నాయి.

## భోగి నుంచి శర్వా మాస్సీ?



చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నందితో కలిసి భారీ పాన్-ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా భోగి సినిమా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రం శర్వా కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన వెంచర్‌లలో ఒకటిగా రూపొందుతోంది. ఇటీవలే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శర్వాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో శర్వా పూర్తిగా మాసీ, ఇంటెన్స్ అవతార్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. రగ్గడ్ జుట్టు , గడ్డంతో శర్వా రా, రెబెలియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. పెదవుల మధ్య బీడి పెట్టుకుని, దాని నుంచి నెమ్మదిగా బయటకు వస్తున్న పొగ ఆయన పాత్రలోని అటిట్యూడ్‌ను మరింత హైలైట్ చేస్తోంది. చెమటతో తడిసిన ముఖం, రఫ్ టెక్చర్ పాత్రలోని గ్రిటీ రియలిజాన్ని చూపిస్తోంది. ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్ ఫియర్స్, రాజీ పడని వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది. "ఎ బ్లడ్ ఫెస్ట్" అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రంలో శర్వానంద్ ఇప్పటివరకు కనిపించని రస్టిక్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన మేకోవర్ ఇప్పటికే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. డైరెక్టర్ సంపత్ నంది ఈ చిత్రాన్ని 1960ల కాలంలో ఉత్తర తెలంగాణమహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు.

## ఇన్‌స్టాలో అత్యధిక లైక్స్‌తో విరోష్ కపుల్



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంట కలిసి నటించిన మాన్యవార్ ఫ్యాషన్ బ్రాండ్ యాడ్ సోషల్ మీడియాలో హిస్టరీ క్రియేట్ చేస్తోంది. ఈ యాడ్ పోస్ట్ ఇన్ స్టాగ్రామ్ లో అత్యధిక లైక్స్ సాధించి గ్లోబల్ రికార్డ్ సృష్టించింది. ఫుట్ బాల్ స్టార్స్ మెస్సి, రొనాల్డో కలిసి చేసిన లూయిస్ వ్యూటన్ యాడ్ పోస్ట్ కు మించిన లైక్స్ విరోష్ చేసిన మాన్యవార్ కపుల్ యాడ్ పోస్ట్‌కు రావడం విశేషం. విజయ్, రశ్మిక మాన్యవార్ యాడ్ పోస్ట్ 8.1 మిలియన్ లైక్స్ లో గ్లోబల్ రికార్డ్ సాధించింది. ఈ పోస్ట్ కు 104 మిలియన్ వ్యూస్ రావడం మరో రికార్డ్ గా చెప్పుకోవచ్చు. ప్రేక్షకుల్లో విరోష్ జంటకు ఉన్న క్రేజ్ ను ఈ అరుదైన రికార్డ్ చూపిస్తోంది. ఇటీవలే ఈ జంట వైవాహిక జీవిత ంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ రిసెప్షన్ కు సినీ, రాజకీయ, ఇతర రంగాలకు చెందిన ప్రము ఖులు హాజర య్యారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా విజయ్ నివాసానికి వెళ్లి ఈ జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'మృత్యుంజయ్'ని చూసి అందరూ ఎంజాయ్ చేశారు



కంటెంట్ కింగ్ శ్రీ విష్ణు హీరోగా హుస్సేన్ షా కిరణ్ తెరకెక్కించిన చిత్రం 'మృత్యుంజయ్'. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌ని లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించారు. 'సామజవరగమన'తో బ్లాక్ బస్టర్ హిట్ పెయిర్‌గా నిలిచిన శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్ ఈ చిత్రంతో మరోసారి అలరించనున్నారు. మార్చి 6న ఈ మూవీ విడుదల కాబోతోంది. ఈక్రమంలో నాడు మీడియాకి ప్రత్యేకంగా చిత్రాన్ని ప్రదర్శించారు. శ్రీ విష్ణు మాట్లాడుతూ .. ""మృత్యుంజయ్' ప్రీమియర్ షోకి వచ్చిన వారందరికీ థాంక్స్. థియేటర్లో రెస్పాన్స్ చూశాను. అందరూ చాలా ఎంజాయ్ చేశారు. రాజమౌళి గారి నుంచి మా సినిమా ప్రమోషన్ స్టార్ట్ అయింది. తారక్ గారు ట్రైలర్ రిలీజ్ చేశారు. నాని గారు రాత్రి మూవీని చూసి మెచ్చుకున్నారు. కంటెంట్ మూవీస్ ఎప్పుడు వచ్చినా మీడియా, ఆడియెన్స్ ఎంకరేజ్ చేస్తూనే ఉంటారు. కంటెంట్ సినిమాకి అందరూ వచ్చి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత సందీప్ గుణ్ణం మాట్లాడుతూ .. "మృత్యుంజయ్'ని సపోర్ట్ చేసిన సుకుమార్ గారు, రాజమౌళి గారు, తారక్ గారు, నాని గారు ఇలా అందరికీ థాంక్స్. ఈ మూవీ కోసం మా టీం నిద్రలేని రాత్రులు గడిపి పని చేసింది. ఈ చిత్రంలో శ్రీ విష్ణు చాలా కొత్తగా కనిపిస్తారు. ఈ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు. హుస్సేన్ షా కిరణ్ మాట్లాడుతూ .. 'నాని గారు 'మృత్యుంజయ్' చూశారు. ఆయనకు నచ్చింది అని నాకు తెలిసిన తరువాత నాకెంతో ప్రశాంతంగా అనిపించింది. ఆయన రివ్యూ ఎప్పుడూ తప్పదు. నా ఈ ప్రయాణంలో సపోర్ట్‌గా నిలిచిన ఎన్టీఆర్ కి థాంక్స్అని అన్నారు.

## ధురంధర్ ది రివెంజ్ ట్రైలర్



కొన్ని వారాలుగా కొనసాగుతున్న అభిమానుల ఉత్సాహం మధ్య రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ చిత్రం ధురంధర్ ది రివెంజ్ అఫీషియల్ పోస్టర్‌ను జియో స్టూడియోస్, బి62 స్టూడియోస్ విడుదల చేశాయి. ఈ పోస్టర్‌లో ట్రైలర్ మార్చి 7 ఉదయం 11:01 గంటలకు విడుదల కానుందని ప్రకటించారు. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ట్రైలర్ కోసం ఇప్పటికే భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. ఈ చిత్రంలో రణవీర్ సింగ్ జస్కిరత్ సింగ్ రంగీ, హమ్జా రెండు విభిన్న అవతారాల్లో కనిపించనున్నారు. ఈ కథలో ఈసారి సంఘర్షణ మరింత వ్యక్తిగతంగా మారబోతుందని పోస్టర్ సూచిస్తోంది. ధురంధర్ పార్ట్ 1 భారత్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్లలో కూడా రికార్డు స్థాయి వసూళ్లు సాధించింది.



## పెద్ది నుంచి ట్రెడిషనల్ ? గ్లామరస్ జాన్వీ

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా పెద్ది పోస్ట్-ప్రొడక్షన్, ప్రమోషనల్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. బుచ్చి బాబు సనా దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన హీరోయిన్‌గా నటిస్తున్న జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఆమె సంప్రదాయ శైలిలో కనిపిస్తూ కూడా గ్లామరస్‌గా ఆకట్టుకుంటున్నారు. సినిమాలో ఆమె అచ్చియమ్మ అనే పల్లెటూరి అమ్మాయిగా కనిపించనున్నారు. పోస్టర్‌లో మెరూన్ కలర్ ఎంబ్రాయిడరీ బ్లౌజ్, మ్యాచింగ్ లెహంగా ధరించి ఆమె స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. మెడలో లేయర్డ్ నెక్లెస్‌లు, చేతికి బ్రేస్‌లెట్, ఎరుపు రంగు రౌండ్ సన్‌గ్లాసెస్ ఆమె లుక్‌కు ప్రత్యేక ఆకర్షణను అందిస్తున్నాయి. లూజ్ హెయిర్, కాన్ఫిడెంట్ పోజ్‌తో ట్రడిషనల్ చార్మ్‌కు మోడర్న్ టచ్‌ను జోడించారు. ఇదే సందర్భంగా చిత్రబృందం జాన్వీ కపూర్‌కు స్పెషల్ బర్త్‌డే ట్రిబ్యూట్ వీడియోను కూడా విడుదల చేసింది. ఇందులో ఆమె ఆన్‌స్క్రీన్ ఎలిగెన్స్‌తో పాటు ఆఫ్‌స్క్రీన్ చార్మ్‌ను చూపించే బీహైండ్ ది సీన్స్ మూమెంట్స్ ఉన్నాయి. వీడియోలో జాన్వీ సంప్రదాయ లుక్స్‌లో మెగాఫోన్ పట్టుకుని, వింటేజ్ మైక్ ముందు పాట పాడుతున్నట్లు కనిపిస్తారు. అలాగే దర్శకుడు బుచ్చి బాబు సనా, హీరో రామ్ చరణ్‌తో ఆమె మాట్లాడుతున్న మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. ఎఆర్ రెహమాన్ సౌండ్‌ట్రాక్ ఇప్పటికే సంచలనాన్ని సృష్టించింది, చికిరి చికిరి, ఇటీవల విడుదలైన రైరై రా రా పాటలు వరల్డ్ వైడ్ వైరల్ అయ్యాయి.

## ఐశ్వర్యా రజినీకాంత్ దర్శకత్వంలో 'టెక్సలా'



ఐశ్వర్యా రజినీకాంత్ దర్శకత్వంలో కన్నన్ రవి గ్రూప్ బ్యానర్‌పై నిర్మాత కన్నన్ రవి నిర్మిస్తున్న 'టెక్సలా' చిత్ర ప్రారంభ వేడుక చెన్నైలో (మార్చి 6, 2026) ఘనంగా జరిగింది. ఈ చిత్రంలో జై, సురాజ్ వెంజరమూడు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆనంద్ రాజ్, జి.ఎం. సుందర్, జార్జ్ మారియన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. నిర్మాత కన్నన్ రవి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, దీపక్ రవి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఇంట్రో వీడియోకు మంచి స్పందన వచ్చింది. చెన్నైలోని ఒక స్టార్ హోటల్‌లో అధికారికంగా సినిమా ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు నామ్ తమిళర్ కచ్చి చీఫ్ కోఆర్డినేటర్ సీమన్, లతా రజినీకాంత్, ప్రముఖ నిర్మాత ఆర్.బి. చౌదరి, దర్శకుడు బాలా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తమిళ సినీ పరిశ్రమకు చెందిన పలువురు నిర్మాతలు, నటులు, టెక్నీషియన్లు, డిస్ట్రిబ్యూటర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాత కన్నన్ రవి మాట్లాడుతూ.. "ఇలాంటి వేదికపై మాట్లాడటం ఆనందంగా వుంది. సినిమా రంగంలో నేను ఇంకా చిన్న చిన్న అడుగులు వేస్తున్నవాడినే. వ్యాపార రంగంలో ధైర్యంగా మాట్లాడగలిగినా, సినిమాల విషయానికి వస్తే నేను ఇంకా నేర్చుకుంటున్న విద్యార్థినే. తమిళనాడుకు చెందిన సూపర్ స్టార్ కుటుంబంతో కలిసి పని చేసే అవకాశం రావడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఐశ్వర్యా రజినీకాంత్ ఎంతో ప్రతిభావంతమైన దర్శకురాలు. ఆమె ప్రతిభతో పాటు ఆమె వినయం కూడా నన్నెంతో ఆకట్టుకుంది. సురాజ్ వెంజరమూడుతో కలిసి పని చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంది.

## తిరుపతిలో 'శ్రీనివాస మంగాపురం' కీలక షెడ్యూల్ పూర్తి



ఆర్ఎక్స్ 100, మంగళవారం చిత్రాలలో ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ప్రస్తుతం శ్రీనివాస మంగాపురం ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు సోదరుడి కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. కలెక్షన్ కింగ్ మోహన్ బాబుఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. అగ్ర నిర్మాత అశ్విని దత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నిర్మాత పి కిరణ్ నిర్మిస్తున్న శ్రీనివాస మంగాపురం ఇప్పటికే విడుదలైన టైటిల్ రివీల్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్ పోస్టర్లు ప్రేక్షకుల్ల ఆసక్తిని రేకెత్తించాయి. ఇటీవల చిత్రబృందం తిరుపతిలో జరిగిన కీలకమైన మూడో షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో కృష్ణ ఘట్టమనేని, రాషా తడాని తదితర ప్రధాన తారాగణంపై ముఖ్య సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ పూర్తవడంతో సినిమా షూటింగ్ దాదాపు 60 శాతం పూర్తయింది. ప్రస్తుతం చిత్ర నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. మేకర్స్ భారీ స్థాయిలో ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు.

## నాగబంధం ఫస్ట్ సింగిల్ నమో రే



మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియన్ మూవీ నాగబంధం అద్భుతమైన కంటెంట్ తో సంచలనం సృష్టిస్తోంది. అభిషేక్ నామా దర్శకత్వంలో నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరోగా నటించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో భారతీయ సినిమాలో కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేయబోతోంది. మార్చి 15న ఉదయం 11:11 గంట లకు నాగబంధం ఫస్ట్ సింగిల్ నమో రే రిలీజ్ కానుంది. ఈ పాట నారాయ ణుడికి నివాళిగా ఆధ్యాత్మికత ప్రజెంట్ చేయబోతోంది. భారీ స్థాయిలో రూపొందుతున్న నాగబంధంలో "నమో రే" సాంగ్ ప్రధాన ఆకర్షణగా నిలవబోతోంది. ఈ పాటలో ఏకంగా 1,000 మంది డ్యాన్సర్లు పాల్గొంటూ, భారతీయ నృత్య కళల వైవిధ్యం, ఐక్యతను ప్రతిబింబించే అద్భుతమైన విజువల్ స్పెక్టాకిల్‌గా రూపొందించారు. ప్రముఖ కొరియోగ్రాఫర్లు గణేష్ ఆచార్య, శ్రష్టి వర్మ అద్భుతమైన కోరియోగ్రఫీ చేశారు. "నమో రే" పాటకు సంగీతాన్ని జునైద్ కుమార్ అభే జంట అందించగా, భక్తి భావం , ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా డ్రీమీ మ్యూజికల్ ట్రీట్ కంపోజ్ చేశారు. గేయరచయిత శ్రీహర్ష ఇమాని రాసిన సాహిత్యం పాట థీమ్‌కు అద్భుతంగా ప్రజెంట్ చేయబోతుంది. గాయకులు సింధుజా శ్రీనివాసన్, ఐశ్వర్య దారురి ఈ పాటకు ప్రాణం పోశారు. సాంగ్ పోస్టర్‌లో నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌లను సాంప్రదాయ వేషధారణలో అద్భుతంగా కనిపించడం పాటలోని గ్రాండియర్‌ను ప్రజెంట్ చేస్తోంది. ఈ పాటను అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని ప్రతిబింబించే భారీ సెట్లో చిత్రీకరించడం ద్వారా విజువల్‌గా మరింత వైభవాన్ని అందించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044